


www.aksharamtelugudaily.com

సుఫ్రభాత అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

ఆదివారం 25 ఫిబ్రవరి 2024 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 06 సంచిక : 340 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## రాగల 48గంటల్లో గ్రేటర్‌కు వర్షసూచన



**హైదరాబాద్, ఫిబ్రవరి 24 (అక్షరం న్యూస్)**
ఉపరితల ఆవర్తనం ప్రభావంతో రాగల 48గంటల్లో గ్రేటర్‌లోని పలు చోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వానలు కురిసే అవకాశాలున్నట్లు హైదరాబాద్ వాతావరణ కేంద్రం అధికారులు వెల్లడించారు. ఆవర్తనం కారణంగా నగరంలో ఆకాశం మేఘావృతంగా మారింది. శనివారం ఉదయం నుంచి రాత్రి వరకు నగరంలో గరిష్ఠ ఉష్ణోగ్రతలు 33.3డిగ్రీలు, కనిష్ఠ ఉష్ణోగ్రతలు 23.2డిగ్రీలు, గాలిలో తేమ 52శాతంగా నమోదైనట్లు హైదరాబాద్ వాతావరణ కేంద్రం అధికారులు వెల్లడించారు.

# 'ధరణి' పెండింగ్ సమస్యలు పరిష్కరించాలి

## అధికారులకు సీఎం ఆదేశం

**హైదరాబాద్, ఫిబ్రవరి 24 (అక్షరం న్యూస్)**
ధరణిలో పెండింగ్‌లో ఉన్న ఉన్న దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. మార్చి మొదటి వారంలోనే అన్ని మండల తహసీల్దార్ ఆఫీసుల్లో వీటిని పరిష్కరించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలన్నారు. ధరణి కమిటీ చేసిన సూచనలను పరిగణనలోకి తీసుకొని, పెండింగ్ దరఖాస్తుల పరిష్కారానికి అవసరమైన విధి విధానాలను రూపొందించాలని రెవిన్యూ శాఖను ఆదేశించారు. రాష్ట్రవ్యాప్తంగా ధరణిలో 2.45 లక్షల పెండింగ్ కేసులున్నాయి. మొదటి విడతగా వీటిని వెంటనే పరిష్కరించేందుకు






### ఆగస్టు నుంచి జీమెయిల్
# సర్వీసులు బంద్..
## క్లారిటీ ఇచ్చిన గూగుల్




**హైదరాబాద్, ఫిబ్రవరి 24 (అక్షరం న్యూస్)**
జీమెయిల్.. ఇప్పుడు ప్రజల నిత్య జీవితంలో ఒక భాగమైపోయింది. స్మార్ట్‌ఫోన్ వాడే ప్రతి ఒక్కరికీ ఇప్పుడు జీమెయిల్ అకౌంట్ తప్పనిసరిగా మారిపోయింది. ఫోన్ అయినా.. యాప్ అయినా.. ఆన్‌లైన్‌లో ఏ సేవలు వినియోగించుకోవాలన్నా జీమెయిల్ అకౌంట్ ఉండాల్సిందే. అంతలా ప్రజల నిత్య జీవితంలో భాగమైన జీమెయిల్‌ను ఈ ఏడాది ఆగస్టు నుంచి మూసివేస్తున్నారనే వార్త ఇప్పుడు వైరల్‌గా మారింది. గూగుల్ ఈజ్ సన్ సెట్టింగ్ జీమెయిల్ అంటూ ట్విట్టర్ (ఎక్స్)లో ట్రెండింగ్‌గా మారింది. దీంతో గూగుల్ కంపెనీ స్పందించింది.
జీమెయిల్ సర్వీసులను మూసివేస్తున్నట్లు కొంతకాలంగా వస్తున్న వార్తలన్నీ పుకార్లేనని గూగుల్ కంపెనీ తెలిపింది. జీమెయిల్ సేవలను నిలిపివేసే ప్రసక్తే లేదని స్పష్టం చేసింది. జీమెయిల్ బేసిక్ %ఱుమీూ% వర్షన్ సేవలను మాత్రమే నిలిపివేస్తున్నామని చెప్పింది. రెగ్యులర్ జీమెయిల్ సర్వీసులు యథాతథంగా కొనసాగుతాయని క్లారిటీ ఇచ్చింది. ఇంటర్నెట్ కనెక్షన్ సరిగ్గా లేకపోయినా.. నెట్ స్లోగా ఉన్న ఈమెయిల్స్ పొందడానికి, పంపించడానికి వీలుగా %ఱుమీూ% వర్షన్‌లో వెసులుబాటు ఉండేది. ఇప్పుడు ఈ సేవలను గూగుల్ నిలిపివేసింది. దీనికి కారణంగా నెట్‌వర్క్ సరిగ్గా లేని సమయంలో ఇకపై ఈ మెయిల్స్ పొందడం కుదరదు. కాకపోతే రెగ్యులర్ సేవలను మాత్రం పొందవచ్చు. కాగా, జీమెయిల్ సేవలను గూగుల్ షట్‌డౌన్ చేస్తుందనే వార్తలు వైరల్‌గా మారిన నేపథ్యంలో టెస్లా అధినేత ఎలన్ మస్క్ కీలక ప్రకటన చేశారు. జీమెయిల్‌కు పోటీగా త్వరలోనే ఎక్స్ మెయిల్‌ను తీసుకురానున్నట్లు వెల్లడించారు.

## రాజకీయాల్లో తనదైన ముద్ర వేసిన ఈశ్వరీ బాయి



మిగతా 2లో..

### సీఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్, ఫిబ్రవరి 24 (అక్షరం న్యూస్)**
అంబేద్కర్ స్ఫూర్తిగా ఆ రోజుల్లోనే రాజకీయాల్లో ఈశ్వరీబాయి తనదైన ముద్ర వేశారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. తెలంగాణ భాష, సాంస్కృతిక శాఖ, ఈశ్వరీబాయి మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రవీంద్రభారతిలో శనివారం జె. ఈశ్వరీబాయి 33వ వర్ధంతి కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా, మంత్రులు పొన్నం ప్రభాకర్, జూపల్లి కృష్ణారావు,

## వీఐపీల డ్రైవర్లకు ఫిట్‌నెస్ టెస్టులు

- మూడు, నాలుగు రోజుల్లో స్టార్ట్ చేస్తం
- కులగణనపై అధికారులకు ట్రైనింగ్

మంత్రి పొన్నం ప్రభాకర్

**హైదరాబాద్, ఫిబ్రవరి 24 (అక్షరం న్యూస్)**
రవాణా శాఖ కీలక నిర్ణయం తీసుకుంది. వీఐపీల డ్రైవర్లకు ఫిటినెస్ టెస్టులు చేయాలని నిశ్చయించుకుంది. మీడియాతో చిట్ చాట్ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ వివరాలు వెల్లడించారు. 'ప్రముఖుల దగ్గర ఉన్న డ్రైవర్లకు ఫిట్నెస్, డ్రైవ్ టెస్టులు చేస్తం.

మిగతా 2లో..



## జనం నుంచి.. వనంలోకి..

- వనదేవతలను తిరిగి వన ప్రవేశం చేయించిన పూజారులు
- ముగిసిన మేడారం మహా జాతర



**మేడారం, ఫిబ్రవరి 24 (అక్షరం న్యూస్)**
నాలుగు రోజుల పాటు మేడారంలో అత్యంత వైభవంగా జరిగిన సమ్మక్క,సారలమ్మ మహా జాతర ముగిసింది. మేడారంలోని గద్దల పై నుంచి వనదేవతలను పూజారులు వన ప్రవేశం చేయించారు. ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారంలో ఫిబ్రవరి 21న సమ్మక్క, సారలమ్మ మహా జాతర ప్రారంభమైన విషయం తెలిసిందే. తొలి రోజు బుధవారం సాయంత్రం పూజారులు కన్నెపల్లి నుంచి సారలమ్మను మేడారంలోని గద్దెపైకి తీసుకొచ్చారు. గురువారం సాయంత్రం పూజారులు చిలుకలగుట్ట నుంచి కుంకుమ భరణి రూపంలో ఉన్న సమ్మక్కను మేడారంలోని గద్దెపైకి అధికార లాంఛనాల మధ్య పూజారులు, అధికారులు తీసుకొచ్చారు. శుక్రవారం తెలంగాణ సహా వివిధ రాష్ట్రాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు మేడారం తరలివచ్చి సమ్మక్క, సారలమ్మను దర్శించుకున్నారు. గురువారం కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, శుక్రవారం గవర్నర్ తమిళ్ సై, కేంద్ర మంత్రి అర్జున్ ముండా, రాష్ట్ర ముఖ్యమంత్రి

మిగతా 2లో..



## అదే జిల్లాలో పోస్టింగ్ ఇవ్వొద్దు

### ఎన్నికల వేళ అధికారుల బదిలీల్లో కేంద్ర ఎన్నికల సంఘం మార్పులు
### ప్రభుత్వ నిబంధనల లొసుగుల సర్దుబాటుపై రాష్ట్రాలకు ఆదేశం

**హైదరాబాద్, ఫిబ్రవరి 24 (అక్షరం న్యూస్)**
త్వరలో జరగబోయే సార్వత్రిక, కొన్ని రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని భారత ఎన్నికల సంఘం అధికారుల బదిలీల విషయంలో శనివారం కీలక నిర్ణయం తీసుకుంది. ప్రభుత్వ నిబం ధనల్లోని లొసుగులను తమకు అనుకూలంగా మలచుకోకుండా అధికారుల బదిలీల విధానాన్ని ఈసీ సర్దుబాటు చేసింది. విధాన నిర్ణయాలలో భాగంగా ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని పొరుగు జిల్లాలకు అధికారులను

మిగతా 2లో..



### లోక్ సభ ఎన్నికలతో పాటే
## కంటోన్మెంట్ బైపోల్..!

-పార్లమెంట్ ఎన్నికలకు వేగం పెంచిన ఈసీ
- మూడేండ్లుగా లోక్సభ సెగ్మెంట్ పరిధిలో పనిచేస్తున్న ఆఫీసర్ల వివరాలివ్వండి
- వేర్వేరు జిల్లాల్లో పనిచేస్తున్నా అదే సెగ్మెంట్ పరిధి కాకుండా చూసుకోండి
- అన్ని రాష్ట్ర ప్రభుత్వాలకు కేంద్ర ఎన్నికల కమిషన్ ఆదేశం
- మరో 15 రోజుల్లో ఎలక్షన్ షెడ్యూల్ విడుదల చేసే అవకాశం

• 2లో



### 'ధరణి' పెండింగ్ సమస్యలు

# పరిష్కరించాలి..

ఏమేం మార్గాలున్నాయని సీఎం అధికారులతో చర్చించారు. రైతులను ఇబ్బంది పెట్టకుండా వెంటనే వీటిని పరిష్కరించేందుకు అవసరమైన ఉత్తర్వులు జారీ చేయాలని, మార్చి మొదటి వారంలోనే అందుకు ఏర్పాట్లు చేయాలని సీఎం అధికారులకు సూచించారు.

శనివారం సచివాలయంలో ధరణి కమిటీతో సీఎం రేవంత్ సమీక్ష సమావేశం నిర్వహించారు. రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ధరణి కమిటీ సభ్యులు కోదండరెడ్డి, రిటైర్డ్ ఐఏఎస్ రేమండ్ పీటర్, అడ్వకేట్ సునీల్, రిటైర్డ్ స్పెషల్ గ్రేడ్ కలెక్టర్ బీ మధుసూదన్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి నవీన్ మిట్టల్, సీఎం ప్రధాన కార్యదర్శి శేషాద్రి, సీసీఎల్ఏ అధికారి లచ్చిరెడ్డి, ఉన్నతాధికారులు సమావేశంలో ఉన్నారు. 2020లో అమల్లోకి వచ్చిన ఆర్వోఆర్ చట్టంలోనే లోపాలున్నాయని ధరణి కమిటీ సీఎంకు నివేదించింది.

అప్పుడు కేవలం మూడు నెలల్లో హడావుడిగా చేపట్టిన భూ సమగ్ర సర్వేతోనే కొత్త చిక్కులు వచ్చాయని చెప్పారు. ఆ రికార్డులనే ప్రభుత్వం ప్రామాణికంగా తీసుకోవడంతో భూముల సమస్యలు, భూముల రికార్డుల వివాదాలు ఎక్కువయ్యాయని అన్నారు. దీంతో లక్షలాది సమస్యలు ఉత్పన్నమయ్యాయని, కనీసం పేర్లలో చిన్న అక్షర దోషాలున్నా సరిదిద్దుకునేందుకు జిల్లా కలెక్టర్ దాకా వెళ్లాల్సి వస్తుందని వివరించారు. దాదాపు 35 మాడ్యుల్స్ ద్వారా ధరణి డేటాలో ఉన్న తప్పులను సవరించుకునేందుకు రెవెన్యూ శాఖ అవకాశం ఇచ్చిందని, కానీ ఏ మాడ్యుల్లో దేనికి దరఖాస్తు చేసుకోవాలనే అవగాహన లేకపోవడంతో రైతులు ఇబ్బంది పడుతున్నారని కమిటీ సీఎం దృష్టికి తీసుకెళ్లింది.

లక్షలాది దరఖాస్తులు ఇప్పటికే తిరస్కరణకు గురయ్యాయని, ఒక్కో తప్పును సవరించుకోవాలంటే వెయ్యి రూపాయలు ఫీజు చెల్లించాల్సి ఉండడం రైతులకు భారంగా మారిందని తెలిపారు. అటు రిజిస్ట్రేషన్ల శాఖ, ఇటు రెవెన్యూ శాఖల మధ్య సమన్వయం లోపంతో నిషేధిత జాబితాలో ఉన్న భూముల క్రయ విక్రయాలు కూడా జరుగుతున్నాయని చర్చ జరిగింది. ధరణి డేటాను వ్యవసాయ శాఖ ప్రామాణికంగా తీసుకొని రైతు బంధుఖాతాలో జమ చేయటంతో ఇప్పటికే కోట్లాది రూపాయల ప్రభుత్వ ధనం దుర్వినియోగమైందని చర్చ జరిగింది. ఇప్పుడున్న ధరణి లోపాలను సవరించాలంటే చట్ట సవరణ చేయడం, లేదంటే కొత్త ఆర్వోఆర్ చట్టం చేయడం తప్ప గత్యంతరం లేదని కమిటీ సభ్యులు సీఎంకు నివేదించారు.

సమస్యలను మరింత లోతుగా అధ్యయనం చేయాలని, ఎలాంటి భూవివాదాలు, కొత్త చిక్కులు లేకుండా భూముల రికార్డుల ప్రక్షాళన చేపట్టాల్సిన అవసరముందని సీఎం అన్నారు. భూముల రికార్డులపై ప్రభుత్వం తీసుకునే నిర్ణయాలతో ఇప్పుడున్న లోపాలకు చెక్ పెట్టడంతో పాటు కొత్త సమస్యలు రాకుండా ఉండాలని సీఎం కమిటీ సభ్యులను అప్రమత్తం చేశారు. కమిటీ ఇచ్చే తుది నివేదిక ఆధారంగా శాశ్వత పరిష్కారానికి నిర్ణయం తీసుకుందామని చెప్పారు. అప్పటివరకు తక్షణం పరిష్కరించాల్సిన సమస్యలపై దృష్టి పెట్టాలని సీఎం అన్నారు.

## వీఐపీల డ్రైవర్లకు ఫిట్‌నెస్ టెస్టులు

ఈ ప్రక్రియను మూడు, నాలుగు రోజుల్లో స్టార్ట్ చేస్తం. దీనికి సంబంధించి అందరికీ లేఖ రాస్తున్నం. వీఐపీలు అనుభవం లేనివారిని డ్రైవర్లుగా నియమించుకోవద్దు. డిపార్ట్మెంట్ సుమోటోగా చేస్తం. మహాలక్ష్మి స్కీం కింద కండక్టర్లు అనవసరంగా టికెట్లు కొడితే.. పట్టుబడితే చర్యలు తీసుకుంటాం. గతంలో రెగ్యులర్ గా 44 లక్షల ప్రయాణాలు ఉంటే.. ఇప్పుడు 55 లక్షలకు పైగా ఉంది. ఆటో డ్రైవర్లకు ఒక సమస్య ఉంది. ఏటా వారికి రూ.12వేల ఆర్థిక సాయం ఇస్తామన్నం. ఆ హామీని నెరవేరుస్తం. ఆటోలు 2023 డిసెంబర్ నుంచి 2024 వరకు కొత్తగా గతంలో కంటే ఎక్కువ కొన్నారు. 2023 అక్టోబర్ లో జీహెచ్ఎంసీ 453, నాన్ జీహెచ్ఎంసీ 3,030 కొత్త ఆటోలు కొంటే.. 2024 జనవరిలో జీహెచ్ఎంసీ లో 233, నాన్ జీహెచ్ఎంసీలో 1,836 ఆటోలు కొనుగోలు చేశారు. ఆటోలకు నష్టం ఉంటే.. కొత్తవి ఎందుకు కొంటారు' అని పొన్నం ప్రశ్నించారు.

**150 ఇండ్లకో ఆఫీసర్..- మంత్రి పొన్నం ప్రభాకర్**

హైదరాబాద్: తెలంగాణలో కులగణనపై అధికారులకు శిక్షణ ఇస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఇండ్ల సంఖ్యను బట్టి ఆఫీసర్లను నియమిస్తామన్నారు. 'బీహార్ లో 2.5 లక్షల మంది అధికారులను కేటాయించి.. ఒక్కొక్కరికి 150 ఇండ్లు ఇచ్చారు. ఇక్కడ కూడా ఇళ్లను బట్టి.. ఆఫీసర్లను నియమిస్తాం. నోడల్ ఆఫీసర్ గా బీసీ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ ఉంటుంది' అని పొన్నం వెల్లడించారు.

# గ్రూప్-2 పరీక్షలకు భద్రత కట్టుదిట్టం

**అమరావతి, ఫిబ్రవరి 24 (అక్షరం న్యూస్)**


రాష్ట్ర వ్యాప్తంగా నేడు జరిగే ఏపీపీఎస్సీ గ్రూపు-2 పరీక్షల నిర్వహణకు సర్వం సిద్ధమైంది. గ్రూప్-2 పోస్టులకు మొత్తం 4,83,525 మంది దరఖాస్తు చేసుకోగా రాష్ట్రవ్యాప్తంగా 1327 పరీక్షా కేంద్రాల్లో ఈనెల 25వ తేది ఆదివారం స్క్రీనింగ్ రాత పరీక్ష జరుగనుంది. ఇందుకోసం పోలీసు యంత్రాంగం కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేసింది. మొత్తం 3971 మంది పోలీసులు బందోబస్తు విధుల్లో పాల్గొంటున్నారు. ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా పరీక్షలు జరిగేలా ఆయా జిల్లాల ఎస్పీలు పోలీసు అధికారులు, సిబ్బందికి ప్రత్యేక ఆదేశాలు జారీ చేశారు.

దాదాపు అన్ని పరీక్షా కేంద్రాలు నిఘా నీడలోకి వెళ్ళిపోయాయి. బందోబస్తులో భాగంగా ఆయా పరీక్ష కేంద్రాలపై సీసీ కెమేరాల పర్యవేక్షణ కొనసాగుతుంది. ఉదయం 10.30.గం.ల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు పరీక్షలు జరుగుతాయి. పరీక్షలు సక్రమంగా జరిగేందుకు నిరంతర పర్యవేక్షణ కోసం 24 మంది ఐఏఎస్ అధికారులు, 450 మంది రూట్ అధికారులు,1330 మంది లైజనింగ్ అధికారులను నియమించారు. ఇక కేంద్రాల్లో 24,142 మంది ఇన్విజిలేటర్లు, 8500 ఇతర సిబ్బంది విధులు నిర్వహిస్తున్నారు.

పరీక్ష కేంద్రాల వద్ద విస్తృత బందోబస్తు ఏర్పాటు చేయడంతోపాటు ఆయా కేంద్రాల పరిసర ప్రాంతాల్లో 144 సెక్షన్ విధించారు. పరీక్షా పత్రాలు, జవాబు పత్రాలు తదితర కాన్ఫిడెన్సియల్ మెటీ-రియల్ నిర్దేశిత ప్రాంతాలకు సురక్షితంగా తరలించేందుకు వీలుగా 900 మంది ఎస్కార్ట్ సిబ్బందిని ప్రభుత్వం నియమించింది. అలాగే మొత్తం పరీక్షల తీరును పర్యవేక్షించేందుకు ఏపీపీఎస్సీ నుండి 51 మంది అధికారులు నియమితులయ్యారు. పరీక్ష కేంద్రాల పర్యవేక్షణకు రూట్ మొబైళ్ళు, స్ట్రాంగ్ రూమ్ వద్ద రిజర్వు సిబ్బందితో గార్డులు ఏర్పాటు చేశారు.

పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు హాల్ టిక్కెట్‌లో సూచించిననిబంధనలు పాటించాలని, సెల్‌ఫోన్‌లు, క్యాలిక్యులేటర్లు, బ్లూటూత్, స్మార్ట్ వాచీలు, ఎలక్ట్రానిక్ గాడ్జెట్‌లు పరీక్షా కేంద్రాలలోకి అనుమతించబడవని అధికారుల స్పష్టం చేశారు. పరీక్షా కేంద్రాల వద్ద నిషేదాజ్ఞలు అమల్లో ఉన్నందున సమీపంలోని జిరాక్స్, ఇంటర్నెట్ షాపులు పని చేయరాదని, పరీక్షా కేంద్రాల వద్ద ప్రజలు గుమిగూడడం నిషేధమని హెచ్చరికలు జారీ చేశారు.

అభ్యర్థులు పరీక్షా కేంద్రానికి హాల్ టికెట్, ఒరిజినల్ గవర్నమెంట్ అప్రూవ్డ్ ఐడి కార్డుతో మాత్రమే రావాలని, అభ్యర్థులు ఎటువంటి మాల్ ప్రాక్టీసెస్‌కి, చెడు ప్రవర్తనకు పాల్పడితే, ఏపీ పబ్లిక్ ఎగ్జామినేషన్స్ (ప్రివెన్షన్ ఆఫ్ మాల్ ప్రాక్టీస్ అండ్ అన్‌ఫెయిర్ మీన్స్) యాక్ట్, 1997 చట్టం ప్రకారం కఠినమైన చర్యలు తీసుకుంటామని పోలీసుశాఖ హెచ్చరించింది. పరీక్షల సందర్భంగా ఎలాంటి అల్లర్లు, అలజడి, అవాంచనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా జరిగేలా జిల్లా ఎస్పీలు స్వయంగా పర్యవేక్షిస్తున్నారు.



## రాజకీయాల్లో తనదైన ముద్ర వేసిన ఈశ్వరీ బాయి



పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. ఈశ్వరీబాయి రాజకీయాల్లో రాణిస్తూనే గీతారెడ్డిని డాక్టర్ చదివించారని అన్నారు. ప్రతీ పురుషుడి విజయం వెనకాల ఒక మహిళ ఉన్నట్లు, గీతక్క ప్రతీ విజయంలో డాక్టర్ గారి సహకారం ఉందన్నారు. ఈ కార్యక్రమానికి హాజరు కావడం నేను బాధ్యతగా భావించానన్నారు. పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ గా గీతారెడ్డి క్రియాశీలకంగా పనిచేశారని, ఆరోగ్య సమస్యలను పక్కనపెట్టి పార్టీ కార్యక్రమాల్లో యాక్టివ్ గా పనిచేశారని అందుకే గీతక్క ఇంచార్జిగా ఉన్న నల్లగొండ జిల్లాలో అత్యధిక సీట్లు గెలిచామని ముఖ్యమంత్రి అన్నారు. గీతక్క లాంటి వారు మంత్రివర్గంలో లేకపోవడం ఒక లోటు అని, మంచికి, చెడుకు ఎప్పటికీ మాకు అండగా ఉండే అక్క.. గీతక్క అని అన్నారు. ఏ అవకాశం ఉన్నా వారి కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని హామినిచ్చారు. అంతకు ముందు సిఎం, మంత్రులు ఈశ్వరీబాయి చిత్రపటానికి నివాళులర్పించారు.

## జనం నుంచి వనంలోకి..

రేవంత్ రెడ్డి, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, శ్రీధర్ బాబు, కొండా సురేఖ, సీతక్కతో పాటు పలువురు ఎమ్మెల్యేలు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతకుమారి ఇతర అమ్మవార్లను దర్శించుకుని మొక్కులు చెల్లించారు. శనివారం శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ తో, ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్, ధర్మపురి ఎమ్మెల్యే అల్లూరి లక్ష్మణ్, రాజ్యసభ సభ్యుడు రవిచంద్రతో పాటు ప్రజాప్రతినిధులు మేడారం సందర్శించి తమ ఇష్ట దైవాలను దర్శించుకున్నారు. రాత్రి 7 గంటల తర్వాత పూజారులు మేడారం గద్దెలపై నుంచి సమ్మక్క, సారలమ్మను తిరిగి వన ప్రవేశం చేయించడంతో మేడారం మహా జాతర ముగిసింది. భక్తులు తమ ఇళ్లకు తిరుగు పయనమయ్యారు.



### లోక్ సభ ఎన్నికలతో పాటే

# కంటోన్మెంట్ బైపోల్..!

**హైదరాబాద్ ఫిబ్రవరి 24 (అక్షరం న్యూస్)**

సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఎమ్మెల్యే లాస్య నందిత మృతితో ఆ స్థానం ఖాళీ అయ్యింది. ఈ సెగ్మెంట్ ఉప ఎన్నికను లోక్ సభ ఎలక్షన్లతో కలిపి నిర్వహిస్తారని తెలుస్తోంది. సభ్యులెవరైనా మరణిస్తే ఆరు నెలల్లోపు ఉప ఎన్నిక నిర్వహించాలని నిబంధన ఉంది. అయితే, లోక్ సభ ఎన్నికల షెడ్యూల్ మరో 15 రోజుల్లో విడుదలయ్యే అవకాశం ఉందని ప్రచారం జరుగుతోంది. ఈ నేపథ్యంలో వాటితో పాటే కంటోన్మెంట్ ఉపఎన్నిక నిర్వహణ సాధ్యమా..? కాదా..? అనేది హాట్ టాపిక్ గా మారింది.

**ఇదీ ప్రాసెస్..**

ఎవరైనా సభ్యులు మరణిస్తే.. స్పీకర్ రాష్ట్ర సీఈవోకు సెగ్మెంట్ ఖాళీపై సమాచారం ఇవ్వాలి. దాన్ని సీఈవో కేంద్ర ఎన్నికల కమిషన్ కు పంపుతారు. ఆ తర్వాత ఎన్నికల కమిషన్ డెసిషన్ తీసుకుంటుంది. ఎన్నికల షెడ్యూల్ విడుదలయ్యేలోపు ఈ ప్రక్రియ పూర్తయితేనే కంటోన్మెంట్ సెగ్మెంట్ బైపోల్ లోక్ సభ ఎన్నికలతో పాటు జరిగే అవకాశం ఉంటుందని కొందరు చెబుతున్నారు. అయితే షెడ్యూల్ విడుదలైన తర్వాత కూడా కంటోన్మెంట్ ఉప ఎన్నికకు సంబంధించి ప్రత్యేక షెడ్యూల్ ప్రకటించి వాటితో పాటే ఎన్నిక నిర్వహించే అవకాశం ఉందన్న వాదనలు కూడా వినిపిస్తున్నాయి.

**ఈసీ అలెర్ట్..**

ఇదిలా ఉండగా లోక్ సభ ఎన్నికల కోసం ఈసీ కసరత్తును ముమ్మరం చేసింది. శనివారం కేంద్ర ఎన్నికల సంఘ రాష్ట్ర ప్రభుత్వాలకు ఓ లేఖ రాసింది. మూడేండ్లుగా ఒకే పార్లమెంటు సెగ్మెంట్ పరిధిలో పనిచేస్తున్న అధికారుల జాబితా పంపాలని కోరింది. అధికారులు వేర్వేరు జిల్లాల్లో పనిచేస్తున్నా అదే పార్లమెంట్ సెగ్మెంట్ పరిధిలో ఉండకుండా చూసుకోవాలని సూచించింది. ఈ నేపథ్యంలో వీలైనంత త్వరగా ఎన్నికల షెడ్యూల్ విడుదలయ్యే అవకాశం ఉందని తెలుస్తోంది.

**మేమింకా షెడ్యూల్ ప్రకటించలే : ఈసీ**
**- వాట్సాప్ లో జరుగుతున్నదంతా ఫేక్ ప్రచారం**

ఢిల్లీ : 2024 లోక్ సభ ఎన్నికల తేదికి సంబందించి వాట్సాప్ గ్రూప్ లలో జరుగుతున్నదంతా ఫేక్ ప్రచారమని తాము ఇంకా ఎలాంటి తేదీలను ప్రకటించలేదని ఎన్నికల కమిషన్ స్పష్టం చేసింది. దీనిపై ఎక్స్ వేదికగా శనివారం స్పందించింది. మార్చి 12 ఎన్నికల నోటిఫికేషన్, 28 నామినేషన్, 19 పోలింగ్, 22 కౌంటింగ్ ఉంటుందని ఓ పోస్ట్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. దీనిపై ఎలక్షన్ కమిషన్ క్లారిటీ ఇచ్చింది.

# ఏసీబీ కాదు.. ఇక విజిలెన్స్

**హెచ్ఎండీఏలో వరుస సోదాలు**
**అధికారుల్లో భయాందోళనలు**
**ప్లానింగ్ విభాగంలో ఫైళ్ల మిస్సింగ్‌పై ఉత్కంఠ**

**హైదరాబాద్ ఫిబ్రవరి 24 (అక్షరం న్యూస్)**

ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో అరెస్టయిన మాజీ ప్లానింగ్ డైరెక్టర్ శివబాలకృష్ణ అవినీతి ప్రభావం హెచ్ఎండీఏను వెంటాడుతోంది. వారం రోజుల పాటు ఏసీబీ అధికారులు హెచ్ఎండీఏ ప్లానింగ్ విభాగంలో పెద్ద ఎత్తున సోదాలు నిర్వహించి, అనేక విషయాలను రాబట్టారు. అక్కడ జరిగిన అవినీతిలో చాలా మంది ఉన్నట్లు ప్రాథమికంగా గుర్తించారు. ఇక నుంచి హెచ్ఎండీఏ అధికారుల అవినీతిని బయటపెట్టేందుకు విజిలెన్స్ సోదాలు చేస్తుందని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. ఇష్టారాజ్యంగా వ్యవహరించిన అధికారులను ఇంటికే పంపిస్తామని చెప్పడంతో అధికార యంత్రాంగంలో వణుకు మొదలైంది. మహానగరాభివృద్ధిలో కీలకమైన హెచ్ఎండీఏ పనితీరుపై ప్రధానంగా దృష్టి సారించి వరసగా ఉన్నత స్థాయి సమీక్షలు, సమావేశాలు నిర్వహిస్తున్నారు. అదే క్రమంలోనే శుక్రవారం నిర్వహించిన సమీక్షలో హెచ్ఎండీఏ, జీహెచ్ఎంసీ పరిధిలో చాలా భవనాలకు సంబంధించిన ఫైల్స్ కనిపించడం లేదని, ఆన్‌లైన్‌లో లేకుండా ఇష్టారాజ్యంగా అనుమతులు ఇచ్చారని, ఆన్‌లైన్‌లో లేకుండా ఇచ్చిన అనుమతుల జాబితా తయారు చేయాల్సిందేనని సీఎం తేల్చిచెప్పారు. దీంతో ప్రణాళికా విభాగంలో మిస్సయిన ఫైళ్లపై ఉత్కంఠ నెలకొంది. పురపాలక, పట్టణాభివృద్ధి మంత్రిత్వ శాఖ సీఎం రేవంత్ రెడ్డి వద్దే ఉండడంతో అధికారుల్లో మరింత భయాందోళన కనిపిస్తోంది. శివ బాలకృష్ణకు సహకరించిన వారితో పాటు జోన్ల వారిగా ఉన్న ప్లానింగ్ అధికారులు, అసిస్టెంట్ ప్లానింగ్ అధికారులు, జూనియర్ ప్లానింగ్ అధికారులు%ౌా% ఇలా అందరూ కలిసి ఇచ్చిన అనుమతులను విజిలెన్స్ అధికారులు పరిశీలిస్తే ఎలాంటి నిజాలు బయటకు వస్తాయోనన్న భయం ప్లానింగ్ విభాగంలోని అధికారులను వెంటాడుతోంది. డిప్యూటేషన్‌పై వచ్చిన వారితో పాటు ఏండ్ల తరబడిగా హెచ్ఎండీఏలో ఒకే చోట పనిచేస్తున్న అధికారులు సోదాల పేరు చెప్పగానే హడలిపోతున్న పరిస్థితి కనిపిస్తోంది.

hmda
Growing Global

## మెరుగైన పీఆర్సీని ప్రకటించాలి

**ఎన్నికలకు ముందే డీఏ ఇవ్వాలి**
**రేవంత్‌రెడ్డిని కోరిన టీజీవో నేతలు**

**హైదరాబాద్ ఫిబ్రవరి 24 (అక్షరం న్యూస్)**

ఉద్యోగులకు ప్రయోజనం చేకూర్చేలా మెరుగైన పీఆర్సీని ప్రకటించాలని తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం (టీజీవో) రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కోరింది. పార్లమెంట్ ఎన్నికలకు ముందే పెండింగ్‌లో ఉన్న మూడు డీఏల్లో ఒక డీఏను విడుదల చేయాలని విజ్ఞప్తి చేసింది. నూతనంగా ఎన్నికైన టీజీవో కార్యవర్గ రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఏలూరి శ్రీనివాస్‌రావు, ఏనుగుల సత్యనారాయణ నేతృత్వంలో ప్రతినిధి బృందం శనివారం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రి పొంగులేని శ్రీనివాస్‌రెడ్డిని కలిసింది. ఈ సందర్భంగా పెండింగ్ బిల్లులను విడుదల చేయాలని, డీఏ ఏరియర్స్‌ను చెల్లించాలని కోరగా సీఎం సానుకూలంగా స్పందించినట్టు నేతలు తెలిపారు. సీపీఎస్ రద్దు, సాధారణ బదిలీలు, ఉద్యోగులు, పెన్షనర్లకు ఈహెచ్ఎస్ సమస్యలను త్వరగా పరిష్కరించాలని సీఎంను కోరామని టీజీవో సంఘం బాధ్యులు తెలిపారు.



# మెట్రో 2.0కు త్వరలో శంకుస్థాపన

**డీపీఆర్ రూపకల్పనకు అధ్యయనం**
**ఏర్పాట్లలో అధికారులు తలమునకలు**

**హైదరాబాద్ ఫిబ్రవరి 24 (అక్షరం న్యూస్)**

మెట్రో రెండో దశ పనులను చేపట్టేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. మొదటి దశకు అనుసంధానంగా పలు మార్గాల్లో మొత్తం 7 కారిడార్లలో 70 కి.మీ కొత్తగా మెట్రో కారిడార్‌లను నిర్మించాలని గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ మేరకు హైదరాబాద్ మెట్రో అధికారులు క్షేత్ర స్థాయిలో ప్రాథమిక సర్వే పూర్తి చేశారు. మెట్రో అధికారులు సమగ్ర ప్రాజెక్టు నివేదిక(డీపీఆర్)ను రూపొందించే పనుల్లో ఉన్నారు. ఇప్పటికే రెండు ప్రైవేటు కన్సల్టెన్సీ సంస్థలు క్షేత్ర స్థాయిలో అధ్యయనం చేస్తున్నాయి. వీలైనంత త్వరగా మెట్రో రెండో దశ పనులు మొదలు పెట్టాలన్న లక్ష్యంతో ఉన్న ప్రభుత్వం త్వరలోనే శంకుస్థాపన చేసేందుకు ఏర్పాట్లు మొదలు పెట్టింది.

**శంకుస్థాపన చేయనున్న సీఎం**

రెండో దశ మెట్రోలో అత్యంత కీలకమైన మార్గంగా ఉన్న నాగోల్-శంషాబాద్ ఎయిర్‌పోర్టు మార్గంలోని చాంద్రాయణగుట్ట, మైలార్‌దేవ్‌పల్లి ప్రాంతాల్లో ఏదో ఒక చోట సీఎం రేవంత్ రెడ్డితో శంకుస్థాపన చేయనున్నారని, శంకుస్థాపనకు అనుకూలమైన స్థలాన్ని పరిశీలిస్తున్నామని మెట్రో అధికారులు తెలిపారు. 7 కారిడార్‌లలో అత్యంత పొడవైన కారిడార్ నాగోల్-శంషాబాద్ ఎయిర్‌పోర్టు మార్గం 21 కి.మీ దూరం ఉంది. మిగతా మార్గాలైన మియాపూర్-పటాన్‌చెరువు 14 కి.మీ, ఎల్‌బీనగర్-హయత్‌నగర్ 8 కి.మీ, రాయదుర్గం-ఫైనాన్షియల్ డిస్ట్రిక్ 8 కి.మీ, ఎంజీబీఎస్ నుంచి చాంద్రాయణ గుట్ట వరకు మరో 8 కి.మీ మేర నిర్మించేందుకు డీపీఆర్‌ను రూపొందిస్తున్నారు. వీటితో అత్యంత కీలకమైన నాగోల్-శంషాబాద్ ఎయిర్‌పోర్టు మార్గంలో ఇన్నర్ రింగురోడ్డుపై ఉన్న చాంద్రాయణగుట్ట, మైలార్‌దేవ్‌పల్లి ప్రాంతాల్లో ఇంటర్‌చేంజ్ స్టేషన్లను నిర్మించే అవకాశం ఉండడంతో ఈ ప్రాంతాల్లోనే సీఎం రేవంత్‌రెడ్డితో శంకుస్థాపన చేసేందుకు మెట్రో అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు.



# సైబర్ క్రైమ్ పోలీసుల ఆధ్వర్యంలో సైబర్ క్రైమ్స్‌పై అవగాహన కార్యక్రమం





**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/ఫిబ్రవరి 24/అక్షరం న్యూస్:**
రామగుండం పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాస్ ఐపిఎస్., ఆదేశాల మేరకు సైబర్ క్రైమ్ ఇన్ స్పెక్టర్ కృష్ణమూర్తి ఆధ్వర్యంలో గోదావరిఖని బస్ స్టాండ్ ఆవరణలో శనివారం ఆటో డ్రైవర్స్,ప్రయాణికులకు సైబర్ క్రైమ్ పోలీస్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రజలకు అవగాహనా కల్పిస్తూ ప్రస్తుతం సైబర్ నేరగాళ్లు అమాయక ప్రజల డబ్బును దోచుకోవడానికి వివిధ రకాల మార్గాలను ఎంచుకొని మోసాలకు పాల్పడుతున్నారని తెలియజేసారు. సైబర్ నేరాల బారినపడి ఎవరైనా తమ అకౌంట్ నుండి డబ్బులు పోగొట్టుకున్నట్లయితే వెంటనే స్పందించి 1930 నంబరుకు ఫోన్ చేసి వివరాలను అందించగలిగితే సైబర్ నేరగాల ఖాతా నుండి ఆ డబ్బును రికవరీ చేయవచ్చుని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ అట్టెం.శంకర్, కానిస్టేబుల్స్,ఓ.శ్రీనివాస్,నిమ్మతి శ్రీనివాసు,ప్రశాంత్ లు పాల్గొన్నారు.

# మేడారం జాతరలో ట్రాఫిక్,బందోబస్త్‌పై ఏరియల్ సర్వేలో రామగుండం సిపి.ఎం శ్రీనివాసులు ఐపిఎస్.



**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/ఫిబ్రవరి 24/అక్షరం న్యూస్:**
మేడారం శ్రీ సమ్మక్క సారలమ్మ జాతరలో భక్తులకు ఎలాంటి ట్రాఫిక్ ఇబ్బందులు ఏర్పడకుండా,ఏరియల్ సర్వే ద్వారా శాంతి భద్రతలను రామగుండం పోలీస్ కమిషనర్ ఎం శ్రీనివాసులు ఐపీఎస్.,పర్యవేక్షించారు.శుక్రవారం మేడారంలో వీఐపీల తాకిడి ఎక్కువ ఉండడంతో ప్రత్యేకంగా శాంతి భద్రతల పర్యవేక్షణలో భాగంగా రామగుండం పోలీస్ కమిషనర్ ఎం శ్రీనివాసులు ఐపిఎస్.,మేడారం జాతరలో భక్తులకు ఎలాంటి సౌకర్యాలు,పోలీసులు ఏ విధంగా సేవలందిస్తున్నారు అనే దానిపై ఏరియల్ సర్వే ద్వారా శాంతి భద్రతలను పర్యవేక్షించారు.భక్తులకు ఎలాంటి సౌకర్యాలు ఉన్నాయి,శాంతి భద్రతలకు ఎలాంటి విఘతం కలగకుండా చూసుకోవాల్సిన బాధ్యత పోలీస్ శాఖ పై ఉందని ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ ఎం శ్రీనివాసులు అక్కడ లా అండ్ ఆర్డర్ పర్యవేక్షిస్తున్న పోలీసు అధికారులను ఆదేశించారు.

# నిరాశ్రయులకు గాయత్రి విద్యార్థులు 5000 ఆర్థిక సహాయం




**పెద్దపల్లి టౌన్ ఫిబ్రవరి 24 అక్షరం న్యూస్**
ఇటీవల పెద్దపల్లి పట్టణం లోని హనుమాన్ నగర్ లో దారవేని రవి నివసిస్తున్న ఇల్లు గత బుధవారం రోజు జరిగిన అగ్ని ప్రమాదంలో దగ్ధమైంది ఈ సందర్భంగా మానవతా దృక్పథంతో స్పందించిన గాయత్రి విద్యా సంస్థల ఛైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ వారికి ఆర్థికంగా చేయూతనివ్వాలనే ఆలోచనతో పాఠశాల విద్యార్థులకు సమాచారం ఇవ్వగా విద్యార్థులు స్పందించి సేకరించిన రు.5000 లను శనివారం నిరాశ్రయులైన నిరుపేద దంపతులు రవి రాజేశ్వరి లకు విద్యార్థుల చేతుల మీదుగా పాఠశాల ప్రాంగణంలో అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇల్లు పూర్తిగా కాలిపోయి నిలువ నీడ లేకుండా పోయిన దారవేని రవి కుటుంబాన్ని ఆదుకోవాలనే ఒక ఆలోచనతో విద్యార్థులు రు.5000 సేకరించడం వారి సేవా గుణాన్ని తెలుపుతుందని విద్యార్థులను అభినందించారు ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ రజనీ శ్రీనివాస్ రజియుద్దీన్ పిఇటి స్రవంతి పాల్గొన్నారు

# విజయ సంకల్ప బస్ యాత్రను విజయవంతం చేయాలి

## బీజేపీ మెరుగు అంజగౌడ్

**రాజన్న సిరిసిల్ల/ముస్తాబాద్/ఫిబ్రవరి-24(అక్షరం న్యూస్)**
మార్చి 2 వ తేదీన వచ్చేవిజయ సంకల్ప బస్ యాత్రను విజయవంతం చేయాలని ముస్తాబాద్ బీజేపీ మండల అధ్యక్షుడు మెరుగు అంజగౌడ్ అన్నారు. అంజా గౌడ్ అధ్యక్షతన బూత్ స్థాయి అధ్యక్షుల తో శనివారం బీజేపీ పార్టీ కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేశారు..ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కార్యదర్శి గజభీంకార్ చందు హాజరయ్యారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు అంజగౌడ్ మాట్లాడుతూ మార్చి 2న బస్సు యాత్ర మ చేరుకుంటుందని పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనాలన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ దేశానికి చేసిన పనులు, సాధించిన అభివృద్ధి, రాష్ట్రానికి కేంద్రం విడుదల చేసిన నిధులు, పథకాలను ప్రజలకు వివరించాలన్నారు బీజేపీ జాతీయ, రాష్ట్ర నాయకులు హాజరవుతారని తెలిపారు. నాయకులు, కార్యకర్తలు, ప్రజలు విజయవంతం చేయాలని కోరారుఈ కార్యక్రమంలో మండల ఆఫీస్ బేరర్స్ జిల్లా నాయకులు,సీనియర్ నాయకులు ప్రజా ప్రతినిధులు, బూత్ అధ్యక్షులు, వివిధ మోర్చాల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వాల తప్పులను వార్తల ద్వారా ప్రజలకు తెలియజేస్తే దాడులు

## మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ రమేష్ గౌడ్

వరంగల్ జిల్లా/ నర్సంపేట డివిజన్ /ఫిబ్రవరి 24 అక్షరం న్యూస్/
హైదరాబాద్ ఎల్బీ నగర్ లో తెలంగాణం దిన పత్రిక సీఈఓ ఎడిటర్ శంకర్ గౌడ్ పై దుండగులు దాడి చేసి కొట్టడం దుర్మార్గమైన చర్య అని గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.నిజాలు చెప్పే జర్నలిస్ట్ లపై భౌతిక దాడులకు పాల్పడడం సిగ్గు చేటన్నారు. తన కలం ద్వార అవినీతిని ప్రజలకు, ప్రభుత్వం నకు తెలియచేస్తున్నాడనే కక్షతో కొందరు రౌడీలు దాడి చేసి కొట్టడం దారుణమన్నారు. నిశపక్షపాతంగా వార్తలు రాసే వారిపై దాడులు చేయడం వంటి చర్యలు పత్రికా స్వాతంంత్రాన్ని హరించడమేనని ఆయన పేర్కొన్నారు. నియంత పోకడలు ప్రజాస్వామ్య విధానానికి వ్యతిరేకమైనవన్నారు. ఎన్ని ప్రభుత్వాలు మారినా జర్నలిస్ట్ ల విషయంలో పాలకుల పోకడలు మారడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తమ ప్రభుత్వం అధికారం లోకి వస్తే జర్నలిస్ట్ ల సమస్యలు పరిష్కారం చేస్తామని, పత్రికా స్వేచ్ఛను కాపాడతామని హామీలు ఇచ్చి, అధికారం లోకి వచ్చాక ఆ హామీలు గాలికి వదిలేస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వాల తప్పులను వార్తలతో ఎత్తి చూపితేనే పాలకులు సరిదిద్దుకునే అవకాశం ఉంటుందన్నారు. కేంద్ర ప్రభుత్వం జర్నలిస్ట్ లపై దాడులు పాల్పడితే 10 సంహోత్సరాల జైలు శిక్ష అని ప్రకటించిన తర్వాత కూడా దాడులు జరగటం దారుణమన్నారు.ఏది ఏమైనప్పటికి పత్రికా, మీడియా స్వేచ్ఛను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనన్నారు. జర్నలిస్ట్ శంకర్ గౌడ్ పై దాడులకు పాల్పడిన వారు ఎంతటి వారైనా చట్ట పరంగా కఠిన చర్యలు తీసుకోవాలని, జర్నలిస్ట్ లకు ప్రభుత్వం రక్షణ కల్పించాలని రమేష్ గౌడ్ డిమాండ్ చేశారు. కొందరు దుండగుల దాడికి గురైన శంకర్ గౌడ్ కు గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ రాష్ట్ర కమిటీ న్యాయం జరిగే వరకు అండగా ఉంటుందని రమేష్ గౌడ్ తెలిపారు.



# అన్నం పెట్టే రైతన్నలను తుపాకి తూటాలతో కాల్చి చంపడం అమానుషం... దుర్మార్గం

## నల్ల జెండాలతో ఐఎఫ్టియు నిరసన

**జ్యోతి నగర్ ఫిబ్రవరి 24 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
రైతుల సమస్యల పరిష్కారం కోసం శాంతియుతంగా ఆందోళనలు నిర్వహిస్తున్న రైతులపై నరేంద్ర మోడీ ప్రభుత్వం విచక్షణ రహితంగా కాలుపులు జరపడాన్ని నిరసిస్తూ ఐఎఫ్టియు ఆధ్వర్యంలో మేడిపల్లి సెంటర్లో నల్లజెండాలతో నిరసన వ్యక్తం చేశారు. కాల్పుల్లో యువరైతు శుభకరన్ సింగ్ మరణించడం జరిగిందని నరేంద్ర మోడీ ప్రభుత్వం అవలంబిస్తున్న రైతు,కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ భారత కార్మిక సంఘాల సమాఖ్య జాతీయ కమిటీ పిలుపులో శనివారం భాగంగా పెద్దపల్లి జిల్లా: ఎన్ టీ పి సి మేడిపల్లి సెంటర్లో నల్ల జెండాలను పట్టుకుని నిరసన తెలిపారు.ఈసందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షులు ఐ కృష్ణ, జిల్లా ప్రధాన కార్యదర్శి చిలుక శంకర్ మాట్లాడుతూ...దేశ సంపదను, సహజ వనరులను,ఆస్తులను ఆదానీ, అంబానీ లకు దోచిపెడుతున్న బీజేపీ మోడీ ప్రభుత్వం, ఆరుకాలం రెక్కలను ముక్కలు చేసి కష్టపడి పండించే పంటలకు గిట్టుబాటు ధర కల్పించలేదా అని ప్రశ్నించారు. జై జవాన్, జై కిసాన్ నినాదాలు ఉత్త ముచ్చటేనా అని ఎద్దేవా చేశారు. రైతే దేశానికి వెన్నెముక అంటూనే రైతు వెన్నులో తూటాలు దించిన హతక మోడీ ప్రభుత్వానికి ప్రజలు గుణపాఠం చెప్పాలని అన్నారు.రైతులపై కాల్పులకు అదేశాలిచ్చిన హర్యానా ప్రభుత్వాన్ని భర్తరఫ్ చేసి,సీఎం, హెూం మినిస్టర్ లపై హత్యానేరం కేసు నమోదు చేయాలని,విధుల్లో పాల్గొన్న పోలీసు అధికారులను విధుల నుండి తొలగించాలని డిమాండ్ చేశారు.23 ఏండ్ల యువ రైతు శుభకరన్ సింగ్ మృతికి కేంద్ర ప్రభుత్వ%శీ% బాధ్యత వహించాలని, దేశ ప్రజలకు మోడీ బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. రైతుల సమస్యలపై చర్చించడానికి ప్రత్యేక పార్లమెంటు సమావేశాలు నిర్వహించాలని అన్నారు. దేశంలో అన్నదాతలు అలాంటిస్తుంటే మోడీ ప్రభుత్వంలో చలనం లేకపోవడం శోచనీయం అన్నారు.




వెంటనే రైతు పండించిన పంటలకు మద్దతు ధర కల్పిస్తూ చట్టం చేయాలని, రైతు ఉద్యమంలో ప్రాణాలు కోల్పోయిన రైతు కుటుంబాలను ఆదుకోవాలని, కార్మిక కొత్త చట్టాలను ఉపసంహరణ చేసుకోవాలని డిమాండ్ చేశారు.లేకుంటే రైతు ఆగ్రహ జ్వాలలకు బీజేపీ ప్రభుత్వం పతనం కాక తప్పదని హెచ్చరించారు.ఈ నల్ల జెండాల నిరసన కార్యక్రమంలో ఐ ఎఫ్ టీ యు జిల్లా అధ్యక్షులు ఈ నరేష్, ఐ ఎఫ్ టీ యు జిల్లా నాయకులు బి బుచ్చన్న,ఎడ్ల రవి కుమార్,డి రాజేశం, కె రాజేశం, వసంత్,కే మహేందర్,మద్రి శ్రావణ్, పీ శ్రీకాంత్, నరసయ్య, శోభన్ బాబు,వెంకటేష్ గుండు రాజన్న, బి తిరుపతి రెడ్డి, అనిల్, సతీష్, టీ రాజు,జే కృష్ణ, మనోహర్.లి తదితరులుపాల్గొన్నారు.

# కన్నుల పండువగా శ్రీ రుక్మిణి వేణుగోపాల స్వామి కళ్యాణం





**రాజన్న సిరిసిల్ల/ముస్తాబాద్/ఫిబ్రవరి-24(అక్షరం న్యూస్)**
ముస్తాబాద్ మండలం బదనకల్ గ్రామంలో శ్రీ వాసుదేవ ఆశ్రమంలో (శృంగేరి మఠ శాఖ )ఆధ్వర్యంలో శ్రీ వేణుగోపాల స్వామి ఆలయ వార్షికోత్సవంలో భాగంగా ఈనెల 22వ తేదీ నుండి 24వ తేదీ వరకు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా ఆలయ ప్రధాన అర్చకులు రేపక రామ శర్మ,రాజేంద్ర శర్మ ఆధ్వర్యంలో శనివారం స్వామివారికి పంచామృత అభిషేకం, చేసి పూలతో అలంకరించి.పట్టు వస్త్రాలు, తలంబ్రాలు సమర్పించారు, అనంతరం వేద మంత్రోచ్చారణల మధ్య భక్తుల కర తాల ధనుల మధ్య ముత్యాల తలంబ్రాలతో శ్రీ రుక్మిణి వేణుగోపాల స్వామి కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చుట్టుపక్క గ్రామాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు విచ్చేసి మొక్కులు చెల్లించుకుని కళ్యాణాన్ని తిలకించారు. వచ్చిన భక్తులకు ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమం చేపట్టారు ఈ కార్యక్రమంలో వేద పండితులు అప్పల రస రాజ శర్మ ,అప్పల బావా నంద శర్మ ,హరి ప్రసాద్ శర్మ, రామ శర్మ, శ్రీ చరణ్ శర్మ తోపాటు ఆలయ అర్చకులు రేపక రాం శర్మ, రాజేందర్ శర్మ , విశేష సంఖ్యలో భక్తులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా వన దేవతల జాతర ఉత్సవాలు



**రాజన్న సిరిసిల్ల/ముస్తాబాద్/ఫిబ్రవరి-24(అక్షరం న్యూస్)**
ప్రతి రెండేళ్లకోసారి జరిగే వనదేవతలు యినా సమ్మక్క సారక్క జాతర వేడుకలు ముస్తాబాద్ మండల కేంద్రం లోని పులిచేరువు కుంటలో వెలసిన సమ్మక్క సారక్క జాతర మహెూత్సవం ఘనంగా కొనసాగుతుంది. గత 25 సంవత్సరా లుగా జరిగే జాతర లో భాగంగా పుల్లూరి వంశస్తుల ఆధ్వర్యంలో. గద్దెలపై కొలువై ఉన్న సమ్మక్క సారక్క అమ్మవార్లను మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల నుంచి వచ్చిన భక్తులు అమ్మవార్లను దర్శించుకున్నారు. పసుపు కుంకుమ, ఓడి బియ్యం నిలువెత్తు బంగారం సమర్పించి మొక్కులు చెల్లించుకుంటున్నారు. చల్లంగా చూడు తల్లి అంటూ వనదేవతలను వేడుకుంటున్నారు. జాతర ప్రాంతంలో ఎదురు కోళ్లు, గొర్రెలు, మేకలు ను బలిచ్చి మొక్కులు చెల్లించుకున్నారు. జాతరలో వెలిసిన దుకాణాలు కొనుగోళ్లతో కిటకిట లాడుతున్నాయి. దర్శనానికి మాజీ జెడ్పిటిసి మెరుగు యాదగిరి గౌడ్. సామాజిక కార్యకర్త చింతోజి బాలయ్య వ్యాపారవేత నందెల్లి ప్రభాకర్ రావు లు ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం వారు మాట్లాడుతూ కాకతీయుల పై చేసిన పోరాట పటిమ ల తో సమ్మక్క సారక్కలు స్ఫూర్తి నింపారని తెలిపారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు . పుల్లూరి రాజయ్య పుల్లూరు శ్రీనివాస్, పుల్లూరి రమేష్ తో పాటు మాజీ టి ఆర్ ఎస్ పట్టణ అధ్యక్షుడు. గూడూరి భరత్, నాయకులు పాల్గొన్నారు



# అనుమతులు లేని నిర్మాణాలు చేపట్టితే కఠిన చర్యలు

## ప్రత్యేక అధికారి సురేష్

**రాజన్న సిరిసిల్ల/ముస్తాబాద్/ఫిబ్రవరి-24(అక్షరం న్యూస్)**
ముస్తాబాద్ మండల కేంద్రం లో ఎలాంటి అనుమతులు లేకుండాఅక్రమ నిర్మాణాలు చేపడితే కఠిన చర్యలు తప్పవని మేజర్ గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారి, మండల తహసీల్దార్ సురేష్ హెచ్చరించారు శనివారం ముస్తాబాద్ మండల కేంద్రంలో ఎలాంటి అనుమతులు లేకుండా నిర్మిస్తున్న సెల్యులర్ నిర్మాణాన్ని శనివారం వారు. నిలుపుదల చేశారు.ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి సురేష్ మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా అనుమతులు లేని నిర్మాణాలు చేపడితే వాటిని కూల్చివేసి యజమాన్యులకు కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. ఇంటి నిర్మాణం కోసం ప్రభుత్వ అనుమతులను సరిచూసుకొని ప్రజలు కొనుగోలు చేసుకుని ప్రభుత్వ అనుమతులతో నిర్మాణం చేపట్టుకోవాలని సూచించారు.





# పెద్ద కొమిర హాసిని సన్మానించిన ప్రొఫెసర్ కోదండరాం



**ఓదెల/ పెద్దపల్లి ఫిబ్రవరి 24(అక్షరం న్యూస్)**
పెద్ద కొందరి గ్రామానికి చెందిన డాక్టర్ కె మల్లారెడ్డి కరీంనగర్ రాజరాజేశ్వర డిగ్రీ కళాశాలలో తెలుగు డిపార్ట్మెంట్లో పనిచేస్తున్న డాక్టర్ కొత్తి రెడ్డి మల్లారెడ్డి ఇటీవల థాయిలాండ్ అంతర్జాతీయ సదస్సులో పాల్గొన్న సందర్భంగా డా. కొత్తిరెడ్డి మల్లారెడ్డిని హైదరాబాదులో జరిగిన టి జి సి జి టి ఏ డైరీ ఆవిష్కరణ కార్యక్రమంలో ప్రొఫెసర్ కోదండరాం , అధ్యాపక సంఘా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా. కె. సురేందర్ రెడ్డి మరియు ఇతర అధ్యాపక సంఘాల బాధ్యులు డాక్టర్ కొత్తిరెడ్డి మల్లారెడ్డి ఘనంగా శాలువాతో సన్మానించారు అదేవిధంగా థాయిలాండ్ లో అంతర్జాతీయ సదస్సుకు వెళ్లి తన విలువైన ప్రసంగాన్ని వినిపించిన డాక్టర్ కొత్తిరెడ్డి మల్లారెడ్డి కి గ్రామ ప్రజలు మండల నాయకులు శు భాకాంక్షలు తెలియజేస్తూఆనందం వ్యక్తం చేశారు

# బిజెపి కొడకండ్ల మండల శాఖ అధ్యక్షులుగా పులిగిల్ల ఉపేందర్



**కొడకండ్ల, ఫిబ్రవరి24(అక్షరం న్యూస్):**
భారతీయ జనతా పార్టీ సంస్థాగత మార్పులో భాగంగా మండల కేంద్రంలోని లక్ష్మక్కపల్లి గ్రామానికి చెందిన పులిగిల్ల ఉపేందర్ ను వరుసగా రెండవ సారి కొడకండ్ల బిజెపి మండల శాఖ అధ్యక్షులు గా జనగామ జిల్లా అధ్యక్షులు ఆరుట్ల దశమంత రెడ్డి శనివారం రోజున జిల్లా పార్టీ కార్యాలయంలో నియామక పత్రం అందించి నియమించారు.ఈ సందర్భంగా ఉపేందర్ మాట్లాడుతూ మండల కేంద్రంలో బిజెపిపార్టీ కేంద్ర ప్రభుత్వం యొక్క పథకాలను ప్రజలకు వివరించి బిజెపిపార్టీ విస్తరణ కోసం అహర్నిశలుపని చేస్తానని అన్నారు.ఈ నియామకాని కి సహకరించిన జిల్లా అధ్యక్షులు ఆరుట్లదశమంత రెడ్డి,రాష్ట్ర కార్య వర్గ సభ్యులు లేగా రామ్మోహన్ రెడ్డి,రాష్ట్ర నాయకులు సాగర్ రెడ్డి,కెవిఎల్ఎన్ రెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శులు సౌడ రమేష్,శివరాజ్ యాదవ్,కర్ర శ్రీనివాస్ రెడ్డి,అసెంబ్లీ కన్వీనర్ పూసల శ్రీమాన్,జాయింట్ కన్వినర్ కోటేశ్వర్,జిల్లా కార్యదర్శి సోమన్న, జిల్లా అధికార ప్రతినిధి చింత సృజన్,జిల్లా ఉపాధ్యక్షులు దుబ్బ రాజశేఖర్,మహేందర్ మరియు నాయొక్క నియామకానికి సహకరించిన అందరికి ధన్యవాదములు అని తెలియజేశారు.

# మార్చి 6 లోపు గ్రూప్-1, ఇతర పోటీ పరీక్షల శిక్షణ కోసం దరఖాస్తు చేసుకోవాలి

**- జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి యం. నాగైలేశ్వర్**

**-మార్చి 10న ఎస్సీ స్టడీ సర్కిల్ ప్రవేశానికి పోటీ పరీక్ష నిర్వహణ**

**-ఎస్సీ ఉద్యోగార్థులకు ఐదు నెలల పాటు ప్రత్యేక శిక్షణ**

**పెద్దపల్లి ప్రతినిధి, ఫిబ్రవరి - 23 అక్షరం న్యూస్**

ఎస్సీ స్టడీ సర్కిల్ నందు గ్రూప్ 1, ఇతర పోటీ పరీక్షల శిక్షణ కోసం ఆసక్తిగల ఎస్సీ అభ్యర్థులు మార్చి 6 లోగా దరఖాస్తు చేసుకోవాలని జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి యం.నాగైలేశ్వర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. షెడ్యూల్డ్ కులాల నిరుద్యోగుల కోసం 5 నెలల పాటు ప్రత్యేక ఫౌండేషన్ కోర్స్ నిర్వహిస్తున్నామని , ఆసక్తి గల ఎస్సీ అభ్యర్థులు http://tsstudycircle.co.in వెబ్ సైట్ ద్వారా ఆన్ లైన్లో మార్చి 6 లోపు దరఖాస్తు సమర్పించాలని తెలిపారు. గ్రూప్స్ ప్రత్యేక ఫౌండేషన్ కోర్స్ శిక్షణ కోసం అభ్యర్థులు డిగ్రీ పూర్తి చేసి ఉండాలని, కుటుంబ వార్షిక ఆదాయం 3 లక్షలలోపు ఉండాలని తెలిపారు. ఉమ్మడి కరీంనగర్ లోని స్టడీ సర్కిల్ నందు 100 మందికి రెసిడెన్షియల్ కోచింగ్ ఇవ్వబడుతుందని, ఇందులో ఎస్సీలకు 75 శాతం, ఎస్టీలకు 10 శాతం, బీసీలకు 15 శాతం సీట్లు ఉంటాయని, మొత్తంగా 33 శాతం సీట్లు మహిళలకు, 5 శాతం సీట్లు దివ్యాంగులకు రిజర్వ్ చేయబడ్డాయని, భోజనం, వసతి, ఉత్తమ ఫ్యాకల్టీతో శిక్షణ, స్టడీ మెటీరియల్స్, డిజిటల్ క్లాసులు, రెఫరెన్సుకై వందలాది పుస్తకాలు, నిరంతర మూల్యాంకనకై వారాంతపు పరీక్షలు మొదలగునవి కలిగిన ఈ శిక్షణ ఐదు నెలలపాటు కొనసాగుతుందని అన్నారు. ఈ స్టడీ సర్కిల్లో ప్రవేశానికై అభ్యర్థులను పోటీ పరీక్ష ద్వారా ఎంపిక చేయడం జరుగుతుందని, అట్టి పరీక్షలో పాల్గొనేందుకు మార్చి 6లోపు దరఖాస్తు చేసుకోవాలని, పరీక్ష యొక్క హాల్ టికెట్లు మార్చి 7వ తేదీ నుంచి డౌన్లోడ్ చేసుకోవచ్చునని, పోటీ పరీక్ష మార్చి 10, 2024 నాడు ఉదయం 11 గంటలు నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ఉమ్మడి కరీంనగర్ జిల్లా కేంద్ర%శీ%లోని స్టడీసర్కిల్ లో నిర్వహించబడుతుందని తెలిపారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్టడీసర్కిల్ పరిధిలో పరీక్షలో ఉత్తీర్ణత పొంది మెరిట్ సాధించిన 100 మందిని (రిజర్వేషన్లను వర్తింపజేస్తు) శిక్షణ కొరకు ఎంపిక చేయడం జరుగుతుందని , మార్చి 18 నుంచి మొదలై ఆగస్టు 17 వరకు 5 నెలల పాటు శిక్షణ అందించడం జరుగుతుందని ఆయన తెలిపారు. అర్హులైన, ఆసక్తి కలిగిన అభ్యర్థులందరూకులం సర్టిఫికెట్, ఒక సంవత్సరం నిండనటువంటి ఆదాయం సర్టిఫికెట్, డిగ్రీ సర్టిఫికెట్, వయసును తెలిపే పదో తరగతి సర్టిఫికెట్, ఆధార్ కార్డు, పాస్ పోర్ట్ సైజు ఫోటోగ్రాఫ్, అంగవైకల్యం సర్టిఫికెట్ (వర్తించేవారికి మాత్రమే) లను సిద్ధం చేసుకుని స్టడీ సర్కిల్ వెబ్సైట్ http://tsstudycircle.co.in నందు మార్చి 6 లోపు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి ఆ ప్రకటనలో తెలిపారు.



# అక్షర వ్యవసాయంలో పినాకిల్ విద్యార్థులు

**ఒక్కరోజు ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు, అధికారులుగా పినాకిల్ విద్యార్థులు**

**సూర్యాపేట/నేరెడుచర్ల/ఫిబ్రవరి 24 (అక్షరం న్యూస్):-**

నేరేడుచర్ల పట్టణంలోని పినాకిల్ పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవంలో భాగంగా శనివారం పిల్లలు ఒకరోజు ఉపాధ్యాయులు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు తమ తోటి విద్యార్థులకు విద్యాబోధన చేశారు. అక్షరాలు నేర్పడం అంటే పలకబలపమే కాదు బొమ్మలు, నాట్యం ద్వారా బోధన చేశారు. మన పిల్లల పట్ల మన గొప్ప కర్తవ్యం మొదట వారిని ప్రేమించడం, రెండవది వారికి నేర్పించడం. మన పిల్లలకు తమను తాము పరిపాలించుకునే జ్ఞానం మరియు సాధనాలను కలిగి ఉండేలా.. వారికి సమర్థవంతంగా నేర్పించడం అని జిజ్ఞాస కలిగించారు. అలాగే కొందరు విద్యార్థులు రాజకీయ నాయకులు, ప్రజా ప్రతినిధులు, అధికారులుగా పాత్ర పోషించారు. ఈ సందర్భంగా పినాకిల్ విద్యాసంస్థ చైర్మన్ మదార్ మాట్లాడుతూ... రాజకీయాలు అంటే ప్రతి అంశం పట్ల అవగాహన పెంచుకోవడమే అని, అవి సమాజంలోని సమస్యల పరిష్కారానికి దోహదం చేస్తాయని, విద్యా సంస్థలు కేవలం విజ్ఞానాన్ని అందించే కేంద్రాలు కాదు. అవి బహిరంగ చర్చ, విమర్శ, భావాలపై పోటీ పడే కేంద్రాలుగా ఉండాలని అన్నారు. అధికారులు పాలనలో సుపరిపాలనను ప్రజలకు అందించడం కోసం, అట్టడుగున ఉన్న ప్రజలకు సంక్షేమ ఫలాలు అందించడం కోసం తగిన తోడ్పాటును అందించాలని, పాలనలో పారదర్శకతను, జవాబుదారీతనాన్ని పెంచడానికి మరియు అవినీతిని నిరోధించడానికి కృషి చేయాలని అన్నారు. దేశ భవిష్యత్తు తరగతి గదిలోనే నిర్మాణం



అవుతుందని, సమాజ హితానికి పనికి వచ్చే విద్యార్థులను తీర్చిదిద్దేది ఒక్క ఉపాధ్యాయుడు మాత్రమే అని, అక్షరాల వ్యవసాయంలో (ఒక్క రోజు ఉపాధ్యాయులు) పాల్గొన్న విద్యార్థులను అభినందించారు. అనంతరం విద్యార్థిని, విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, పుర ప్రముఖులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## పాదయాత్రను విజయవంతం చేయండి.

**బీజేపీ మండల అధ్యక్షుడు పైడిపల్లి పృథ్వీరాజ్**



**హనుమకొండ/భీమదేవరపల్లి/ఫిబ్రవరి 24 (అక్షరం న్యూస్):**

పిర్ ఏక్ బార్ మోదీ సర్కార్ అనే నినాదంతో కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ చేపట్టిన పాదయాత్రను విజయవంతం చేయాలని బిజెపి మండల అధ్యక్షుడు పైడిపల్లి పృథ్వీరాజ్ ఒక ప్రకటనలో తెలిపారు.రేపు హుస్నాబాద్ నియోజకవర్గంలోని కోహెడ మండలం నుండి బండి సంజయ్ పాదయాత్ర ప్రారంభం అవుతుందని తెలిపారు. మంగళవారం సాయంత్రం భీమదేవరపల్లి మండలంలోని మల్లారం మీదుగా కొత్తకొండ, గట్లనర్సింగాపూర్, వంగర, ముల్కనూర్ నుండి ఎల్కతుర్తి మండలానికి పాదయాత్ర కొనసాగనున్నట్లు తెలిపారు. మండలంలోని ముల్కనూర్ అంబేద్కర్ చౌరస్తా వద్ద పబ్లిక్ మీటింగ్ లో ఎంపీ బండి సంజయ్ పాల్గొని ప్రసంగించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ శ్రేణులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## సమ్మక్క జాతర 50 వసంతాలు పూర్తి చేసుకున్నందుకు సంబరాలు



**ఓదెల/ పెద్దపల్లి ఫిబ్రవరి 24 (అక్షరం న్యూస్)**

ఓదెల మండలం కొలనూరు గ్రామంలో వెలిసిన సమ్మక్క సారాలమ్మ అతిపెద్ద జాతర మేడారం తరువాత ఆసియా ఖండంలోనే అతిపెద్ద రెండవ జాతరగా 1974లో అప్పటి సర్పంచ్ దండంనేని వెంకటేశ్వరా రావు ఆధ్వర్యంలో గుర్తింపు పొంది యాభై వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మార్కెట్ కమిటీ మాజి ఛైర్మెన్ గుండేటి ఐలయ్య యాదవ్ స్వీట్లు పంపిణి చేసి సంబరాలు చేసుకున్నారుఈ సందర్భంగా ఐలయ్య యాదవ్ మాట్లాడుతూ మాట్లాడుతు తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి మరియు మంత్రులు , పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరామణారావు నాయకత్వంలో జాతర ప్రాంగణంలో భక్తులకు రోడ్ల సౌకర్యం , నీళ్లు , వీద్యుత్ లైట్లు మరియు అన్ని వసతులు కల్పించినందుకు ఎమ్మెల్యే కి కృతజ్ఞతలు తలిపారు...పత్రిక విలేకరులకు మరియు పోలీస్ సిబ్బందికి , మండలం ఆదికారులకు , గ్రామ పంచాయతీ సిబ్బందికి , పారీశుద్ధ కార్మిక సిబ్బంది కి పేరుపేరున కృతజ్ఞతలు తెలిపారు...ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కుంచం మల్లయ్య , గట్టు యాదవ్ , గాజుల శివశంకర్ , ఆట్టెపల్లి మధు , గడ్డం గణేష్ , కళ్లేపల్లి శంకర్ , తోట్ల శ్రీకాంత్, గుండేటి శ్రీకాంత్, తోట్ల ఉదయ్, గడ్డం రాజకుమార్ , దేవిడి ఎల్లారెడ్డి మరియు భక్తులు తదితరులు పాల్గొన్నారు...

## సమతా మూర్తి సంత్ గురు రవి దాస్ జయంతి

**సూర్యాపేట/నేరేడుచర్ల/ఫిబ్రవరి 24(అక్షరం న్యూస్):-**

నేరేడుచర్ల పట్టణంలోని ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో సమతా మూర్తి సంత్ గురు రవి దాస్ జయంతి వేడుకలను శనివారము ఘనంగా జరిగాయి.ఎవరైతే తాము బతికిన కాలంలో ఎంతోమంది తమ భావజా లంతో ప్రభావితం చేస్తారో వాళ్లే చరిత్ర మలుపు లో నిలబడి రాబోయే కాలానికి దిశా నిర్దేశం చేస్తారు. ఇలాంటి వారిలో సంత్ రవిదాస్ ఒకరు. ఆయన భక్తి కవుల్లో ఒక అధ్యాత్మిక భావాన్ని కాకుండా సామాజిక భావాలనుఅభివృద్ధి చేశారు.బానిస భావాలను వ్యతిరేకించాడు మానసిక బానిసత్వాన్ని కుల బానిసత్వాన్ని,కుల బానిసత్వాన్ని శరీరక బానిసత్వాన్ని వ్యతిరేకించాడు.మనిషి వాసంతుడై గౌరవమైన ఆలోచనలతో జీవించాలని బోధిస్తూ,చాలా ఉంచి జీవించడానికి నిరాకరించాడు ఇటి కార్యక్రమాన్ని చేశారు మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు యడ వల్లి అరుణ్ మాదిగ టౌన్ అధికార ప్రతినిధి ఉబ్బ పెల్లి సైదులు మాదిగ మండల ఉపాధ్యక్షులు పల్లె సల్మాన్ రాజ్ మాదిగ సీనియర్ మండల నాయకులు పల్లె మచ్చ శీను చిట్యాల జాను పల్లె విజయ్ దార వెంకటేష్ సయ్యద్ హుస్సేన్ వాసపల్లయ్య కరుణాకర్ వర్మ బొంబాయి సైదులు సతీష్ సిద్ధూ పవన్ పాల్గొన్నారు



## నేరేడుచర్ల పోలీస్ స్టేషన్ కు ఇంటర్ ప్రశ్నాపత్రాలు

**-కట్టు దిట్టమైన భద్రత నడుమున ఇంటర్ ప్రశ్నాపత్రాలు...**








**సూర్యాపేట/నేరేడుచర్ల/ఫిబ్రవరి 24 (అక్షరం న్యూస్):-**

ఈనెల 28 నుండి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఇంటర్ ప్రథమ,ద్వితీయ సంవత్సర పరీక్షలు ప్రారంభం కానున్న నేపథ్యంలో శనివారం సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల పోలీస్ స్టేషన్ కు ఇంటర్ ప్రశ్నా పత్రాలను అధికారులు కట్టుదిట్టమైన భద్రతా నడుమున తీసుకువచ్చారు.ఈ సందర్భంగా నేరేడుచర్ల ప్రభుత్వ జూనియర్ కళాశాల,డిఇసి మెంబర్ లక్ష్మయ్య మండలానికి సంబంధించి ప్యాక్ చేసిన ప్రశ్న పత్రాలను పరిశీలించి, పోలీసుల ఆధ్వర్యంలో ప్రశ్న పత్రాలను ట్రంక్ పెట్టెలలో పోలీస్ స్టేషన్ లాకర్లలో భద్రపరిచారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ నెల 28 నుండి ప్రారంభం కానున్న ఇంటర్ పరీక్ష ప్రశ్న పత్రాలను జాగ్రత్తగా భద్రపరిచామన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు కట్టుదిట్టమైన భద్రతతో ఇంటర్ పరీక్షలను నిర్వహిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో చీఫ్ సూపర్ండెంట్ మాధవి,డిపార్ట్మెంట్ ఆఫీసర్ వీరయ్య,సూర్యాపేట జిల్లా జూనియర్ కాలేజ్ లెక్చరర్,రూట్ ఆఫీసర్ డా "సతీష్,ఉపేందర్,శ్రీను పోలీసులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వపరిపాలన దినోత్సవం

**సూర్యాపేట/ నేరేడుచర్ల/ఫిబ్రవరి 24( అక్షరం న్యూస్):-**

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నేరేడుచర్లలో శనివారం స్వపరిపాలన దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయులుగా అధికారులుగా ప్రజాప్రతినిధులుగా వేషధారణలతో పాత్రలు పోషిస్తూ ఆనందోత్సాహాలతో ఒకరోజు పరిపాలకులుగా నటించి మెప్పించారు వివిధ హొదాల్లో పనిచేస్తూ ఎదుర్కొంటున్న సవాళ్లను స్వయంగా స్వానుబవంతో తెలుసుకున్నారు ప్రధానోపాధ్యాయులుగా ఐ చక్రవర్తి సీఎంగా ఎస్ డి యూనస్ కలెక్టర్ గా ఎస్.కె సైదాబి ఎమ్మెల్యే డి భరత్ ఎం ఈ ఓ ఎన్ సంజన మున్సిపల్ చైర్మన్ బి అనిత జాయింట్ కలెక్టర్ ఎమ్ అమృత ఎం డి ఓ పి రేవతి తాసిల్దార్ శ్రీలక్ష్మి ఎస్సై ఆర్ అంజి కౌన్సిలర్ లోకేష్ మేకల మణికర్ణిక పాత్రలు పోషించి అలరించారు ఉపాధ్యాయులుగా విద్యార్థిని విద్యార్థులు పాత్రలతో ఉల్లాసంగా బోధించారు ఇట్టి కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బట్టు మధు వై నరస కుమారి పి పద్మావతి ఎం సైదులు రషీద్ ఆర్ శౌరి కె వెంకటేశ్వరరావు ఏ అన్నపూర్ణ ఎన్ నరసింహారావు పి కళ్యాణి బి భవాని కృష్ణ ప్రసాద్ కె శ్రీనివాసరావు స్రవంతి కల్పన శ్రీనివాస్ రెడ్డి జి నగేష్ లాల్ సాహెబ్ విజయలక్ష్మి సరస్వతి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.




## తెలంగాణ భూదాన్ బోర్డు ఏర్పాటు చెయ్యాలి.

**సర్వోదయ మండలి రాష్ట్ర అధ్యక్షుడు ఆర్.శంకర్ నాయక్ డిమాండ్.**




**నాగర్ కర్నూల్ ఫిబ్రవరి 24(అక్షరం న్యూస్)**

తెలంగాణ భూదాన్ బోర్డును ఏర్పాటు చేసి తెలంగాణ వ్యాప్తంగా ఉన్నటువంటి భూములను పేదలకు పంపిణీ చేయాలని సర్వోదయ మండలి రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ శంకర్ నాయక్ డిమాండ్ చేశారు శనివారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన జిల్లా మహాసభలో ఆయన ముఖ్య అతిథిగా హాజరైన మాట్లాడారు . గాంధీజీ ,వినోబా భావే ఆశయాలు నెరవేరాలన్నారు , పేదల కొరకు దానంగా ఇచ్చి నటువంటి భూమి లను న్యాయబద్ధంగా పంపిణీ చేసి వారి ఆశయాలను నెరవేర్చాలని కోరారు

అందుకు అనుగుణంగా ఈ ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని అన్నారు. అనంతరం సర్వోదయ మండలి నూతన జిల్లా కమిటీ ని ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు అధ్యక్షుడుగా వై గిరిప్రసాద్, ఉపాధ్యక్షులు గా లక్ష్మీపతి, ప్రధాన కార్యదర్శి గా ఏ .వెంకటస్వామి ప్రతినిధిగా హనుమంతు నాయక్ , కార్యదర్శులు గా బి నాగయ్య ,గోపాల్, లక్ష్మీపతి రాము యాదవ్ , ఈశ్వర్, మల్లేష్ తదితరులు ఎన్నికయ్యారు.

## ఎమ్మెల్యే మక్కాన్సింగ్ ను సన్మానించిన ఎన్టిపిసి మాజీ ఉద్యోగుల సంఘం



**జ్యోతి నగర్ ఫిబ్రవరి 24 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

ఎన్ టి పి సి మాజీ ఉద్యోగుల సంక్షేమ సంఘం నాయకులు శనివారం రామగుండం శాసనసభ్యుడి క్యాంపు కార్యాలయంలో కలిసి ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ను సన్మానించారు. ఈ సందర్భంగా శాలువాలు కప్పి అభినందించారు. ఎన్టిపిసి మాజీ ఉద్యోగుల సంక్షేమ సంఘం గతంలో నిర్మించుకున్న కార్యాలయాన్ని మున్సిపల్ అధికారులు కూల్చివేశారు అని ఈ సందర్భంగా ఆయనకు చెప్పారు. స్థానికులమైన తమకు ఒక ఆఫీసు ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎన్టిపి సంక్షేమ సంఘ నాయకులు ఎస్ ముత్యాలు ఎం రామనారాయణ దుర్గం నరసయ్య లాలన్న లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మక్కాన్సింగ్ మాట్లాడుతూ మాజీ ఎన్ టి పి సి ఉద్యోగుల సంక్షేమం కోసం కృషి చేస్తానని అన్నారు

## హైదరాబాద్, రామంతపూర్ పబ్లిక్ స్కూల్ లో షెడ్యూల్డ్ కులాల విద్యార్థుల ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం.

**జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి రామ్ లాల్.**



**నాగర్ కర్నూల్ ఫిబ్రవరి 24(అక్షరం న్యూస్)**

హైదరాబాద్ మరియు బేగంపేట్ పబ్లిక్ స్కూల్లో ఒకటవ తరగతి ప్రవేశం కోసం అర్హులైన షెడ్యూల్డ్ కులాల విద్యార్థిని, విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి రామ్ లాల్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.నాగర్ కర్నూలు జిల్లాకు రామంతపూర్, బేగంపేట్ పాఠశాలల నుండి ఒక్కొక్క సీటు కేటాయించడం జరిగిందన్నారు. గ్రామీణ షెడ్యూల్డ్ కులాల వారి వార్షిక ఆదాయం ఒక లక్ష యాభై వేలకు మించకుండా ఉండాలని, పట్టణ ప్రాంతాల వారి వార్షిక ఆదాయం రెండు లక్షలకు మించకుండా ఉండాలన్నారు. కుల ధ్రువీకరణ పత్రం విద్యార్థి పేరు మీదనే ఉండాలని విద్యార్థిని విద్యార్థులు జూన్ 1-2017 నుంచి మే 31-2018 మధ్య జన్మించిన వారే దరఖాస్తు చేసుకోవాలని ఆయన తెలిపారు.మీసేవ కేంద్రాల్లో ఎస్సీ అభ్యర్థులు మాత్రమే దరఖాస్తు చేసుకొనుటకు చివరి తేదీ మార్చి 12వ తేదీ సాయంత్రం 5:00 లోగా దరఖాస్తు చేసుకోవాలన్నారు.

నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని ప్రజావాణి సమావేశ మందిరంలో లక్కీ డిప్ మార్చి 15న ఉదయం 11 గంటలకు జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో లక్కీ డ్రిప్ ద్వారా విద్యార్థులను ఎంపిక చేయబడుతారని అని ఆయన తెలిపారు.అర్హులైన షెడ్యూల్డ్ కులాల విద్యార్థినీ, విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు.

## అంగరంగ వైభవంగా జరుగుతున్న ఉత్సవాలు.

**పూజలో పాల్గొన్న టీపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెన్నం**



**మహబూబాబాద్, బ్యూరో అక్షరం న్యూస్ ఫిబ్రవరి 24.**

బొడ్రాయి పునః ప్రతిష్ట తొలి వార్షికోత్సవ పండుగ అంగరంగ వైభవముగా జరుగుతుంది. పురపాలక సంఘ పరిధిలో బొడ్రాయి పునః ప్రతిష్ట తొలి వార్షికోత్సవం నిర్వాహక కమిటీ చైర్మన్ పురపాలక సంఘ చైర్మన్ వైద్యులు పాల్వాయి రామ్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో తొలి రోజు శనివారం పూజలు నిర్వహించగా ఈ పూజలో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి వెన్నం శ్రీకాంత్ రెడ్డి పాల్గొన్నారు. ఫిబ్రవరి 24 రేపు 25 తేదీలలో నిర్వహించనున్న బొడ్రాయి పునః ప్రతిష్టాపన మొదటి వార్షికోత్సవం సందర్భంగా బొడ్రాయి కమిటీ నిర్వహిస్తున్న పూజా కార్యక్రమాలలో భాగంగా తొలిరోజు నిర్వాహక కమిటీ చైర్మన్ మున్సిపల్ చైర్మన్ డాక్టర్ పాల్వాయి రాంమోహన్ రెడ్డి, కమిటి సభ్యులు అర్బన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఘణపురపు అంజయ్య ఆహ్వానం మేరకు ముఖ్య అతిథిగా విచ్చేసి పూజా కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి వెన్నం శ్రీకాంత్ రెడ్డిని కుమ్మరి బొడ్డుపల్లి వంశీకులు ముత్యాలమ్మ పూజారుల తరపున శాలువాతో మా అసోసియేషన్ అధ్యక్షులు కమలానగర్ లయన్స్ క్లబ్ గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు లయన్ బొడ్డుపల్లి ఉపేంద్రం సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు ఎడ్ల రమేష్, నర్సింగ శ్రీనివాస్ యాదవ్, అంబేద్కర్ స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర కన్వీనర్ ఇనుగుర్తి సుధాకర్, అర్బన్ కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి గండు కార్తీక్, కమిటీ సభ్యులు పట్టణ ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

## రైతులు పండించిన పంటకు కనీసం

# మద్దతు ధర కల్పించాలి

- **సిపిఎం ఖానాపురం మండల కార్యదర్శి ముంజల సాయిలు**



వరంగల్ జిల్లా/ఖానాపురం మండలం/ ఫిబ్రవరి 24 అక్షరం న్యూస్/ మండలంలోని అశోక్ నగర్ గ్రామంలో సిపిఎం మండల కార్యదర్శి ముంజల సాయిలు ఆధ్వర్యంలో ఆరుగాలం కష్టపడి రైతులు పండించిన ధాన్యానికి వివిధ రకాల పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని కేంద్ర ప్రభుత్వ విధానాలను నిరసిస్తూ ఢిల్లీలో ఆందోళన నిర్వహిస్తున్న రైతులు ఒకవైపు హర్యానాలో యువరైతును బలిగొన్న సంఘటనను దేశం యావత్తు కేంద్రంలోని బిజెపి అనుసరిస్తున్న రైతు వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తుందని వెంటనే రైతులు పండించిన పంటకు కనీస మద్దతు ధరను ప్రకటించాలని సిపిఎం మండల కార్యదర్శి ముంజల సాయిలు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వ విధానాలకు నిరసనగా పోలీసు కాల్పుల్లో మరణించిన యువరైతు శుభ కరణ్ సింగ్ పోలీసులు హత్య చేయడానికి నిరసనగా ఖానాపురం మండల కమిటీ ఆధ్వర్యంలో నిరసన చేపట్టడం జరిగింది. ఈ నిరసన కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ గతంలోని రైతుల పండించిన పంటలకు మద్దతు ధర ఇవ్వాలని విద్యుత్తు చట్టాన్ని వెనక్కి తీసుకోవాలని మార్కెట్ చట్టాన్ని వెనక్కి తీసుకోవాలని కనీసం మద్దతు ధరనిర్ణయించాలని కోరుతూ గతంలోనే 13 నెలలపాటు ఆందోళన చేసిన ఫలితంగా రైతు వ్యతిరేక చట్టాలను వెనక్కి తీసుకున్న ప్రభుత్వం మళ్లీ ఆ చట్టాలను ముందుకు తీసుకువచ్చి కార్పొరేట్ శక్తులకు వ్యవసాయ రంగాన్ని కట్టబెట్టే ప్రయత్నం చేస్తున్న ఈ తరుణంలో ఢిల్లీ పరిసర ప్రాంతాల్లో పంజాబ్ హర్యానా ఉత్తరప్రదేశ్ ఢిల్లీ ఇతర ప్రాంతాల నుంచి లక్షలాది మంది రైతులు కేంద్ర ప్రభుత్వ విధానాలను నిరసిస్తుంటే రైతులపై పోలీసులు భాష్ప వారి గోళాలు నీటి ఫిరంగులు జరుపుతూ లాటి చార్జీలు చేస్తూ రైతులను భయాందోళన గురి చేస్తున్నారు కేంద్ర ప్రభుత్వం ఎన్నికల ముందు అనేక హామీలను ఇచ్చి రైతులను మోసం చేసిందని ఆయన అన్నారు. దేశంలోని రైతాంగం రోజు రోజుకు దివాలా తీస్తున్నారని దివాలా తీస్తున్నారని రైతాంగాన్ని ఆదుకోవడానికి కేంద్ర ప్రభుత్వం ఇప్పటివరకు ఎలాంటి చర్యలు చేయలేదని కానీ పోరాడే రైతులపై తుపాకీ ఎక్కువేటి రైతులను చంపడం ఏంటని హర్యానాకు చెందిన యువరైతు శుభకరంసింగ్ ను కాల్చి చంపడం దుర్మార్గమని ఆయన విమర్శించారు.

బిజెపి ప్రభుత్వం రైతు వ్యతిరేక విధానాలను ఇలాగనే నిర్వహిస్తే రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వానికి పార్టీకి ప్రజలు తగిన బుద్ధి చెప్పాలని ఆయన పిలుపునిచ్చారు.

రైతాంగం కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ఏర్పడ్డ నాటి నుండి దళారుల చేతిలో దోపిడీకి గురవుతుందని అన్నారు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం వచ్చిన తర్వాత పంట ఉత్పత్తి కోసం కొనుగోలు చేయాల్సిన ఎరువులు పురుగుమందులు అలాగే పంటచేళ్లలో పనిచేసే వ్యవసాయ కూలీల కూలి రేట్లు అన్ని విపరీతంగా పెరిగిపోయి రైతు పండించిన పంటకు మాత్రం సరైన గిట్టుబాటు రాక పెట్టిన పెట్టుబడి రాక రైతులు రోజురోజుకు ఆత్మహత్య చేసుకుంటూ ఉన్న కొద్దో గొప్ప భూములను అమ్ముకొని పట్టణ ప్రాంతాలకు వలసలు వెళ్లి సెక్యూరిటీ గార్డులుగా అనేక మంది రైతులు పనిచేస్తున్నారని ఆయన అన్నారు రైతును దివాళించే విధానాలను వెనక్కి తీసుకొని రైతుకు గిట్టుబాటు ధరలు నిర్వహించి న్యాయం చేయాలని అన్నారు. ఈ సమావేశంలో ప్రజాసంఘాల పార్టీల నాయకులు గాదరి మల్లయ్య బసనబోయిన సోమయ్య బెజ్జంకి రవీంద్ర చారి కొత్తపెల్లి రాజేందర్ రమేష్ మన్నూరు సుధాకర్ వీరయ్య శోభన్ సాంబయ్య ఇతరులు పాల్గొన్నారు.

## యాంటీ డ్రగ్స్ అవగాహన 5కే రన్ పోస్టర్లను ఆవిష్కరించిన సిరిసిల్ల డి.ఎస్.పి భీమ్ శర్మ




రాజన్న సిరిసిల్ల/ సిరిసిల్ల అర్బన్/ ఫిబ్రవరి 24 (అక్షరం న్యూస్)బీ రాజన్న సిరిసిల్ల జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మార్చి 3 వ తేదీన జిల్లా కేంద్రంలో యాంటీ డ్రగ్స్ అవగాహన 5కె రన్ పోస్టర్లను సిరిసిల్ల డిఎస్పీ భీంశర్మ ఆవిష్కరించారు. జిల్లాలో మాధకద్రవ్యాల నిర్మూలన లక్ష్యంగా జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఆధ్వర్యంలో జిల్లాలో మార్చ్ 3 వ తేదీన 5కే రన్ నిర్వహించడం జరుగుతుందని ఈ 5కే రన్ లో పెద్ద సంఖ్యలో ప్రజలు, యువతి, యువకులు, విద్యార్థులు, ఉద్యోగస్తులు, ప్రజాప్రతినిధులు, పాత్రికేయ మిత్రులు పాల్గొని 5కె రన్ ను విజయవంతం చేయాలని డిఎస్పీ భీమ్ శర్మ కోరారు. శనివారం రోజున సిరిసిల్ల డిఎస్పీ కార్యాలయంలో యాంటీ డ్రగ్స్ అవగాహన 5కే రన్ పోస్టర్లను పోలీస్ అధికారులతో కలిసి జిల్లా పోలీస్ కార్యాలయంలో డి.ఎస్.పి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ యువత మంచి భవిష్యతుకై గంజాయి, మతుపదార్థాల నిర్మూలనలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని మార్చ్ 3 వ తేదీన జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఆధ్వర్యంలో నిర్వహించే మతుపదార్థాల అవగాహన 5కె రన్ లో జిల్లా ప్రజలు, యువతి,యువకులు, ఉద్యోగస్తులు, ప్రజాప్రతినిధులు,పాత్రికేయ మిత్రులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయగలరని,5కె రన్ లో పాల్గొన మొదట 13 మందికి సైకిల్ బహుమతిగా ఇవ్వడం జరుగుతుందన్నారు. జిల్లాలో మాధకద్రవ్యాలు, గంజాయ నిర్మూలనకు పోలీస్ వారు తీసుకుంటున్న చర్యల్లో ప్రతి ఒక్కరు భాగస్వామ్యమై గంజాయ రహిత జిల్లాగా మార్చడానికి కృషి చేయాలన్నారు.5%ని% రన్ అనంతరం ఎల్ఈడి స్క్రీన్ పై మాధకద్రవ్యాల వలన కలుగు అనార్థాలు,మాధకద్రవ్యాలకు అలవాటు పడిన వ్యక్తి యెక్క మానసిక స్థితి,మానవ జీవితం పై చూపే ప్రభావం,మాధకద్రవ్యాలకు అలవాటు పడిన వ్యక్తి యెక్క నాడి వ్యవస్థ పని తీరు పై అవగాహన ఉంటూదని అన్నారు. ఈ కార్యక్రమం లో టౌన్ సిఐ రఘుపతి,రూరల్ సిఐ సదన్ కుమార్, ఎస్ఐ శేఖర్ రెడ్డి పాల్గొన్నారు.

## ఘనంగా జరిగిన మెజీషియన్స్ డే వేడుకలు

- **ఆకట్టుకున్న ఇంద్రజాల ప్రదర్శనలు.**
- **పలువురికి సత్కారం.**

గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/ఫిబ్రవరి 24/అక్షరం న్యూస్:

ప్రపంచ ప్రఖ్యాత భారతీయ ఇంద్రజాలికులు,పద్మశ్రీ పిసి సర్కార్(సీనియర్) జయంతిని పురస్కరించుకుని ఉమ్మడి కరీంనగర్ జిల్లా మెజీషియన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో, పెద్దపల్లి రిక్రియేషన్ క్లబ్ సౌజన్యంతో జిల్లా కేంద్రంలోని అమర్ చంద్ కళ్యాణ మండపంలో శుక్రవారం రాత్రి నిర్వహించిన 'ఇంద్రజాలికుల దినోత్సవ వేడుకలు' ఘనంగా జరిగాయి. కార్యక్రమంలో ముందుగా పీసీ సర్కార్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. హైదరాబాద్, కరీంనగర్, గోదావరిఖని, బెల్లంపల్లి, జగిత్యాల, వేములవాడ, రాయికల్, పోతన కాలనీ, గంగాధర, వరంగల్, జనగామ నుండి సుమారు 25 మంది మెజీషియన్లు ఈ కార్యక్రమానికి హాజరుకాగా, కరీంనగర్ కు చెందిన మర్రిపెల్లి శ్రీజ, ముల్కల కాంతయ్యను 'ఇంద్రజాల ప్రజ్ఞా పురస్కార్' తో సత్కరించి, మెజీషియన్లను సన్మానించి, జ్ఞాపికలను అందించారు. అనంతరం జరిగిన ఇంద్రజాలికుల ప్రదర్శనలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఇంకా ఈ



కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి కొట్టె సదానందం, ప్రచార కార్యదర్శి దేవసాని ధర్మయ్య, నిర్వాహకులు గడ్డాల శ్రీనివాస్, అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు మల్లేశం, యతిరాజ్, ఇంద్రజాలికులు మేజిక్ రాజా, బండి శంకర్, వంశీ, జక్కని రాజు, మేజిక్ హరి, నరేన్, దీకొండ సత్యం, అలాడిన్, కెఎన్ చారి, నవ్య తేజ, రిషీంద్ర, ఆనంద్, జెకె, ఎవాంజలిన్, అర్జున్, కత్తుల కిషన్ తదితరులు పాల్గొన్నారు.

## వనదేవతలను దర్శించుకున్న నియోజకవర్గ కన్వీనర్ తక్కలపల్లి



వరంగల్ జిల్లా/ ఖానాపురం మండలం/ ఫిబ్రవరి 24 అక్షరం న్యూస్/ నర్సంపేట నియోజకవర్గ కాంగ్రెస్ కన్వీనర్ కానాపురం మాజీ ఎంపీపీ తక్కలపల్లి రవీందర్రావు

వన దేవతలు,మహిమగల తల్లులు మేడారం శ్రీ సమ్మక్క -సారలమ్మ తల్లులని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీ మేడారం సమ్మక్క-సారలమ్మ అమ్మవార్లని దర్శించుకుని మొక్కులు చెల్లించి గద్దేల వద్ద కుటుంబ సభ్యులతో ప్రత్యేక పూజలు నిర్వహించిన తక్కల్లపల్లి రవీందర్ రావు మాట్లాడుతూ సమ్మక్క సారలమ్మ తల్లుల దీవెనలతో ప్రజా ప్రభుత్వం ఏర్పడింది అని అన్నారు అదేవిధంగా ఆ తల్లుల దీవెనలు ప్రజలందరిపై ఉండి సుఖ సంతోషాలతో ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు గంధం నరేందర్ ఖానాపూర్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ గట్టి సారంగపని నర్సంపేట్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బొబ్బల రమణారెడ్డి అయోధ్య నగర్ గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి పెండ్లి రాజు తదితరులు పాల్గొనడం జరిగింది

## మద్యపానం మాదకద్రవ్యాల మీద అవగాహన సదస్సు




ఓదెల/పెద్దపల్లి ఫిబ్రవరి 24(అక్షరం న్యూస్) శనివారం ఓదెల మండలంలోని కనగర్తి గ్రామంలో శ్రీ వాణి పీజీ అండ్ డిగ్రీ కాలేజి ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ముఖ్య అతిథులుగా పోత్కపల్లి ఎస్సై అశోక్ రెడ్డి పాల్గొన్నారు ఈ సందర్భంగా మాట్లాడుతూ

పిల్లలకు, వాలంటర్లకి దిశా నిర్దేశం చేశారు జాతీయ సేవా పథకం ఐదో రోజుల్లో భాగంగా హౌస్ హెూల్డ్ సర్వే నిర్వహించడంతోపాటు పిల్లలతో మధ్యాహ్నం వేళ మద్యపానం గంజాయి డ్రగ్స్ నిషేధిత కార్యక్రమం చేపట్టడంతో పాటు శ్రీరామచంద్ర మిషన్ అల్లంకి రాజేందర్ ఆధ్వర్యంలో హార్ట్ ఫుల్ నెస్ ధ్యాన కేంద్రాన్ని నిర్వహించడం జరిగింది.. అంతేగాక అంబేద్కర్ కూడలిలో విద్యార్థులతో డ్రగ్స్ నిషేధం పైన అవగాహన ర్యాలీతో పాటుగా మానవహారం చేపట్టారు దీనిలో పాఠశాల విద్యార్థులు వాలంటరీలు శ్రీవాణి డిగ్రీ %డ%పి జి కళాశాల ప్రిన్సిపాల్ బండారి కమలాకర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెడ్మాస్టర్ ఎర్ర రమేష్ పోత్కపల్లి ఎస్సై అశోక్ రెడ్డి. ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ శ్రావణ్ ఇంచార్జ్ అంబాల కుమార్ విద్యార్థిని విద్యార్థులు అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## జిల్లా కాంగ్రెస్ నాయకులు జక్కంపూడి క్రిష్ణమూర్తిని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే సండ్ర, ఎమ్మెల్సీ తాతా మధు



ఖమ్మం/ తల్లాడ ఫిబ్రవరి 24 (అక్షరంన్యూస్)

తల్లాడ మండలం బిల్లుపాడు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు జక్కంపూడి క్రిష్ణమూర్తి ఇటీవల గత కొంతకాలంగా అనారోగ్యం తో బాధపడుతూ హాస్పటల్ నుంచి ఇంటికి వచ్చిన విషయం తెలుసుకున్న సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య. బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్సీ తాత మధు వారు శనివారం బిల్లుపాడు వెళ్లి క్రిష్ణ మూర్తి ని పరామర్శించి, ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకొని త్వరగా కోలుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు,బి. ఆర్. యస్ పార్టీ మండల అధ్యక్షులు రెడ్డం. వీరమోహన్ రెడ్డి, బి ఆర్ యస్ మండల ప్రధాన కార్యదర్శి దుగ్గిదేవర వెంకటలాల్, మాజీ సర్పంచ్ శీలం. కోట రెడ్డి, జోనల్ చైర్మన్ కేతినేని చలపతి రావు, మాజీ సర్పంచ్ మువ్వ మురళి తదితరులు పాల్గొన్నారు.



## అంజనాపురం ఫీడర్‌లో నేడు విద్యుత్ నిలిపివేత..

**తల్లాడ విద్యుత్ శాఖ ఏఈ రాజేష్**

ఖమ్మం/తల్లాడ ఫిబ్రవరి 24 (అక్షరంన్యూస్)



తల్లాడ మండల పరిధిలోని అంజనాపురం ఫీడర్ లో ఈనెల 25వ తేదీన విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు తల్లాడ మండల విద్యుత్ శాఖ అధికారి రాజేష్ శనివారం విలేకరులకు తెలిపారు. విద్యుత్ మరమ్మతుల దృష్ట్యా ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటలవరకు విద్యుత్ సరఫరా నిలిపి వేస్తామని వెల్లడించారు. కావున ఫీడర్ పరిధిలోని అంజనాపురం, తెలగవరం, రామచంద్రపురం, బిల్లుపాడు, కొత్త వెంకటగిరి, గాంధీనగర్ తండా, జగన్నాధపురం గ్రామల ప్రజలు సహకరించాలని ఆయన కోరారు.

## నేడు శ్రీవెంకటేశ్వర స్వామి రథోత్సవం

వెల్గటూర్ /జగిత్యాల/అక్షరం న్యూస్:

మండలంలోని స్తంభంపెల్లిలో సహజసిద్ధంగా నడి కొండపై వెలసిన స్వయంభూ శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ బ్రహ్మోత్సవాలు జాతర ఘనంగా కొనసాగుతున్నాయి. నేడు స్వామి వార్ల రథోత్సవం సందర్భంగా అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆలయ జాతర ఉత్సవ కమిటీ చైర్మన్ పాకల్ల నరేష్, ప్రధాన అర్చకులు పవన్ కుమార్ స్వామి తెలిపారు. ఈ జాతర ఉత్సవల్లో ముఖ్య ఘట్టం రథోత్సవం సందర్భంగా సుదూర ప్రాంతాల నుంచే కాకుండా చుట్టుపక్కల గ్రామాల నుంచి పెద్దయెత్తున భక్తులు రానున్న నేపథ్యంలో అన్ని ఏర్పాట్లు చేశారు. శనివారం పౌర్ణమి సందర్భంగా అలివేలు మంగ సహిత శ్రీ వెంకటేశ్వర స్వామి వార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు ఆలయ అర్చకులు.అటు ఆలయ ప్రాంగణంలో భక్తుల సౌకర్యం కోసం ఇరువైపులా మెట్లు, క్యూలైన్ల ఏర్పాట్లు పూర్తి చేశారు. తాగునీరు, విద్యుత్ సౌకర్యాలు కల్పించారు.



## ఓగులాపూర్ సమ్మక్క సారక్క జాతరలో పాల్గొన్న మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళ



రాజన్న సిరిసిల్ల/ సిరిసిల్ల అర్బన్/ ఫిబ్రవరి 24 (అక్షరం న్యూస్): రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్ళపల్లి మండలం ఓబులాపూర్ లో నిర్వహించిన శ్రీ సమ్మక్క- సారలమ్మ జాతరలో సిరిసిల్ల పురపాలక సంఘం అధ్యక్షురాలు జిందం కళా చక్రపాణి దంపతులు పాల్గొని ప్రత్యేక పూజాలు నిర్వహించారు. వీరి వెంట కౌన్సిలర్ సభ్యులు అన్నారం శ్రీనివాస్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు అడ్డగట్ల మురళి, చెన్నయ్య, కొత్త సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## పొంగులేటి ప్రసాద్ రెడ్డి పర్యటన షురూ..

**పలు శుభకార్యాలకు హాజరవుతూ..ముందుకు**





ఖమ్మం/ తల్లాడ ఫిబ్రవరి 24 (అక్షరంన్యూస్)

నేలకొండపల్లి: కాంగ్రెస్ జిల్లా నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి పాలేరు నియోజకవర్గ పర్యటన శనివారం ప్రారంభమైంది. హైదరాబాద్ నుంచి బయల్దేరి ఉదయం 9:30 గంటలకు సూర్యాపేట జిల్లా కోదాడ చేరుకున్నారు. ప్రసాద్ రెడ్డి, శ్రీలక్ష్మి దంపతులకు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. అక్కడినుంచి సమీపంలోని తమ్మర శ్రీ సీతారామ ఫంక్షన్ హాల్ లో నాచేపల్లి కి చెందిన రాయల రమేష్ కుమార్తె వివాహ వేడుకకు హాజరై వధూవరులు రాయల లావణ్య సాయికృష్ణ లను ఆశీర్వదించారు. అక్కడి నుంచి పైనంపల్లి గ్రామానికి వెళ్లి గ్రామ పంచాయతీ గుమస్తా దండారపు సైదులు కుమారుడు ఉపేందర్ వివాహం ఇటీవల జరగ్గా..కొత్త జంటను ఆశీర్వదించారు. గువ్వలగుడెం లో వేముల వెంకట నర్సయ్య కుమారుడు ప్రుద్వీకృష్ణ వివాహం సందర్భంగా..ప్రసాద్ రెడ్డి, శ్రీ లక్ష్మి వారి నివాసానికి వెళ్లి ఆశీర్వదించారు. శ్రీ షిరిడీ, సత్య సాయి మందిర రజత వార్షికోత్సవానికి హాజరు..కాంగ్రెస్ జిల్లా నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి, శ్రీ లక్ష్మీ దంపతులు నేలకొండపల్లిలోని శ్రీ షిరిడీ, శ్రీ సత్య సాయి రజత వార్షికోత్సవ ఉత్సవానికి హాజరై ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వజ్జా రమ్య, ఎం పీ టీ సీ దోసపాటి కల్పన, రేగురి వాసవి, నాయకులు నెల్లూరి భద్రయ్య, కొడాలి గోవిందరావు శాఖమూరి రమేష్ ,వెన్నపూసల సీతారాములు, మామిడి వెంకన్న, కొప్పుల హనుమంతరావు, వంగవీటి నాగేశ్వరరావు, బచ్చలికూర నాగరాజు, ఎంపీటీసీలు తేజావత్ కోటేశ్వరరావు బొద్దు బొందయ్య మరికంట రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## నీలాద్రి ఆలయ డైరెక్టర్‌గా దగ్గుల నాగిరెడ్డి నియామకం..?



- **నేడో, రేపో ఎమ్మెల్యే నుండి అధికారికంగా ఉత్తర్వులు రాక..**
- **శివభక్తుడిని వరించిన డైరెక్టర్ పదవి**

ఖమ్మం/ తల్లాడ ఫిబ్రవరి 24 (అక్షరంన్యూస్)

నీలాద్రి దేవస్థానం ఆలయ కమిటీ డైరెక్టర్ గా తల్లాడ పట్టణానికి చెందిన కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు దగ్గుల నాగిరెడ్డిని నియమించినట్లు సమాచారం. ఈ మేరకు సత్తుపల్లి శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ నేడో, రేపో అధికారికంగా నియామకపు ఉత్తర్వులు విడుదల చేయనున్నారు. దగ్గుల నాగిరెడ్డి తొలి నుండి కాంగ్రెస్ పార్టీ విజయం కోసం అహర్నిశలు శ్రమించారు. అసెంబ్లీ ఎన్నికల్లో తల్లాడలో ప్రచారంలో భాగంగా తన సొంతంగా ఆర్థికంగా అండగా ఉండి విస్తృతంగా ప్రచారం చేశారు. అంతేకాకుండా ఎమ్మెల్యే గెలుపులో తల్లాడ మండలం నుండి కీలక భూమిక పోషించారు. నిత్యం భక్తిపరుడుగా ఉండే నాగిరెడ్డి రాజకీయాల్లో కూడా తనదైన శైలిలో ఎమ్మెల్యే మట్టా గెలుపు కోసం పనిచేశారు. దీన్ని గుర్తించిన ఎమ్మెల్యే ఆయనను నీలాద్రి ఆలయ కమిటీ డైరెక్టర్ గా నియమించినట్లు విశ్వసనీయ సమాచారం. రేపో, మాపో అధికారికంగా ఉత్తర్వులు వెలువడనున్నానుయి. శివ భక్తుడికి ఈ పదవి రావడంతో అరుదైన గౌరవం దక్కనుంది.

# న్యాయ వ్యవస్థ పై సన్నగిల్లుతున్న విశ్వాసం..

- **కుప్పకూలుతున్న ప్రజాస్వామిక వ్యవస్థలు..**
- **ఆలస్యమవుతున్న తీర్పులు కొత్త న్యాయస్థానాల ఏర్పాటు..**
- **అవినీతి లేని సమాజం కోసం ప్రయత్నించండి..**
- **న్యాయం పేదల పక్షాన నిలవాలి..**
- **ఐఏఎల్ మహాసభలో జస్టిస్‌చంద్రకుమార్**




ఖమ్మం/ తల్లాడ ఫిబ్రవరి 24 (అక్షరంన్యూస్)

ఖమ్మం : పాలక వర్గాల, రాజకీయ నేతల జోక్యంతో న్యాయ వ్యవస్థపై ప్రజలకు విశ్వాసం సన్నగిల్లుతుందని రిటైర్డ్ హైకోర్టు న్యాయ మూర్తి జస్టిస్ చంద్రకుమార్ పేర్కొన్నారు. న్యాయ వ్యవస్థ సమర్థవంతంగా, నిజాయితీగా పనిచేసినప్పుడే ప్రజాస్వామ్యం పరిడవిల్లుతుందని లేదంటే ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడుతుందని ఆయన హెచ్చరిస్తూ ఛండీఘడ్ కార్పోరేషన్ ఎన్నికల ఫలితాలు సుప్రీం తీర్పును ఉదహరించారు. ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్స్ (ఐఏఎల్) ఉమ్మడి ఖమ్మంజిల్లా -తొమ్మిదవ మహాసభ శనివారం మేకల భాస్కర్రావు ప్రాంగణం (డిపిఆర్సి) లో జరిగింది. పెమ్మసాని పట్టాభి, ఉదయ్ భాస్కర్ -అధ్యక్ష వర్గంగా వ్యవహరించిన ఈ మహాసభలో జస్టిస్ చంద్రకుమార్ మాట్లాడుతూ ఏళ్ల తరబడి న్యాయస్థానాల్లో కేసులు పెండింగ్లో ఉండటం శ్రేయస్కారం కాదని త్వరితగతిన తీర్పులు రావడం ద్వారా న్యాయస్థానాన్ని ఆశ్రయించే వారికి మేలు జరుగుతుందన్నారు. దాదాపు 50 శాతం కేసులు అనవసరమైనవిగా ఉంటున్నాయని ఇది బాధాకరమన్నారు. ప్రభుత్వాలు -అనవసర వ్యాజ్యాలకు పోయి సమయం, ప్రజా ధనం వృథా చేస్తున్నాయన్నారు. పదవీ విరమణ చేసిన ఉద్యోగి రూ. 20 వేల -ఆర్థిక లావాదేవీలపై న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తే రూ. 10 లక్షలు ప్రభుత్వం ఖర్చు పెడుతుందని కానీ ట్రిబ్యూనల్స్ తీర్పును -అంగీకరించడం లేదని ఇటువంటి ఉదహరణలు అనేకం ఉన్నాయన్నారు. దేశ వ్యాప్తంగా న్యాయ వ్యవస్థను బలహీనపరిచే ప్రయత్నం సాగుతుందని న్యాయ వ్యవస్థకు సంబంధించిన అనేక చట్టాలను చర్చ లేకుండానే ఆమోదిస్తున్నారని న్యాయ మూర్తుల ఎంపికకు సంబంధించి ఇటీవల కేంద్ర ప్రభుత్వం తెచ్చిన చట్టం అటువంటిదేనని, న్యాయ ప్రమేయం లేకుండా ప్రధాని మంత్రి -వర్గ సభ్యుడు, విపక్ష నేతతో కూడిన న్యాయమూర్తులను ఎంపిక చేయడం సమాంజసం కాదన్నారు. దేశంలో పెరిగిన జనాభాకు -అనుగుణంగా న్యాయస్థానాలు, సిబ్బంది పెరగాల్సిన అవసరం ఎంతైనా ఉందని చంద్రకుమార్ సూచించారు. కేంద్ర బడ్జెట్లో న్యాయశాఖకు కేటాయింపులు రోజు రోజుకు తగ్గిపోతున్నాయని తెలిపారు. పదవీ విరమణ చేసిన వెంటనే రాజ్యసభ సభ్యులుగా, గవర్నర్లుగా నియమించబడటం ద్వారా తీర్పులలో అనుమానానికి తావిచ్చినట్లవుతుందన్నారు. న్యాయవాదులు బాధితుల పక్కన -నిలవాలన్న చంద్రకుమార్, నిజాయితీ, నిబద్ధత న్యాయవాద వృత్తికి ప్రధానమైనవన్నారు. సంపన్న వర్గాలు బ్యాంకులను లూటీ చేసి విదేశాలకు పారిపోతున్న పట్టించుకోని పాలకులు రైతు తీసుకున్న అప్పు చెల్లించకపోతే ఇల్లు, పొలం జప్తు చేస్తున్నారని ఇది -వేల కోట్ల అప్పు తీసుకున్న వారికి ఎందుకు వర్తింపజేయడం లేదని ప్రశ్నించారు. వేమన పద్యాన్ని ఉదహరించిన చంద్రకుమార్ -ఉన్నత స్థానాల్లో ఉన్న వారు కాసులకో, రాజకీయ ఒత్తిళ్లకో గురికావడం వల్లనే ఈ పరిస్థితి చోటు చేసుకుంటుందన్నారు. పాలక -వర్గాలు సక్రమంగా పనిచేయాలంటే ఎన్నికల్లో ప్రలోభాలను నిలువరించాలి. అందుకు నిజాయితీ గల ఎన్నికల కమిషన్ ఉండాలన్నారు. చట్టాల మార్పు సామాన్యులకే సానుకూలత ఇవ్వాలి కానీ మారుతున్న చట్టాలు గుదిబండలుగా -మారుతున్నాయన్నారు. రూ.14 లక్షల కోట్లు ఎగవేత దారులకు లేని చట్టం లక్ష అప్పు తీసుకున్న రైతుకు వర్తింపజేయడం ఎంత వరకు సమాంజనం అన్న ప్రశ్నకు ఊతం కావాలి. న్యాయవాద సంఘాలు, ముఖ్యంగా ఐఏఎల్ లాంటి సంస్థలు మరింత ొబాధ్యతాయుతంగా వ్యవహరించాలని చంద్రకుమార్ సూచించారు. జూనియర్ న్యాయవాదులు జాలి, దయ, కరుణ, పేదల పట్ల ఆపేక్ష, పట్టుదల, తపనతో పనిచేయాలని వాదనలు వినాలని, మనసుతో చదవాలని, సీనియర్లను, న్యాయమూర్తులను -గౌరవించాలన్నారు. కొత్తగూడెం డిస్ట్రిక్ సెషన్స్ జడ్జి పాటిల్ వసంత్, న్యాయవాదులు, న్యాయ వ్యవస్థ వృత్తి సమస్యలపై -మాట్లాడారు. జూనియర్ న్యాయవాదు లకు సూచనలు అందజేశారు. మహాసభకు ముందు ఐఏఎల్ పతాకాన్ని రాష్ట్ర అధ్యక్షులు పోట్ల మాధవరావు ఆవిష్కరించగా మేకల భాస్కర్ చిత్ర పటానికి బొమ్మగాని ప్రభాకర్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఐఏఎల్ జిల్లా కన్వీనర్ ఓరుగంటి శేషగిరి ఆహ్వానితులను వేదికపైకి ఆహ్వానించగా ఈ మహాసభలలో దుస్సా జనార్ధన్, శ్రీనివాస్,మాధవ రావు, అమర్చంద్, లతీఫ్, శివరామకృష్ణ, నవీన్, రామాంజనేయులు, కొల్లికొండ శరత్బాబు, రంజిత్ కుమార్,వెంకటగుప్తా, కాటమనేని రమేష్, రమేష్ కుమార్ మక్కడ్, మలీదు నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

### ఖమ్మంజిల్లా ట్రాన్స్పోర్ట్ ఆఫీస్‌ను సస్పెండ్ చేయాలని

# డిటిఓ ఆఫీస్ ఎదుట ధర్నా...




ఖమ్మం/తల్లాడ ఫిబ్రవరి 24 (అక్షరంన్యూస్)

జిల్లాలో పిటనెస్ లేని స్కూల్ బస్సుల వలన ఏదైనా అనుకోని ప్రమాదం జరిగితే జిల్లా రవాణా అధికారులు బాధ్యత వహిస్తారా లేక ప్రైవేట్ స్కూల్ యాజమాన్యం బాధ్యత వహిస్తుందా అని పి.డి. యస్. యూ పి. వై. యల్ ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శులు వెంకటేష్,రాకేష్ లు డి. టి. ఓ అఫ్రీన్ సిద్ధికి అధికారి పై ఆవేదన వ్యక్తం చేశారు. ఖమ్మం నగరంలోని బైపాస్ రోడ్డు పై జరిగిన కాకతీయ స్కూల్ బస్సు ఆక్సిడెంట్ ఘటన పై పి.డి. యస్. యూ పి. వై. యల్ జిల్లా నాయకులు వినతి పత్రం ఇవ్వడానికి వెళ్ళగా వినతిపత్రం తీసుకోవడానికి డి. టి. ఓ అఫ్రీన్ సిద్ధికి ఛాంబర్ లోకి అనుమతించకపోవడంతో పాటు వినతిపత్రం తీసుకోపోవడాన్ని నిరసిస్తూ పి.డి. యస్. యూ పి. వై. యల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో అదే డి. టి. ఓ అఫ్రీన్ సిద్ధికి ఆఫీస్ ఛాంబర్ నందు ధర్నా చేయడంతో ప్రైవేట్ స్కూల్ ఫిట్నెస్ లేని బస్సుల నడుపుతున్నా స్కూల్ యాజమాన్యం పై డి. టి. ఓ అధికారిని అఫ్రీన్ సిద్ధికి ఆఫీసర్ చర్యలు తీసుకోపోవడం వెనుక ఉన్న ఆంతర్యం ఏమిటి? ?అని జిల్లా కలెక్టర్, ఖమ్మం నియోజకవర్గ మినిస్టర్స్ అయినా స్పందించి వారిని సస్పెండ్ చేయాలనీ ప్రభుత్వన్ని డీమాండ్ చేశారు. ఈ సందర్భంగా పి.డి. యస్. యూ పి. వై. యల్ వెంకటేష్, రాకేష్ లు మాట్లాడుతూ ప్రతి ఏటా మే 15లోగా స్కూల్ బస్సులకు ఫిట్ నెస్ చేయించాల్సినా స్కూల్స్ యాజమాన్యం గడువు దాటి నెల గడుస్తున్నా ఇప్పటికీ పూర్తిస్థాయిలో బస్సులకు సామర్థ్య పిట్ నెస్ పరీక్షలు చేయించిని పరిస్థితి నేడు జిల్లా కనిపిస్తుందన్నారు. స్కూల్ బస్ లలో ఫైర్ సేఫ్టీ, ఫస్ట్ ఎయిడ్ కిట్స్, మిడిల్ రాడ్స్ లే కుండానే పాత బస్ లకు కొత్త రంగులు అద్ది ఫిట్నెస్ తేవడం కోసం విద్యాసంస్థల యాజమాన్యం విద్యార్థి, తల్లితండ్రులను, అధికారులను మభ్యపెడుతున్నా కూడా అధికారులు చర్యలు తీస్కోపావడం వెనుక ఉన్న ఆంతర్యం ఏమైటి అని జిల్లా అధికారులను వారు సూటిగా ప్రశ్నించారు. జిల్లా లో ఫిట్ నెస్ లేని బస్సుల్లో రోజూ వందల మంది విద్యార్థులను తరలిస్తు విద్యార్థుల జీవితలతో చెలగాటం ఆడుతున్నారన్నారు.

జిల్లాలో పిటనెస్ లేని స్కూల్ బస్సుల వలన ఏదైనా అనుకోని ప్రమాదం జరిగితే జిల్లా రవాణా అధికారులు బాధ్యత వహిస్తారా లేక ప్రైవేట్ స్కూల్ యాజమాన్యం బాధ్యత వహిస్తుందా అని వారు డి. టి. ఓ అధికారి పై వారు మండిపడ్డారు. పి.డి. యస్. యూ పి. వై. యల్ ఛాంబర్ లో చేస్తున్న ధర్నాకి 4గంటల తరువాత స్పందించినా డి టి ఓ అధికారి ఫిట్నెస్ లేని పర్మిషన్ లేని బస్సు ల పై చర్యలు తీసుకుంటాం అని హామీ ఇవ్వడం తో పి.డి. యస్. యూ పి. వై. యల్ జిల్లా నాయకులు ధర్నా ను ముగించారన్నారు.ఇప్పటి కైనా అర్. టి. ఓ జిల్లాఅధికారులు స్పందించి ఫిట్నెస్ లేని, అర్ టి ఓ రూల్స్ పాటించని ప్రైవేట్ స్కూల్ బస్సు లు సిజ్ చేయాలని లేకపోతే జిల్లా అధికారులు పై కూడా ఉద్యమం చేస్తాం అన్నారు. ఈ కార్యక్రమం లో పి.డి. యస్. యూ పి. వై. యల్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు తిప్పరపు. లక్ష్మణ్, తు ప్రేమ్ సింగ్, జిల్లా నాయకులు కరుణ్, శ్రీకాంత్, సందీప్,ప్రసాద్, ప్రవీణ్వ, అనిల్, లాల్ పాషా పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీ బావి నీళ్లు మధ్యలోనే అడ్డగింత..!



- **ఓ వ్యక్తి పంట పొలానికి మళ్లింపు**
- **చూసి చూడనట్లు వ్యవహరిస్తున్న పంచాయతీ అధికారులు**

హనుమకొండ/భీమదేవరపల్లి/ఫిబ్రవరి 24(అక్షరం న్యూస్):

గ్రామ పంచాయతీకి చెందిన బావి నుండి గ్రామానికి రావలసిన మంచినీళ్లు మధ్యలోనే అడ్డగించి తన పంట పొలానికి మళ్ళించుకున్నాడు ఓ మాజీ ప్రజా ప్రతినిధి. హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముస్తఫాపూర్ గ్రామ పంచాయతీ బావి నుంచి వచ్చే పైపులైన్ అదే గ్రామానికి చెందిన ఓ వ్యక్తి తన పంట పొలానికి మళ్లించుకున్నాడు. దీంతో గ్రామానికి వెళ్లవలసిన మంచినీళ్లు మధ్యలోనే ఆగిపోవడంతో గ్రామస్తులు నీటి అవస్థలు ఎదుర్కోవాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. గత కొన్ని రోజులుగా ఈ తతంగమంతా నడుస్తున్న పంచాయతీ అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. ఓ మాజీ ప్రజా ప్రతినిధి స్థాయిలో ఉండటం వల్లే తన పంట పొలానికి మళ్ళించుకున్న పైపులైన్ ను అధికారులు సీజ్ చేయటం లేదనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. పంచాయతీ అధికారుల అండదండలతోనే గ్రామపంచాయతీ పైప్ లైన్ ను తన పొలానికి మళ్లించుకున్నాడని ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీనిపై గ్రామపంచాయతీ అధికారులకు ఫిర్యాదులు అందిన పట్టించుకోవడంలేదని గ్రామస్తులు వాపోతున్నారు. ఈ మేరకు పంచాయతీ అధికారులను వివరణ కోరగా తమ దృష్టికి రాలేదని, వెంటనే చర్యలు తీసుకుంటామని అన్నారు.

# ఖనిలో ఘనంగా విజయ సంకల్పయాత్ర...





- **మరొకసారి నరేంద్ర మోడీ నాయకత్వాన్ని బలపరచండి.**
- **కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణారెడ్డి పిలుపు.**

గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/ఫిబ్రవరి 24/అక్షరం న్యూస్:

భారతీయ జనతా పార్టీ చేపట్టిన విజయ సంకల్ప యాత్ర శనివారం గోదావరిఖనికి చేరగా బిజెపి శ్రేణులు ముఖ్య నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. గోదావరిఖని చేరిన విజయ సంకల్ప యాత్ర కు రామగుండం నియోజకవర్గ బిజెపి ఇంచార్జ్ కందుల సంధ్యారాణి ఘనంగా స్వాగతం పలికారు. ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళు లర్పించారు.అనంతరం మున్సిపల్ కార్యాలయం నుండి గోదావరిఖని చౌరస్తా వరకు భాజపా కార్యకర్తలు నాయకులు భారీ ఎత్తున బైక్ ర్యాలీ నిర్వహించారు. చౌరస్తాలో ఏర్పాటుచేసిన బహిరంగ సభలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కాలేశ్వరం పేరు చెప్పి లక్షన్నర కోట్ల మింగితే కాంగ్రెస్ గెలిచిన మూడు నెలల నుండి వాడు దొంగ వీడు దొంగ అనుకుంటూ డబ్బులు సంపాదించుకుందాం అనే యావ తప్ప ప్రజలకు చేస్తున్నది ఏం లేదని అన్నారు.

అన్ని ఫ్రీ ఫ్రీ ఫ్రీ అని మూడు నెలలు అయినా ఒక బస్సు ఫ్రీ తప్ప ఏది ఇవ్వలేదని ఇప్పుడేమో 17 ఎంపీ సీట్లు గెలిస్తే కానీ ఫ్రీ ఇవ్వమని బ్లాక్ మెయిల్ చేస్తున్నారని ఎంపీ ఎన్నికల్లో ఓటుతో కర్రు కాల్చి వాత పెడితే కానీ కాంగ్రెస్ ప్రభుత్వం పని చేసేలా లేదని అన్నారు.అదే నరేంద్ర మోడీ మాట ఇస్తే ఆ మాట కోసం ఎంతకైనా పని చేస్తాడని దేశం కోసం పనిచేసే నాయకుడు కావాలా దేశాన్ని దివాలా తీసే నాయకులు కావాలా అని నిర్ణయించుకోవాలన్నారు. ఒక నాయకుడు గెలిచాక గెలిచిన తీరు కార్యకర్తల కష్టం మర్చిపోతే ఆ నాయకుడు ఇంకొకసారి గెలవడు అని మోడీ కింది స్థాయి నుంచి వచ్చిన నాయకుడు కాబట్టి ప్రజలకు ఏం చేయాలో తెలుసన్నారు.ఎంపీ ఎన్నికల్లో మోడీకి పెద్ద ఎత్తున అండగా నిలబడదాం దేశాన్ని మరింత అభివృద్ధి వైపు పయనించేలా చేద్దామని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు. సమావేశంలో కందుల సంధ్యారాణి మాట్లాడుతూ అంబాని కి అయినా సామాన్యునికి అయినా ఓటు విలువ ఒకటే అని అన్నారు.కాంగ్రెస్ కి ఓటు వేసి 3 నెలల్లోనే ఎప్పుడు పడని కష్టాలు చూస్తున్నాము అని, మళ్లీ ఆ విలువైన ఓటుని గోదావరి పాలు చేయొద్దని అన్నారు.500 ఏళ్లుగా పోరాడుతున్న సమస్యకు పరిష్కారం ఒక్క బీజేపీ తోనే సాధ్యం అయ్యింది అని అన్నారు.మోడీ ప్రభుత్వం గెలిస్తే ఇంకెన్ని పనులు చేస్తుందో ఆలోచించి ఓటు వేయాలన్నారు.

ఈ కార్యక్రమంలో పెద్దపల్లి పార్లమెంట్ ప్రభారి కొప్పు బాష,పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి,రావుల రామ్ నాథ్,మాజీ ఎమ్మెల్యే బొడిగె శోభక్క ఎస్.కుమార్, సినియర్ నాయకులు బల్మూరి వనిత, మెరుగు హనుమంతు గౌడ్,వడ్డేపల్లి రాంచందర్, రావుల రాజేందర్,క్యాతం వెంకటరమణ,అయోధ్య రవి,తోట కుమారస్వామి,పైతరి రాజు,కోమల మహేష్, మిట్టపల్లి రాజేందర్,మాతంగి రేణుక,వెంకటేశ్వర గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## నేను సైతం ప్రభుత్వానికి ఆర్థిక సాయంగా
## రూ. 20వేల పింఛన్‌ను ప్రకటించిన
# రిటైర్డ్ పోలీస్ కానిస్టేబుల్ గులాం జాఫర్...





**జాఫర్ ను అభినందించి సత్కరించిన ఖమ్మం ప్రెస్ క్లబ్ జర్నలిస్టులు..**

ఖమ్మం /తల్లాడ ఫిబ్రవరి 24 (అక్షరంన్యూస్)

మానవత్వం పరిమళించే మంచి మనసుకు స్వాగతం' అనే నాటి పాటకు సారూప్యమే 78 సంవత్సరాల రిటైర్డ్ ఏఆర్ పోలీస్ కానిస్టేబుల్ గులాం జాఫర్ ప్రభుత్వ ఆర్థిక స్థితిని అర్థం చేసుకొని సంక్షేమ పథకాల అమలులో 'నేను సైతం' అనే దృక్పథంతో తనకు వచ్చే ఫిబ్రవరి నెల పింఛన్ రూ.20వేలను ఖమ్మం కలెక్టర్ ద్వారా ప్రభుత్వానికి ఇవ్వనున్నట్లు విలేకరుల సమావేశంలో తన మానవత్వాన్ని చాటుకున్నారు. ఖమ్మం ప్రెస్ క్లబ్లో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఖమ్మం నగరానికి చెందిన ఏఆర్ రిటైర్డ్ కానిస్టేబుల్ (పిసి 1336) గులాం జాఫర్ పాల్గొని మాట్లాడుతూ.. తాను 1981లో కానిస్టేబుల్ గా పదవీ విరమణ పొందానన్నారు. ఆర్థిక పరిస్థితుల్లో ఉన్న రాష్ట్రానికి ఆర్థిక సహాయం అందించి ప్రజా సంక్షేమ పథకాల అమలుకోసం తన వంతుగా పాటుపడుతున్నానని అన్నారు. అలాగే జిల్లాలో ఆర్థికంగా ఉన్నటువంటి మేధావులు, విద్యావంతులు, డాక్టర్లు, ఆసుపత్రి యాజమాన్యాలు, వ్యాపారులు, రాజకీయ నాయకులు అధిక మొత్తంలో రాష్ట్రానికి ఆర్థిక సాయం అందించి రాష్ట్రంలోనూ, దేశంలోనూ సాయం చేసుటలో ఖమ్మం జిల్లాకు పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు. ఈ విలేకరుల సమావేశంలో సయ్యద్ సలీం పాల్గొన్నారు. రిటైర్డ్ కానిస్టేబుల్ జాఫర్ ను సన్మానించిన ప్రెస్ క్లబ్ జర్నలిస్టులు : 78 ఏండ్ల వయసులో కూడా తనుకు వచ్చే ఫిబ్రవరి నెల పింఛన్ మొత్తాన్ని మానవత్వంతో రాష్ట్ర ప్రభుత్వానికి సాయంగా అందిస్తున్న గులాం జాఫర్ ను ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు, జర్నలిస్టులందరూ శాలువతో సత్కరించి అభినందించారు.

## గోదావరిలో గుర్తుతెలియని మృతదేహం లభ్యం..



భద్రాద్రికొత్తగూడెం,పినపాక, ఫిబ్రవరి 24(అక్షరంన్యూస్): పినపాక మండలంలోని చింతలబయ్యారం గ్రామ సమీపాన గల గోదావరి నదిలో శనివారం రోజున గుర్తుతెలి యని మృతదేహం లభ్యమయింది. మృతుడి వయసు 35 నుండి 40 సంవత్సరాల వయసు ఉంటుంది. నలుపు రంగు వ్యక్తిగా గుర్తించడం జరిగింది. మృతుడు నలుపు రంగు డ్రాయర్ ధరించి ఉన్నాడు. మృతుడు దాదాపు రెండు మూడు రోజుల క్రితం చనిపోయినట్లుగా కనిపిస్తున్నది.కావున మృతుని వివరాలు తెలిసిన వారు ఈ క్రింది నంబర్లు

## బహుజనులను భక్తి పాటలతో ఏకం చేసిన మహోన్నత వ్యక్తి సంత్ రవి గురుదాస్..

- **రవిదాస్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన డాక్టర్ కే.వి కృష్ణారావు..**



ఖమ్మం/ తల్లాడ ఫిబ్రవరి 24 (అక్షరంన్యూస్) బహుజనులను భక్తి పాటలతో ఏకం చేసిన మహోన్నత వ్యక్తి సంత్ రవి గురుదాస్ అని డాక్టర్ కే వి.కృష్ణారావు తెలిపారు. శనివారం ఖమ్మం జిల్లా కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర రజక సంఘం రాష్ట్ర అధ్యక్షులు బాసాటి హన్మంతరావు అధ్వర్యంలో ఏర్పాటు చేసిన భక్తి కవి గురు రవిదాస్ జయంతి కార్యక్రమంలో పాల్గొని చిత్రపటానికి డాక్టర్ సి.రాజ సార్ ,,తెలంగాణ రాష్ట్ర ఉద్యమ ఫోరం చైర్మన్ ఖమ్మం జిల్లా బీసీ జేఏసీ చైర్మన్ డాక్టర్ కె.వి.కృష్ణారావు తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి రాష్ట్ర అధ్యక్షులు గోపి రజకలి,తెలంగాణ రాష్ట్రీయ రజక సంఘం రాష్ట్ర అధ్యక్షులు బాసాటి హన్మంతరావు జనగామ జిల్లా ఉపాధ్యక్షులు అమనగంటి సిద్దేశ్వర్,సతీష్, అశోక్, దనుంజయ్ ,విజయ్ కుమార్, ప్రభాకర్ లు నివాళులర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ కె.వి.కృష్ణారావు మాట్లాడుతూ బహుజన సమాజానికి వారు చేసిన సేవలను స్మరించుకుని మాట్లాడుతూ ఉత్తరప్రదేశ్ రాష్ట్రం వారణాసి లో చెప్పలు కుట్టే నిరుపేద కుటుంబంలో జన్మించారు. ఆధ్యాత్మిక గురువుగా, బహుజనులను తన కవిత్వంతో ఏకం చేసిన గొప్ప సంఘ సంస్కర్తగా, తన కలం నుంచి ఎన్నో కవిత్వాలు జాలువారిన కవిగా అందరికీ సుపరిచితమేనని,భక్తి ఉద్యమానికి చెందిన భారతీయ ఆధ్యాత్మిక కవి-సన్యాసి రవిదాస్ అని కొనియాడారు.

## తల్లాడ వామపక్ష రైతు సంఘం ఆధ్వర్యంలో మోడీ దిష్టిబొమ్మ దగ్ధం చేసి నిరసన వ్యక్తం చేసిన రైతులు...



ఖమ్మం/ తల్లాడ ఫిబ్రవరి 24 (అక్షరంన్యూస్)

తల్లాడ స్థానిక మండల కేంద్రంలో వామపక్ష రైతు సంఘాల ఆధ్వర్యంలో మోడీ దిష్టిబొమ్మ దగ్ధం చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రైతు సంఘం నాయకులు అయినాల రామలింగేశ్వర రావు మాట్లాడుతూ బీహార్లో పంటలకు గిట్టుబాటు ధర కావాలని శాంతియుతంగా నిరసన తెలియజేస్తున్న రైతులపై మోడీ ప్రభుత్వం విచక్షణారహితంగా జరిపిన కాల్పుల్లో శుభకరణ్ అనే యువ రైతు మరణించారు. దేశంలో రైతుల స్థితిగతులను సమీక్షించి వ్యవసాయ శాస్త్రవేత్త స్వామినాథన్ కమిటీ కేంద్ర ప్రభుత్వానికి సిఫార్సులను చేసిందని ఆ సిఫారసులను అమలు చేయాలని రైతు సంఘాలు ఆధ్వర్యంలో ఢిల్లీలో నిరసనలకు తలగ్గిన ప్రభుత్వం మూడు వ్యవసాయ నల్ల చట్టాల రద్దు చేసిందని రద్దు చేసిన నల్ల చట్టాలను దొడ్డి దారిన ప్రజలపై ప్రయత్నం చేస్తుందని దీనికి ఆగ్రహించిన రైతు సంఘాలు దేశవ్యాప్త నిరసనలకు పిలుపునిచ్చాయని ఈ నిరసనలను నిర్దాక్షిణ్యంగా అణచివేసే ప్రయత్నం కేంద్ర ప్రభుత్వం చేస్తుందని కేంద్రంలో ఉన్న నరేంద్ర మోడీ ప్రభుత్వం ఓట్ల కోసం స్వామినాథన్ కి భారతరత్న ఇచ్చి స్వామినాథన్ సిఫారసు చేసిన సూచనలను అమలు చేయకుండా స్వామినాథన్ ని అవమానిస్తున్నారని దేశానికి అన్నం పెట్టే రైతులపై దేశద్రోహం కేసులు మోపుతున్నారని ఇకనైనా ఆ ప్రయత్నం మానుకొని రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని అన్నారు. లేకపోతే రైతాంగ పోరాటాలు ఉధృతం చేస్తామని కార్పొరేట్లకు లాభాలు కల్పించే ఈ ప్రభుత్వాన్ని గద్దతించేవరకు పోరాడుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల కార్యదర్శి నల్లమోతు మోహన్ రావు, షేక్ లాల్ మియా, డి శ్రీనివాసరావు, కొండే వెంకటేశ్వర్లు, రాజారత్నం, పుల్లమ్మ, తమ్మరపు వెంకటేశ్వర్లు, కొమ్మినేని రాంబాబు, చల్ల నాగేశ్వరరావు, రేగళ్ల సత్యం, కొమ్మినేని బాబు, ఎస్.కె జానీ తదితరులు పాల్గొన్నారు.

# జీళ్లచెరువు వేంకటేశుడి సన్నిధిలో ప్రసాద్ రెడ్డి దంపతుల పూజలు..

### 108 జంటల నడుమ వైభవంగా స్వామి వారి కళ్యాణ వేడుక..

ఖమ్మం/ తల్లాడ ఫిబ్రవరి 24 (అక్షరంన్యూస్)

కూసుమంచి: శ్రీవారి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని మండలంలోని జీళ్ల చెరువు వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో శ్రీనివాసుని కళ్యాణ మహోత్సవానికి కాంగ్రెస్ జిల్లా నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి, శ్రీ లక్ష్మీ దంపతులు శనివారం హాజరయ్యారు. చెరువు స్వర్ణ ఆధ్వర్యంలో 108 జంటల నడుమ ..ప్రసాద్ రెడ్డి దంపతులు విశేష పూజలు గావించారు. అనంతరం అన్నదానం నిర్వహించగా.. సందర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జూకూరి గోపాలరావు, బజ్జూరి వెంకటరెడ్డి, నాయకులు జొన్నల గడ్డ రవి, ఎండీ.హాఫీజుద్దీన్, పెండ్ర అంజయ్య, సుధాకర్ రెడ్డి, లింగా రెడ్డి, చాట్ల సత్యనారాయణ, భీష్మాచారి, దేవస్థానం చైర్మన్ వీరబాబు, నారాయణాచార్యులు పాల్గొన్నారు.

### సల్లంగా చూడండి..సమ్మక్క, సారక్కా..

నేలకొండపల్లి మండలంలోని కోరట్ల గూడెంలో వనదేవతలు సమ్మక్క, సారక్కల గద్దెల వద్ద పొంగులేటి ప్రసాద్ రెడ్డి, శ్రీ లక్ష్మీ దంపతులు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అక్కడి గుడిలో కాళీమాతకు కూడా మొక్కుకున్నారు..





## సరిపోదా శనివారం..నాని ఫస్ట్ లుక్




హైదరాబాద్,ఫిబ్రవరి24అక్షరం న్యూస్

నానిహీరోగా నటిస్తున్న చిత్రం 'సరిపోదా శనివారం' వివేక్ ఆత్రేయ దర్శకుడు. డి.వి.వి.ఎంటర్‌టైన్మెంట్స్ పతాకంపై డి.వి.వి. దానయ్య నిర్మిస్తున్నారు. శనివారం నాని పుట్టినరోజు సందర్భంగా ఈ చిత్రం ఫస్ట్ గ్లింప్స్‌ను విడుదల చేశారు. నానికి పుట్టినరోజు శుభాకాంక్షలు చెబుతూ నిర్మాణ సంస్థ సమవర్తి.. సమవర్తి అంటూ ఇందులో నాని సూర్య అనే పాత్రలో నటిస్తున్నాడు. 'కోపాలు రకరకాలు. ఒక్కో మనిషిలో ఒక్కోలా ఉంటుంది. కానీ ఆ కోపాన్ని క్రమబద్ధంగా, ఓ పద్ధతిగా వారంలో ఒక్కరోజు మాత్రమే చూపించే పిచ్చి నా కొడుకుని చూశారా? నేను చూశా... పేరు సూర్య... రోజు శనివారం' అంటే హీరో పాత్రను ప్రతినాయక పాత్ర పోషిస్తున్న ఎస్.జె.సూర్య పరిచయం చేశారు. గ్లింప్స్‌లో హీరో ఇంట్రడక్షన్ ఇచ్చిన తీరు బావుంది. నాని మాస్ లుక్‌లో ఆకట్టుకుంటున్నారు. ప్రియాంక అరుళ్ మోహన కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రానికి జేక్స్ బిజాయ్ సంగీతం అందిస్తున్నారు. చిత్రీకరణ శరవేగంగా జరుగుతోంది.

### ఆపరేషన్ వాలంటైన్ విజయం కోసం

# వరుణ్ ఎదురుచూపు







హైదరాబాద్,ఫిబ్రవరి24అక్షరం న్యూస్

విజయం కోసం పరితపిస్తున్న యువనటుల్లో మెగా కుటుంబం నుండి వచ్చిన వరుణ్ తేజ్ ఒకరు. వరుణ్ కి ఒక మంచి బ్రేక్ వచ్చి చాలా సంవత్సరాలు అయింది. ఐదేళ్ల క్రితం చేసిన 'గద్దలకొండ గణేష్' అనే సినిమా పరవాలేదు బాగానే ఆడింది అని అన్నారు, అంతే ఆ తరువాత వరుణ్ కొన్ని సినిమాలు చేసినా విజయం మాత్రం వరించలేదు. ఆ సినిమా తరువాత పాండెమిక్ రావటం, కొంచెం విరామం తీసుకోవటం జరిగింది. 'గద్దలకొండ గణేష్' చేసిన మూడేళ్ళ తరువాత 'ఘని' అని బాక్సింగ్ నేపథ్యంలో వచ్చిన సినిమా చేశారు, కానీ అది తీవ్ర నిరాశే మిగిల్చింది. విడుదలైన రెండో రోజుకే ఆ సినిమాని కొన్ని థియేటర్స్ నుండి తీసేసారు. ఆ తరువాత వరుణ్ ఎక్కువ సినిమాలు ఒప్పుకోలేదు అనే చెప్పాలి. ఆ తరువాత వచ్చిన 'ఈ3: ఫన్ అండ్ ఫ్రస్టేషన్' ముందు వచ్చిన 'ఎఫ్ 2' కి సీక్వెల్ గా వచ్చింది. ఇందులో వెంకటేష్ ఇంకో కథానాయకుడిగా వేశారు, కానీ ఈ సినిమా మొదటి సినిమా అంత విజయం సాధించలేదనే చెప్పాలి. గత సవంత్సరం 'గాండీవధారి అర్జున' అనే గూఢచారి, యాక్షన్ నేపథ్యం వున్న సినిమా చేశారు. ప్రవీణ్ సత్తారు

దీనికి దర్శకుడు. అయినా ఈ సినిమా కూడా డిజాస్టర్ గా నిలిచింది. గత సంవత్సరం తన సహచరి నటి లావణ్య త్రిపాఠి ని వివాహం చేసుకున్నారు. ఇప్పుడు 'ఆపరేషన్ వాలెంటైన్' అనే సినిమాతో ప్రేక్షకుల ముందుకు వస్తున్నారు. ఇది తెలుగు, హిందీ భాషల్లో విడుదలవుతోంది. ఇది ఎయిర్ ఫోర్స్ నేపథ్యంలో కొన్ని నిజ సంఘటనల ఆధారంగా మలిచిన చిత్రం అని చెపుతున్నారు. దీనికి హిందీ దర్శకుడు శక్తి ప్రతాప్ సింగ్ హడ దర్శకత్వం వహించారు.

అయితే ఇది మరి తెలుగు ప్రేక్షకులకు ఆసక్తికరంగా ఉంటుందా అని ఒక చిన్న సందేహం అని పరిశ్రమలో టాక్. అలాగే ఈ సినిమా వార్ నేపథ్యం కూడా ఉంటుంది అని చెపుతున్నారు.ఇలాంటి నేపథ్యం వుండే సినిమాలు తీసేటప్పుడు చాలా జాగ్రత్తలు తీసుకోవాలి, ఇంతకు ముందు వరుణ్ తేజ్ 'అంతరిక్షం' అనే సినిమా ఒకటి చేశారు. కానీ ఇది ప్రేక్షకులకి అంతగా ఎక్కలేదు. మరి ఈ 'ఆపరేషన్ వాలెంటైన్' అనే సినిమా తెలుగు ప్రేక్షకులకి ఆసక్తికరంగా ఉంటుందా? ఎందుకంటే ఈ సినిమా టైటిల్ ఇంగ్లీష్ లో వుంది, మరి ఇలాంటి టైటిల్ పెడితే మాస్ ప్రేక్షకులు థియేటర్స్ కి వస్తారా అని ఒక సందేహం కూడా వుంది అని చర్చ. అదీ కాకుండా ఈమధ్య పాన్ ఇండియా కథలంటూ తెలుగు నటులు చాలామంది ప్రయత్నాలు చేశారు, కానీ ఎవరూ సఫలం కాలేదు. మరి వరుణ్ సినిమా ఎంతవరకు విజయం సాధిస్తుందో చూడాలి. ఈ సినిమా మార్చి 1 న ప్రేక్షకుల ముందుకు వస్తోంది. ఈ సినిమాకి ప్రచారాలు కూడా బాగానే చేస్తున్న వరుణ్ తేజ్ కి ఇప్పుడు ఒక మంచి విజయం కావాలి, అందుకోసం ఎదురుచూస్తున్నారు, ఈ 'ఆపరేషన్ వాలెంటైన్' అతనికి ఆ బ్రేక్ ఇస్తుందని ఆశిద్దాం!

## ముగ్గురు భామల క్రూ







హైదరాబాద్,ఫిబ్రవరి24అక్షరం న్యూస్

బాలీవుడ్ భామలు టబు, కరీనా కపూర్ ఖాన్, నేషనల్ అవార్డు విన్నర్ కృతిసనన్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజా చిత్రం 'క్రూ'. లూట్‌కేస్' ఫే. ఎ ం రాజేష్



కృష్ణన్ దర్శకత్వంలో వస్తున్న ఈ సినిమాను ఏక్తాకపూర్, రియాకపూర్ నిర్మిస్తున్నారు. ఈ సినిమాను మార్చి 29న విడుదల చేయనున్నట్లు మేకర్స్ ఇప్పటికే ప్రకటించిన విషయం తెలిసిందే. ఇదిలావుంటే తాజాగా ఈ మూవీ నుంచి ఫస్ట్ లుక్ పోస్టర్‌ను మేకర్స్ విడుదల చేశారు. ఈ ముగ్గురు ఎయిర్ హోస్టెస్ గెటప్‌లో కనిపిస్తున్నారు. టబుతో ప్రమాదం అని, కరీనాను దొంగ అని, కృతి సనన్‌ను నకిలీ అని పోస్టర్స్‌కు క్యాప్షన్ ఇవ్వడం సినిమాపై ఆసక్తిని పెంచుతోంది. ఎయిర్‌హోస్టెస్‌గా పనిచేస్తున్న ముగ్గురు మహిళల జీవితం ఆధారంగా రూపొందుతున్న చిత్రమిది. ఇక ఈ చిత్రంలో పంజాబీ యాక్టర్ దిల్జీజ్ దోసాంజ్, కపిల్ శర్మ ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు.

## టిల్లుస్క్వేర్‌లో అనుపమ అందాల ఆరబోత



హైదరాబాద్,ఫిబ్రవరి24అక్షరం న్యూస్ స్టార్ బాయ్ సిద్దు జొన్నలగడ్డ అనుపమ పరమేశ్వరన్ హీరోహీరోయిన్లుగా సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య నిర్మిస్తోన్న చిత్రం 'టిల్లు స్క్వేర్' మల్లిక్‌రామ్ దర్శకుడు. శ్రీకర స్టూడియోస్ ఈ చిత్రాన్ని సమర్పిస్తోంది. ఈ సినిమా ఓటీటీ రైట్స్ రికార్డ్ ప్రైస్‌కు అమ్ముడయినట్లుగా తెలుస్తోంది. నెట్‌ఫ్లిక్స్ సంస్థ ఈ సినిమా ఓటీటీ హక్కులను రూ. 35 కోట్లకు సొంతం చేసుకున్నట్లుగా టాలీవుడ్ సర్కిల్స్‌లో వార్తలు వినిపిస్తున్నాయి. ఇది నిజమైతే మాత్రం ఈ మధ్యకాలంలో ఏ యంగ్ హీరోకి లేని రికార్డ్‌ను సిద్ధు జొన్నలగడ్డ క్రియేట్ చేసినట్లే. ఎలా అంటే, ఈ మధ్య కాలంలో ఏ కుర్ర హీరో చిత్రానికీ ఈ రేంజ్‌లో హక్కులు అమ్ముడవలేదు.

## బికినీలో అదరగొట్టిన సమంత

హైదరాబాద్,ఫిబ్రవరి24అక్షరం న్యూస్

టాలీవుడ్ అగ్ర హీరోయిన్ సమంత మరోసారి సోషల్ మీడియాను షేక్ చేస్తోంది. తరుచూ తన రొటీన్ లైఫ్ ఫొటోలను అభిమానులతో పంచుకునే సమంత తాజాగా విడుదల చేసిన ఫొటోలు సామాజిక మాధ్యమాల్లో పెద్ద రచ్చనే లేపుతున్నాయి. ప్రస్తుతం మలేసియాలో ఓ గ్రాండ్ రిసార్ట్‌లో వేకేషన్ ఎంజాయ్ చేస్తున్న సమంత అక్కడ ఓ చిన్న పాండ్‌లో బికీనిలో స్విమ్ చేస్తూ దిగిన ఫొటోలను తన ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్టు చేయగా క్షణాల్లోనే తెగ వైరల్‌గా మారాయి. దీంతో చాలామంది హాలీడేస్ ఎంజాయ్ చేయండి అంటూ కామెంట్స్ పెడుతుండగా మరికొందరు సమంత ఏంటి విడాకుల తర్వాత రోజురోజుకు గ్లామర్ డోస్ పెంచుతుందంటూ నోరెళ్ల బెడుతున్నారు. ఇదిలాఉండగా అనారోగ్య సమస్యలతో ట్రీట్మెంట్ తీసుకున్న సమంత ప్రస్తుతం బయటి దేశాల్లో ఎక్కువగా గడుపుతూ విశ్రాంతి తీసుకుంటుంది. ఇక ఆమె తాజాగా నటించిన బాలీవుడ్ వెబ్ సిరీస్ సిటాడెల్ త్వరలో విడుదల కానుంది.





## రైల్వే పురోభివృద్ధికి "నామ " కృషి..

- రైల్వే స్టేషన్లలో మౌళిక సదుపాయాల కల్పన ...
- నామ కృషితో ఆర్వోబీ, ఆర్యుబీ, రోడ్ అండర్ పాస్ ల నిర్మాణం..
- బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం ఎంపీ నామ నాగేశ్వరరావు



**ఖమ్మం /తల్లాడ ఫిబ్రవరి 24 (అక్షరంన్యూస్):** ఉమ్మడి ఖమ్మం జిల్లాలో రైల్వే పురోభివృద్ధికి అహర్నిశలు చేసిన కృషి ఫలితంగా నేడు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా రైల్వే స్టేషన్లు ఎంతో అభివృద్ధి సాధించామని బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పార్లమెంట్ లో మాట్లాడడంతో పాటు ప్రధాన మంత్రి ని, రైల్వే మంత్రులను, ఇతర కేంద్ర మంత్రులను కలిసి, మాట్లాడి, లేఖలు అందించిన ఫలితంగా పెద్ద ఎత్తున రైల్వే స్టేషన్ల అభివృద్ధి, కొత్త రైల్వే మార్గాలు, ఆర్వోబీ, ఆర్యూబీ, అండర్ పాస్ ల నిర్మాణం జరిగిందని తెలిపారు. ఈ నెల 26న ప్రధాని ప్రారంభించే ముత్యాలగూడెం, మీనవోలు అండర్ పాస్ , కొత్తగూడెం రోడ్ ఓవర్ బ్రిడ్జి, డోర్నకల్ పాపటపల్లి రోడ్ అండర్ పాస్, మధిర - మోటమర్రి, ఎర్రుపాలెం - తొండలగోపవరం రోడ్ అండర్ పాస్ ల కోసం లోక్ సభలో పలుమార్లు ప్రస్తావించి, రైల్వే మంత్రితో మాట్లాడి, మంజూరుకు కృషి చేయడం జరిగిందని నామ తెలిపారు. జిల్లాలో అమృత్ భారత్ పథకం కింద ఖమ్మం, మధిర, ఎర్రుపాలెం, కొత్తగూడెం , మణుగూరు తదితర రైల్వే స్టేషన్ల పురోభివృద్ధికి కృషి చేసి, నిధులు మంజూరు చేయించి, మౌళిక సదుపాయాలు కల్పించడం జరిగిందని చెప్పారు. జిల్లా కేంద్రంలోని ఖమ్మం రైల్వే స్టేషన్ సర్వోతోముఖాభివృద్ధికి చర్యలు తీసుకున్నట్లు నామ నాగేశ్వరరావు తెలిపారు. భద్రాచలం - కొవ్వూరు రైల్వే లైన్ కోసం నాడు పార్లమెంట్ లో మాట్లాడడం తో పాటు 125 లేఖలు రాయడం జరిగిందని నామ గుర్తు చేశారు.

## విజయ సంకల్పం బస్సు యాత్రను విజయవంతం చేయండి

## కరీంనగర్ పార్లమెంట్ కో కన్వీనర్ ఆడెపు రవీందర్




**రాజన్న సిరిసిల్ల/గంభీరావుపేట/ఫిబ్రవరి24(అక్షరం న్యూస్):** భారతీయ జనతా పార్టీ గంభీరావుపేట్ మండల శాఖ ఆధ్వర్యంలో మండల బూత్ స్థాయి అధ్యక్షులు మరియు ముఖ్య అతిథిగా కరీంనగర్ పార్లమెంట్ కో కన్వీనరు ఆడెపు రవీందర్ హాజరై మాట్లాడుతూ మార్చి 2 వ తేదీన జరిగే విజయ సంకల్ప బస్ యాత్రను విజయవంతం చేయవలసిందిగా కోరరు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు గంట అశోక్,జిల్లా అధికార ప్రతినిధి దేవసాని కృష్ణ,జిల్లా మైనారిటీ అధ్యక్షులు వాజీద్ హుస్సేన్,మండల ప్రధాన కార్యదర్శి దోమకొండ కృష్ణకాంత్ యాదవ్,కిసాన్ మోర్చా అధ్యక్షులు కోడె రమేష్,మండల ఉపాధ్యక్షులు దుంపటి మహేందర్, యువమోర్చా అధ్యక్షులు నామాపురం విగ్నేష్ గౌడ్,సీనియర్ నాయకులు లక్కిరెడ్డి రాజిరెడ్డి,సర్వోతం,లక్ష్మీపురం రాజుగౌడ్, గుర్రం నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## గుర్తు తెలియని వృద్ధుని శవం



**రాజన్న సిరిసిల్ల/ సిరిసిల్ల అర్బన్/ ఫిబ్రవరి 24 (అక్షరం న్యూస్):** సిరిసిల్ల పట్టణం పెద్దూరు పరిధిలోని తుర్కాస్ పల్లి వ్యవసాయ భూమిలో గుర్తుతెలియని డెబ్బై సంవత్సరాల వయసు గల వృద్ధుని శవం కనిపించింది. అట్టి శవాన్ని సిరిసిల్ల ప్రభుత్వ ఆసుపత్రిలో ఉంచారు. ఎవరైనా ఇతనిని గుర్తు పడితే సిరిసిల్ల టౌన్ సిఐ రఘుపతి 87126 56366, సిరిసిల్ల టౌన్ ఎస్సై మల్లేశం 87126 56366 నంబర్లకు సమాచారం ఇవ్వగలరు.

# క్వారీ పెట్టిన చిచ్చు...



- రెండు గ్రామాల మధ్య క్వారీ గొడవ
- క్వారీలో మిగిలిన రాయితో ఉపాధి పొందుతున్న కాశలు
- కాశ కాలనీ, రాం నగర్ గ్రామాల మధ్య వివాదం
- సయోధ్య కోసం ఎదురుచూపులు

**హనుమకొండ/భీమదేవరపల్లి/ఫిబ్రవరి 24 (అక్షరం న్యూస్):** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం వంగర శివారులోని ఆర్వీఆర్ (పొట్టిగుట్ట) క్వారీలో మిగిలిన రాయి రెండు గ్రామాల మధ్య వివాదంగా మారింది. శనివారం వంగర రంగయ్య పల్లి కాశల తమగోడు మీడియా ముందు వెళ్లగక్కారు. వారు తెలిసిన వివరాల మేరకు మండలంలోని వంగర శివారులోని పొట్టిగుట్టకు ఆర్వీఆర్ పేరుతో క్వారీ ఏర్పాటు చేసారు. గ్రానైట్ సరిపడా క్వాలిటీ లేకపోవడంతో సదరు యజమాని మధ్యలోనే వదిలేసాడు. గుట్టనుండి తీసిన రాయి వంగర రంగయ్యపల్లి కాషా కాలనీకి చెందిన సుమారు 200వందల మంది యాజమనితో మాట్లాడి చిన్న బండలుగా చేసి అమ్ముకుంటు జీవనం సాగిస్తున్నారు. కాగా ఇటీవల రాంనగర్ గ్రామానికి చెందిన కొందరు మా శివారులో ఉందని, మేమే క్వారీలో మిగిలిన రాయి అమ్ముకుంటామని అడ్డుకుంటున్నారని రంగయ్యపల్లి కాశ కాలనీకి చెందిన వారు వాపోతున్నారు. క్వారీ యజమాని బండ కొట్టుకునే వారికి మధ్యవర్తిత్వం వహిస్తున్న తిరుపతిరెడ్డి తమ వద్ద డబ్బులు తీసుకుని రాంనగర్ వారికి అప్పగించే ప్రయత్నం చేస్తున్నాడని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత మూడు, నాలుగు సంవత్సరాల నుంచి క్వారీ నిలిచిపోతే తాము దారి వేసుకుని పనులు చేసుకుంటున్నామని చెప్పారు. తాము పనిచేస్తుండగా రాంనగర్ గ్రామానికి చెందిన వారు పని ఆపాలని దాడులు చేస్తున్నారని ఆరోపించారు. ఇదే వివాదంపై ఇరు వర్గాలు వంగర పోలీస్ స్టేషన్ ను ఆశ్రయించారు. ఎస్ఐ సైతం రెండు వర్గాలతో చర్చించి క్వారీ యజమానితో మాట్లాడుకోవాలని సలహా ఇచ్చారు. తమను కొన్నిరోజులు పనులు ఆపాలని మధ్యవర్తి తిరుపతి రెడ్డి రాంనగర్ చెందిన వారిని క్వారీ యజమాని దగ్గరకు తీసుకువెళ్ళి వారికే అప్పగించే ప్రయత్నం చేయడం మా జీవనోపాధి లేకుండా చేయడమేనని అన్నారు. తమ జీవనోపాధి సమస్య పరిష్కారానికి ఎవరైనా ముందుకు వచ్చి సహకరించాలని కోరారు. ఇందులో షేక్ మౌలానా, షేక్ రషీద్, షాదుల్లా, నజీర్, అల్లి, జిబ్బర్, అఫ్జల్, గోరెమియా, లాలు, మేస్త్రి అలీ, భాష, పెద్ద లాలు, హుస్సేన్, అసిన్, జానీ తదితరులు ఉన్నారు.

# పంటల మద్దతు ధరలకు చట్టబద్ధత కల్పించాలి..



- స్వామినాథన్ సిఫార్సులు అమలు చేయాలి..
- ఢిల్లీ రైతు ఉద్యమాన్ని బలపర్చాలి..
- సిపిఎం వైరా పట్టణ కమిటీ ఆధ్వర్యంలో నిరసన..
- నరేంద్ర మోడీ దిష్టి బొమ్మ దగ్ధం..

**ఖమ్మం/ వైరా ఫిబ్రవరి 24 (అక్షరంన్యూస్):** ఢిల్లీలో జరిగిన రైతు ఉద్యమం సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ మరలా ఉద్యమం చేపట్టి పంజాబ్ రైతులు చేస్తున్న ఆందోళనకు మద్దతుగా శనివారం సిపిఐ(ఎం) వైరా పట్టణ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక రింగ్ రోడ్డు సెంటర్ వద్ద నరేంద్ర మోడీ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా సిపిఐ(ఎం) ఖమ్మం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు భూక్యా వీరభద్రం, బొంతు రాంబాబు మాట్లాడుతూ స్వామినాథన్ సిఫార్సులను అమలు చేయాలని, రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించాలని, కనీసం మద్దతు ధరలకు చట్టబద్ధత కల్పించాలని, పంటల ఉత్పత్తి ఖర్చులకు అదనంగా 50 శాతం కలిపి మద్దతు ధర ప్రకటించాలని, రైతులపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో దేశవ్యాప్తంగా సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ప్రజా ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎం) వైరా పట్టణం, రూరల్ మండల కార్యదర్శులు సుంకర సుధాకర్, తోట నాగేశ్వరావు, నాయకులు చింతనిప్పు చలపతిరావు, మల్లెంపాటి రామారావు, పైడిపల్లి సాంబశివరావు, గుమ్మా నరసింహారావు, కొంగర సుధాకర్, గుడిమెట్ల మోహన్ రావు, సంక్రాంతి నర్సయ్య, నారికొండ అమరేందర్, పారుపల్లి శ్రీనాథ్ బాబు, ఓర్సు సీతారాములు, తోట కృష్ణవేణి, కురుగుంట్ల శ్రీనివాసరావు, షేక్ జానిమియా, యనమద్ది కృష్ణ, వడ్లమూడి మధు, కామినేని రవి, చిత్తారు మురళి, దేవబత్తిని వేంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# విజయ సంకల్ప యాత్రకు తరలివచ్చి విజయవంతం చేయండి



- బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుగ్యాల ప్రదీప్ కుమార్

**పెద్దపల్లి టౌన్ ఫిబ్రవరి 24 అక్షరం న్యూస్:** పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలో నేడు ఆదివారం పెద్దపల్లి అసెంబ్లీలో జరిగే బిజెపి విజయసంకల్పయాత్ర విజయవంతం చేయాలని కోరారు బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుగ్యాల ప్రదీప్ కుమార్ ఈ సందర్భంగా వారు పత్రికా సమావేశం నిర్వహించడం జరిగింది ఈసమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న దుగ్యాల ప్రదీప్ కుమార్ మాట్లాడుతూ కేంద్ర మంత్రివర్యులు రాష్ట్ర అధ్యక్షులు జి.కిషన్ రెడ్డి సారథ్యంలో బీజేపీ తెలంగాణ శాఖ నిర్వహిస్తున్న విజయ సంకల్ప యాత్ర నేడు ఆదివారం పెద్దపల్లి నియోజకవర్గంలో పెద్దపల్లి మండలం సబ్బితం నుండి మొదలవుతుందని రంగాపూర్ రాఘవపూర్ మీదుగా పెద్దపల్లి జిల్లా కేంద్రంలోకి యాత్ర కొనసాగుతుందని అనంతరం పెద్దపల్లి జెండా చౌరస్తాలో పబ్లిక్ మీటింగ్ జరుగుతుందని తెలిపారు విజయ సంకల్ప యాత్ర గత టిఆర్ఎస్ ప్రభుత్వం మరియు ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం వైఫల్యాలను ఎండగడుతూ సాగుతుందని అలాగే పది సంవత్సరాల కాలంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో బిజెపి ప్రభుత్వం మన దేశంలోనూ అంతర్జాతీయంగానూ విజయాలను అద్భుతాలను వివరిస్తూ మూడవసారి అధికారమే లక్ష్యంగా విజయ సంకల్ప యాత్ర కొనసాగుతుందని అన్నారు పెద్దపల్లి అసెంబ్లీలో జరుగుతున్న విజయ సంకల్ప యాత్రలో యువకులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయ సంకల్పయాత్ర విజయవంతం చేయగలరని కోరారు ఈ సమావేశంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శిలారపు పర్వతాలు అసెంబ్లీ ప్రబారి ఆరుముళ్ల పోచమ్ అసెంబ్లీ కన్వీనర్ దాడి సంతోష్ పోల్సాని సంపత్ రావు మండల అధ్యక్షులు కావేటి రాజగోపాల్ మేకల శ్రీనివాస్ చిలువేరు సంపత్ కారంగుల శ్రీనివాస్ కూకట్ల నాగరాజు వేల్పుల రాజన్న పటేల్ కోదాటి రమణారావు

# భక్తజనం వీడి వనంలోకి అమ్మవార్లు..







- మూడు రోజులుగా అత్యంత వైభవంగా సాగిన సమ్మక్క సారలమ్మ జాతర.
- జాతర ముగియడంతో వనంలోకి ప్రవేశించిన వన దేవతలు.

**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/ఫిబ్రవరి 24/అక్షరం న్యూస్:** గత మూడు రోజులుగా అత్యంత వైభవంగా గోదావరిఖని గోదావరి నది సమీపంలోని సమ్మక్క సారలమ్మ గద్దెలపై భక్తజనులకు దర్శనమిచ్చి భక్తుల మొక్కులను అందుకొని ముడుపులు స్వీకరించిన వనదేవతలైన సమ్మక్క సారలమ్మ తల్లులు శనివారం సాయంత్రం జాతర ముగియడంతో భక్తజనం వేడి వనంలోకి ప్రవేశించారు కోయ పూజారులు అమ్మవార్లను ఊరేగింపు గా డప్పు వాయిద్యాలతో జనగామల్లోని వనంలోకి సమ్మక్క తల్లిని తీసుకెళ్లగా సార్లమ్మను బిగ్గెస్ట్ సమీపంలోని సమ్మక్క సారలమ్మ దేవాలయంలోకి తీసుకెళ్లారు ఈనెల 21 నుంచి భక్తజన సందోహం నడుమ ప్రారంభమైన శ్రీ సమ్మక్క సారలమ్మ వనదేవతల జాతర 24 న శనివారం సాయంత్రం ముగిసింది కోయ పూజారులచే గద్దెలపై కొలువున్న అమ్మవార్లను పూజలు నిర్వహించి వనంలోకి తీసుకెళ్లారు చివరి రోజు శనివారం భక్తులు ఉదయం నుండి సాయంత్రం వరకు అమ్మవార్లను దర్శించుకుని మొక్కులు కానుకలు చెల్లించారు. ఆర్ జి వన్ సింగరేణి ఏరియా వర్క్ షాప్ డివైజియం మదన్మోహన్ కుటుంబ సమేతంగా సమ్మక్క సారలమ్మను దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. పోలీస్ బందోబస్తు మధ్య అమ్మవార్ల హుండీలను బికేషనల్ సమీపంలోని సమ్మక్క సారలమ్మ దేవాలయం కు తరలించారు. అమ్మవార్ల వన ప్రవేశం కు పోలీసులు బందోబస్తుగా వెళ్లారు. ఈ కార్యక్రమంలో జాతర ఈవో కాంతరెడ్డి సమ్మక్క సారలమ్మ జాతర కమిటీ చైర్మన్ శ్రీనివాసరెడ్డి కార్యనిర్వాహక సభ్యులు బంగారు రాజయ్య జక్కబోయిన కనకయ్య పారుపల్లి రాజలింగం, టూ టౌన్ సీట్ ప్రసాద్ రావు వన్ టౌన్ సిఐ ప్రమోదరావు తదితరులు పాల్గొన్నారు.





## శివుని విగ్రహం ఏర్పాటు చేయటం అభినందనీయం...

- ఎస్సై కొండలరావు, ఎంపీఓ శ్రీదేవి



**ఖమ్మం/తల్లాడ ఫిబ్రవరి 24 (అక్షరంన్యూస్):** తల్లాడ మండలంలోని మల్లవరంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కటికి కృష్ణయ్య ఇటీవలమృతి చెందారు. శనివారం ఆయన దశదిన కర్మ సందర్భంగా స్మశాన వాటికలో కటికి మహాలక్ష్మి వారి కుమారుడు కటికి కృష్ణయ్య జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు శివుని విగ్రహం ఏర్పాటు చేశారు. ఈ విగ్రహాన్ని తల్లాడ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ బి .కొండలరావు, ఎంపిఓ, మల్లవరం ప్రత్యేక అధికారి కొండపల్లి శ్రీదేవి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు గోపిశెట్టి వెంకటేశ్వర్లు, మల్లవరం మాజీ ఉప సర్పంచ్ ఎర్రి నరసింహారావు, కాంగ్రెస్ కిసాన్ సెల్ మండల అధ్యక్షులు ఎర్రి కృష్ణారావు, మాజీ వార్డు సభ్యులు తోట కృష్ణయ్య, దాసరి వెంకటేశ్వరరావు, బెల్లంకొండ శ్రీనివాసరావు, చెరుకూరు వెంకటేశ్వర్లు, కటిక శ్రీనివాసరావు, గాదే శేషయ్య, దుగ్గిదేవర రవీంద్ర, ధనకొండ నరసింహారావు, వారి కుటుంబ సభ్యులు విగ్రహ దాత ఎర్రి రాంబాబు దంపతులు పాల్గొన్నారు.

## ఘనంగా ఊసకోయిల ప్రకాష్ పుట్టినరోజు వేడుకలు



**హనుమకొండ/భీమదేవరపల్లి/ఫిబ్రవరి 24 (అక్షరం న్యూస్):** కాంగ్రెస్ పార్టీ భీమదేవరపల్లి మండల మాజీ అధ్యక్షుడు ఊసకోయిల ప్రకాష్ పుట్టినరోజు వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. మండలంలోని ముల్కనూర్ అంబేద్కర్ చౌరస్తా వద్ద కాంగ్రెస్ నాయకులు మాడుగుల అమర్ ఆధ్వర్యంలో నిర్వహించిన పుట్టినరోజు వేడుకల్లో ఊసకోయిల ప్రకాష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పొన్నాల మురళి, బొల్లంపల్లి షెడ్రక్, బొల్లంపల్లి కాంతారావు, అంబాల రాజ్ కుమార్, బొల్లంపల్లి రంజిత్, గూళ్ళ పూర్ణం, గూళ్ళ రవిచందర్, గూళ్ళ మొగిలి, పంకెర్ల సుమన్ తదితరులు పాల్గొన్నారు.

## కోకాపేట్‌లో దళితుల ఆందోళన

- అక్రమ నిర్మాణాన్ని అధికారులు అడ్డుకోవాలని డిమాండ్




**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / ఫిబ్రవరి 24/ అక్షరం న్యూస్:** రాజేంద్ర నగర్ నియోజకవర్గం పరిధిలోని నార్సింగి మున్సిపాలిటీ పుప్పలగూడ గ్రామంలోని కోకాపేట్ గ్రామంలో చేపట్టిన అక్రమ నిర్మాణాన్ని అధికారులు అడ్డుకోవాలని కోకాపేట్ దళితులు డిమాండ్ చేశారు. ఈ మేరకు జయభేరీ కన్‌స్ట్రక్షన్ వద్ద దళిత కుటుంబాలు ఆందోళనకు దిగారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సర్వే నెంబర్ 292 లోని 5.50 ఎకరాల స్థలంలో జరుగుతున్న భారీ అక్రమ నిర్మాణలను అధికారులు అడ్డుకోవాలని తెలిపారు. గతంలో ఈ స్థలం తమ పూర్వీకులదని, తప్పుడు పత్రాలు సృష్టించి ఒక బడా నిర్మాణ సంస్థ ఈ భూమిని చేజిక్కించుకుందని ఆరోపించారు. నిరసనకు దిగారు. కోట్ల రూపాయల విలువ చేసే భూమిని జయభేరి కన్‌స్ట్రక్షన్స్ అధినేత మురళీ మోహన్ కబ్జా చేసారని ఆరోపించారు. దళితుల భూమిని అప్పనంగా కాజేసి బెదిరింపులకు పాల్పడుతున్నారంటూ ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక రాజకీయ నాయకుల అండదండలతో కబ్జాలు చేస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఈ నిర్మాణాన్ని నిలిపివేయాలని డిమాండ్ చేశారు. లేదంటే ఆందోళనను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

## బ్రిడ్జినీ త్వరగా నిర్మించాలి

- కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కొండూరి గాంధీ బాబు



**రాజన్నసిరిసిల్ల/గంభీరావుపేట /ఫిబ్రవరి24(అక్షరం న్యూస్):** గంభీరావుపేట మండలం కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కొండూరి గాంధీ బాబు, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ నీ కలసి లింగన్నపేట గంభీరావుపేట మార్గ మధ్యలో హై లెవెల్ బ్రిడ్జిని త్వరగా నిర్మించి కాళేశ్వరం ప్రాజెక్టు నుండి వచ్చే తొమ్మిది తొమ్మిదవ ప్యాకేజీ పనులు త్వరగా పూర్తి చేయాలని కోరారు

## బహుజనులను భక్తి పాటలతో ఏకం చేసిన మహోన్నత వ్యక్తి సంత్ రవి గురుదాస్

- రవిదాస్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన డాక్టర్ కే.వి కృష్ణారావు



**ఖమ్మం జిల్లా /ఖమ్మం రూరల్ / ఫిబ్రవరి 24/ అక్షరం న్యూస్:** ఖమ్మం జిల్లా కేంద్రంలో శనివారం తెలంగాణ రాష్ట్ర రజక సంఘం రాష్ట్ర అధ్యక్షులు బాసాటి హన్మంతరావు అధ్వర్యంలో ఏర్పాటు చేసిన భక్తి కవి గురు రవిదాస్ జయంతి కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారుల ఫోరం చైర్మన్ బీసీ జేఏసీ జిల్లా చైర్మన్ డాక్టర్ కె వి కృష్ణారావు పాల్గొని చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బహుజనులను భక్తి పాటలతో ఏకం చేసిన మహోన్నత వ్యక్తి సంత్ రవి గురుదాస్ అని అన్నారు బహుజన సమాజానికి వారు చేసిన సేవలను గుర్తు చేశారు. ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో వారణాసి లో చెప్పులు కుట్టే నిరుపేద కుటుంబంలో జన్మించారు. ఆధ్యాత్మిక గురువుగా బహుజనులను తన కవిత్వంతో ఏకం చేసిన గొప్ప సంఘ సంస్కర్తగా తన కళం నుంచి ఎన్నో కవిత్వాలు జాలువారిన కవిగా అందరికీ సుపరిచితమేనని భక్తి ఉద్యమానికి చెందిన భారతీయ ఆధ్యాత్మిక కవి-సన్యాసి రవిదాస్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో గోపి సతీష్ అశోక్ ధనుంజయ్ విజయ్ కుమార్ ప్రభాకర్పాల్గొన్నారు

# పోలియో చుక్కలు తప్పనిసరి వేయించాలి

- స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ
- మార్చి 3 నుంచి మార్చి 5 వరకు ఇంటింటికి వెళ్లి పల్స్ పోలియో కార్యక్రమం నిర్వహణ
- అధికారులు సమన్వయంతో పని చేసి 0-5 సంవత్సరాల లోపు ప్రతి పిల్లవానికి పోలియో చుక్కలు వేయించాలి




**పెద్దపల్లి ప్రతినిధి ఫిబ్రవరి - 24 అక్షరం న్యూస్:** పిల్లల నిండు జీవితానికి తప్పనిసరిగా రెండు పోలియో చుక్కలు వేయించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ తెలిపారు. శనివారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని తన చాంబర్ లో ఐదేళ్లలోపు చిన్నారులకు పల్స్ పోలియో చుక్కలు వేయు కార్యక్రమం పై సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా లిస్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ మాట్లాడుతూ, అప్పుడే పుట్టిన శిశువు నుండి ఐదేళ్లలోపు చిన్నారులకు మార్చి 3న ఏర్పాటు చేసే పోలియో బూత్ లలో పోలియో చుక్కల మందు వేయడం జరుగుతుందని, తదుపరి రెండు రోజుల పాటు సిబ్బంది ఇంటింటికి తిరిగి పోలియో చుక్కలు వేసుకోని వారిని గుర్తించి వేయాలని, జిల్లాలో వంద శాతం 0-5 చిన్నారులందరికీ తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయాలని తెలిపారు. జిల్లాలో మార్చి 3 నుంచి మార్చి 5వ తేదీ వరకు పల్స్ పోలియో కార్యక్రమం ఉంటుందని, జిల్లాలో 62 వేల 700 మంది 0-5 వయసు గల పిల్లలు ఉన్నారని వీరందరికీ తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని అధికారులకు ఆదేశించారు. జిల్లాలో 400 పోలియో బూతులు ఏర్పాటు చేస్తున్నట్లు, పోలియో చుక్కలు కార్యక్రమం లో పాల్గొనే వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, అంగన్వాడి టీచర్లకు త్రాగునీరు, భోజన సదుపాయం మున్సిపల్ కమిషనర్లు, మండలాల్లో తహసీల్దార్లు కల్పించాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. దూరప్రాంతాలకు వెళ్లే ప్రయాణికుల సౌకర్యార్థం పల్స్ పోలియో చుక్కలు వేయుటకు బస్టాండ్లు, రైల్వే స్టేషను, ముఖ్యమైన కూడలి ప్రాంతాలలో ఏర్పాట్లు చేయాలని సూచించారు. లైన్ డిపార్ట్మెంట్ అధికారులు సమన్వయంతో పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు. పోలియోపై ప్రజలకు అవగాహన కల్పించాలని, గ్రామాల్లో టాం-టాం ద్వారా పోలియో కార్యక్రమం నిర్వహించే తేదీలు, బూత్ వివరాలు ప్రజలకు తెలియ జేయాలని, మైక్ ల ద్వారా గ్రామాల్లో ప్రతి ఒక్కరికి పల్స్ పోలియో కార్యక్రమం గురించి తెలిసేలా విస్తృత ప్రచారం చేయాలనీ తెలిపారు. పల్స్ పోలియో కార్యక్రమం మార్చి 3న ఆదివారం ఉన్నందున పోలియో బూత్ లను ముందుగానే సిద్ధం చేసి బూత్ లలో నీటి వసతి, కుర్చీలు, ఇతర అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేయాలనీ, గ్రామాల్లో, మున్సిపాలిటీ లలో ఎక్కడేక్కడ బూత్ లు ఏర్పాటు చేశారనే సమాచారాన్ని ప్రజలకు ముందుగానే తెలియజేయాలని, బస్టాండ్, రైల్వే స్టేషన్ ఇతర రద్దీ ప్రాంతాలలో పల్స్ పోలియో కార్యక్రమానికి సంబంధించిన బ్యానర్ లను ఏర్పాటు చేసి బూత్ వివరాలు, తేది, సమయం అన్ని వివరాలను తెలియపరచాలని అన్నారు. ఎస్.ఎచ్.జి గ్రూప్ ల ద్వారా అంగన్వాడి కేంద్రాలలో, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ఉన్న ఐదేలల్లోపు పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయించేలా అవగాహన కల్పించాలని, పిల్లల తల్లితండ్రులకు పోలియోపై అవగాహన కల్పించి పోలియో చుక్కలు వేయించాలని అన్నారు. జిల్లాలో అర్హత గల చిన్నారులందరికీ పోలియో చుక్కలు వేయించి, పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అధికారులను కోరారు. ఈ సమావేశంలో పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి సి.హెచ్. మధు మోహన్, పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ ఏ.వెంకటేశ్, సుల్తానాబాద్ మున్సిపల్ కమిషనర్ వేణు మాధవ్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్, జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రమాకాంత్, జిల్లా సంక్షేమ అధికారి రౌఫ్ ఖాన్, జిల్లా పంచాయతీ అధికారి ఆశాలత, డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ కృపా బాయ్, టిఎస్ ఆర్టిసి అధికారులు కె.ఆర్ రెడ్డి, లయన్స్ క్లబ్ సభ్యులు రాజగోపాల్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మాఘ పౌర్ణమి శనీశ్వర స్వామికి తిల తైల అభిషేక పూజలు



**నాగర్ కర్నూల్ ఫిబ్రవరి 24(అక్షరం న్యూస్):** నాగర్ కర్నూల్ జిల్లా బిజినెపల్లి మండల పరిధిలోని నంది వడ్డేమాన్ గ్రామంలో మాఘమాసం శనివారం పౌర్ణమినాడు శ్రీసార్థాసప్త జేష్టమాత సమేత శనేశ్వర స్వామికి ప్రత్యేకంగా తిల అభిషేకాలు పూజలు నిర్వహించారు. ఆలయ ప్రధానఅర్చకులు డాక్టర్ గవ్వమఠం విశ్వనాథ శాస్త్రి మాట్లాడుతూ మాఘ మాసంలో శనేశ్వర స్వామికి,పరమ శివునికి పూజలు చేయడం విశేషపుణ్య ఫలితం అన్నారు. మాఘ మాసంలో శనివారం పౌర్ణమి రావడం, భక్తుల జన్మ రిత్యా,గోచార రీత్యా అర్ధాష్టమ శని,అష్టమశని, ఏలినాటి శనిగ్రహదోషాలు తొలగుటకు,శనిగ్రహ శాంతి కొరకుశనేశ్వర స్వామినీ నువ్వులనూనె,జిల్లేడుపూలు,జమ్మి ఆకులతో ఈరోజు పూజించారని అన్నారు. బ్రహ్మ సూత్రం గల పరమశివునికి ఈరోజు భక్తులచే రుద్రాభిషేక పూజలు,అర్చనలు ప్రత్యేకంగానిర్వహించినట్లు ఆయనతెలిపారు. గణపతి,నందీశ్వర స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు తెల్లవారు జామునుండి స్వామివారికి ప్రత్యేకంగా అభిషేకాలు,అష్టోత్తర, అర్చనలు పూజలుచేశారు. శివ స్వాములు పరమశివుని పూజలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలోఆలయ చైర్మన్ గోపాలరావు,గ్రామ ఆలయకమిటీ సభ్యులు, వీరశేకర్,ప్రభాకర్, పుల్లయ్య,ఆలయ ఆర్చకులు గవ్వమఠం శాంతి కుమార్, ఉమమహేశ్వర్, జయంత్,సాయి,సిబ్బంది గోపాల్ రెడ్డి భక్తులు, మహిళలు అధిక సంఖ్యలోపాల్గొన్నారు.

# ఆర్జి.1 ఏరియాలోని సంక్షేమాదికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన ఎజియం పర్సనల్ సి.హెచ్ లక్ష్మినారాయణ



**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/ఫిబ్రవరి 24/అక్షరం న్యూస్:** ఆర్.జి.1 ఏరియాలోని గనులు,డిపార్ట్ మెంట్స్ లలో పని చేస్తూ విధులకు గైర్హాజర్ అవుతున్న ఉద్యోగుల గురించి ఉద్యోగుల పర్సనల్ ఫైల్స్ డిజిటలైజేషన్, సి.ఏం.పి.ఎఫ్ నామినేషన్లు పెండిగ్ కారుణ్య నియామక ఉద్యోగాలు,టర్మినల్ బెనిఫిట్స్ చెల్లింపుల పై అన్ని గనుల సంక్షేమాదికారులతో శనివారం ఎజియం పర్సనల్ సి.హెచ్ లక్ష్మినారాయణ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షా సమావేశంలో ఎజియం పర్సనల్ సి.హెచ్ లక్ష్మినారాయణ తెలియజేస్తూ ముందుగా ఆర్.జి 1 ఏరియాలోని కార్మికులకు సంబందించిన పలు అంశాల గురించి చర్చించటం జరిగింది. పదవి విరమణ పొందిన ఉద్యోగుల టర్మినల్ బెన్ ఫిట్స్ చెల్లింపు, పెన్షన్ సంబధిత సమస్యలు,ట్రాన్స్ ఫర్ విధులకు గైర్హాహాజరు అవుతున్న కార్మికులకు సంబందించిన కౌన్సిలింగ్ వివరాలు,సి.ఏం.పి.ఎఫ్ నామినేషన్స్, కారుణ్య నియమకాలు,క్వార్టర్ అలాట్ మెంట్, కోర్ట్ కేసుల వివరాలు,బదిలీలకు సంబందించిన, ఆర్జీ.1 లోని ఇతర పర్సనల్ డిపార్ట్ మెంట్ కు సంబందించిన విషయాల గురించి ఈ సమావేశంలో చర్చించటం జరిగింది. ఉద్యోగులకు చెందవలసిన సంక్షేమ సదుపాయాలు,గైర్హాజరు ఉద్యోగులను వారిని సంక్షేమ అధికారులు వారి నివాసాల వద్ద కుటుంబ సభ్యుల సమక్షంలో కౌన్సిలింగ్ నిర్వహించి ఉద్యోగానికి గైర్హాజరు కాకుండా సక్రమం గా ఉద్యోగం చేసుకునేలా చేయాలని సూచించారు. ఈ సమావేశంలో డిప్యూటి పర్సనల్ మేనేజర్ నరేన్ చక్రవర్తి, సీనియర్ పి.ఒలు బంగారు సారంగపాణి, శ్రావణ్ కుమార్, హనుమంత రావు, గణేశ్, రవీంధర్, ఫిరోజ్ ఖాన్, సంక్షేమ అధికారి ఇక్బాల్ షరీఫ్, తదితరులు పాల్గొన్నారు.

# క్రీడా పోటీలతో ఐకమత్యం: పొంగులేటి ప్రసాద్ రెడ్డి





- పీఎస్ఆర్ క్రికెట్ పోటీల సందర్శన

**ఖమ్మం జిల్లా /ఖమ్మం రూరల్ / ఫిబ్రవరి 24 / అక్షరం న్యూస్ :** క్రీడా పోటీల ద్వారా యువకుల్లో ఐకమత్యం పెంపొందుతుందని కాంగ్రెస్ జిల్లా నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి అన్నారు. శనివారం ఆయన కరుణగిరి సమీపంలోని మైదానంలో కొనసాగుతున్న పీ ఎస్ ఆర్ నియోజకవర్గ స్థాయి క్రికెట్ పోటీలను సందర్శించారు. క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. కాసేపు సరదాగా బ్యాటింగ్ చేసి అందరినీ ఉత్సాహపరిచారు. చక్కటి స్నేహపూర్వ వాతావరణం లో టోర్నీ నిర్వహిస్తున్న నిర్వాహకులు ఏనుగు మహేష్ ను అభినందించారు. ఈ సందర్భంగా ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ క్రికెట్ అంటే ఎంతో క్రేజ్ ఉంటుందని అందులో ప్రతిభ చాటి ఎందరో పేరు ప్రఖ్యాతలు సంపాదించారని తెలిపారు. గెలుపోటములను పట్టించుకోకుండా క్రీడా స్ఫూర్తిని చాటుకోవాలని పిలుపునిచ్చారు. వ్యయప్రయాసాలకు కోర్చి విజయవంతంగా టోర్నీ నిర్వహించడం అభినందనీయం అని అన్నారు.

సంగమేశ్వరుని సందర్శించి..మారెమ్మకు మొక్కి..

కాంగ్రెస్ జిల్లా నాయకులు ప్రసాద్ రెడ్డి శ్రీలక్ష్మి దంపతులు తీర్థాలలోని సంగమేశ్వర స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఆకేరు, బుగ్గేరు, మున్నేరు ల సంగమ ప్రాంతమైన తీర్థాల స్థలం ఎంతో గొప్పదని అన్నారు. అనంతరం రెడ్డిపల్లి లోని మారెమ్మతల్లి దేవస్థానాన్ని సందర్శించి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. అంతకు ముందు ఆరేకోడు గ్రామంలో సిలివేరు బాబు కుమారుడి జంటను లక్ష్మీ బృందావన కాలనీలో ఓ జంటను ఆశీర్వదించారు.

మద్ది మల్లారెడ్డి ఇంట తేనీటి విందు..

గోళ్ల పాడు గ్రామంలో కాంగ్రెస్ నాయకులు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మద్ది మల్లారెడ్డి నివాసానికి పొంగులేటి ప్రసాద్ రెడ్డి వెళ్లారు. అక్కడ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలతో ముచ్చటించారు. తేనీటి విందు స్వీకరించి అందరి యోగక్షేమాలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ నాయకుల వెంకటరెడ్డి బైరి హరనాథ బాబు నాయకులు మద్ది వీరారెడ్డి, ఏనుగు వెంకటరెడ్డి మద్ది కిషోర్ రెడ్డి చాగంటి రవీందర్ రెడ్డి ధరావత్ రామ్మూర్తి నాయక్ భుజంగ రెడ్డి తిప్పి రెడ్డి రాజశేఖర్ రెడ్డి అజ్మీర అశోక్ నాయక్ కూర్మా రావు ధరావత్ బాబు మందడపు వెంకన్న, గుడిసెట్టి వెంకన్న భద్రకాళి తదితరులు పాల్గొన్నారు.

# బదిలీపై వెళ్తూ కంట తడి పెట్టిన డిపిఆర్వో శీలం శ్రీనివాస్





**- తల్లిదండ్రుల, విద్య నేర్పిన గురువులు, జర్నలిస్టుల ప్రోద్భలం తోనే ఈ స్థాయికి ఎదిగా : శీలం శ్రీనివాసరావు**
**- జర్నలిస్టుల సమస్యలపై అధికారిగా కాకుండా సొంతకుటుంభ సభ్యుడిలా మేలిగిన వ్యక్తి శ్రీనివాసరావు: జిల్లా జర్నలిస్టులు**



**భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ ఫిబ్రవరి.24/అక్షరం న్యూస్:** ఉమ్మడి ఖమ్మం, భద్రాద్రి జిల్లాలో పౌర సంబంధాల అధికారిగా సుదీర్ఘకాలం పనిచేసి జర్నలిస్టులకు తనదైన శైలిలో సేవలందించి భూపాల్ పల్లి జిల్లా కు బదిలీపై వెళ్తున్న శీలం శ్రీనివాసరావు కు మున్సిపాలిటీ కార్యాలయంలోని పాత డిఆర్.డి.ఎ. కార్యాలయ సమావేశ మందిరంలో కొత్తగూడెం,పాల్వంచ కు చెందిన జర్నలిస్టులు పెద్ద ఎత్తున సన్మాన కార్యక్రమం నిర్వహించారు .ఈ సందర్భంగా సీనియర్ పాత్రికేయులు మాట్లాడుతూ జిల్లాలో పౌర సంబంధాల అధికారిగా శీలం శ్రీనివాసరావు ఇటు ప్రభుత్వ కార్యక్రమాలను ఎప్పటికప్పుడు జర్నలిస్టుల కు చేర్చి ప్రజలకు అవగాహన కల్పించే వారని ,జర్నలిస్టుల పక్షాన ఎటువంటి సమస్య ఉన్నా అర్ధరాత్రి ఐనా తన వంతు సాయం చేసేవారని ,జర్నలిస్టుల సంక్షేమ పథకాలు అందించడంలో ముందుండే వారన్నారు. ఎంత ఒత్తిడిలో ఉన్నా అనుక్షణం జర్నలిస్టుల ను నవ్వుతూ పలికి అందరిలో మమేకమయ్యే వారని ,ఆయన ఇంకా ఎన్నో ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. ఆత్మీయ సమ్మేళనంలో జర్నలిస్టుల సన్మాన కార్యక్రమంలో బదిలీపై వెళ్తున్న డిపిఆర్వో శీలం శ్రీనివాసరావు కంటతడి పెట్టారు. చిన్న నాటి రోజులను గుర్తుకు తేచ్చుకుని ఒక సందర్భంలో భావోద్వేగానికి గురయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన కు తన తల్లిదండ్రులు ,విద్యా దానం చేసిన గురువుల వల్లే ఇంతస్థాయికి ఎదిగానని ,తన తల్లిదండ్రుల రుణం తీర్చుకోలేనిదని ,జిల్లా కు డిపిఆర్వో గా వచ్చిన నాకు ఇక్కడి జర్నలిస్టుల తోడ్పాటు ,ప్రేమ చాలా వరకు నన్ను పెద్దవాడిని చేశాయని ,ఇక్కడి నుంచి ఇంకో చోటుకి వెళ్లడం బాధగా ఉందన్నారు. అనంతరం శీలం శ్రీనివాస్ ను జర్నలిస్టుల సంఘాల నాయకులు , సీనియర్ పాత్రికేయులు ,కొత్తగూడెం ,పాల్వంచ కు చెందిన జర్నలిస్టులు పెద్ద ఎత్తున పూల మాలలు వేసి శాలువ కప్పి ఘనంగా సన్మానించారు. అనంతరం నూతన ఇంచార్జి పౌర సంబంధాల అధికారిగా బాధ్యతలు స్వీకరించిన మొహమ్మద్ అజ్గర్ హుస్సేన్ ను ఘనంగా సన్మానించారు.



**- ఒక కుటుంభ పెద్దగా మెలిగిన డిపిఆర్వో శీలం శ్రీనివాసరావు**

భూపాల్ పల్లి జిల్లా కు బదిలీపై వెళు_న్న శీలం శ్రీనివాసరావు కు మున్సిపాలిటీ కార్యాలయంలోని పాత డిఆర్.డి.ఎ. కార్యాలయ సమావేశ మందిరంలో కొత్తగూడెం, పాల్వంచ కు చెందిన జర్నలిస్టులు పెద్ద ఎత్తున సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హాజరైన కొత్తగూడెం మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి డిపిఆర్వో శీలం శ్రీనివాసరావును పూల బొకే అందించి శాలువ కప్పి ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ డిపిఆర్వో గా శీలం శ్రీనివాసరావు జిల్లా ప్రజలకు మరియు ప్రభుత్వ అధికారులకు విశేష సేవాలందించారని ,మా ఇద్దరి కుటుంభ నేపథ్యం ఒకే ఊరు నుంచి కాబట్టి జిల్లా అధికారిగా చూసి చాలా సంతోషంగా ఉండేదన్నారు. శీలం శ్రీనివాసరావు ఒక కుటుంభ పెద్దలా మెలిగే వారని కొనియాడారు. డిపిఆర్వో శీలం శ్రీనివాసరావు ఇంకా ఎన్నో ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు.

# పూజలో చేసిన శాసనసభ్యులు మురళి నాయక్ దంపతులు

మహబూబాబాద్, బ్యూరో అక్షరం న్యూస్ ఫిబ్రవరి 24. బొడ్రాయి పునః ప్రతిష్ట తొలి వార్షికోత్సవంలో భాగంగా నిర్వహించిన పూజలో శాసనసభ్యులు వైద్యులు భూక్యా మురళి నాయక్ దంపతులు పాల్గొన్నారు. బొడ్రాయి పునః ప్రతిష్ట తొలి వార్షికోత్సవం పురస్కరించుకొని శనివారం పట్టణంలోని బొడ్రాయి వద్ద నిర్వాహక కమిటీ చైర్మన్, పురపాలక సంఘం చైర్మన్ వైద్యులు పాల్వాయి రామ్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన విఘ్నేశ్వర పూజ, గోపూజ, స్వస్తి వాచనం, స్థల శుద్ధి పూజా కార్యక్రమాల్లో పాల్గొని బొడ్రాయికి జలాభిషేకం చేసిన ఎమ్మెల్యే డా.భూక్య మురళినాయక్ ఉమా దంపతులు, మున్సిపల్ చైర్మెన్ ,కమిటీ చైర్మన్ డా.పాల్వాయి రాంమోహన్ రెడ్డి, డా. సౌజన్య దంపతులు, డిసిసి అధ్యక్షులు జెన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి , కమిటీ సభ్యులు పర్కాల శ్రీనివాస్ రెడ్డి , ఘనపురపు ఆంజయ్య, మాలె నాగేశ్వర్ రావు , ఎడ్ల వేణుమాధవ్ , ఎడ్ల రమేష్ , పిల్లి సుధాకర్ , ఆకుల హరిప్రసాద్, బెల్లంకొండ శ్రీనివాస్, జంగాల సదాశివుడు , పోతురాజు రాజు, అనుమాల వెంకటేశ్వర్లు , కర్పూరపు గోపి, ఆకుల నవీన్ , తునగర్ ఈశ్వర్ , గోన శ్యాం రావు , పూజారులు బొడ్డుపెల్లి ఉపేంద్రం, గంగుల శ్రీనివాస్, పట్టణ ప్రముఖులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# రామాలయంలో శాస్త్రోక్తంగా సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు

**నాగర్ కర్నూల్ ఫిబ్రవరి 24 (అక్షరం న్యూస్):** నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని శ్రీసీతారామ స్వామి దేవాలయంలో మాఘమాసం పౌర్ణమి సందర్భంగా శనివారంనాడు శ్రీ రమా సహిత సత్యనారాయణ స్వామి సామూహిక వ్రతాలు 24మంది దంపతులతో సామూహికంగా భక్తులచే శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ వ్రతాలు చేయడంతో భక్తులకు కోరిన కోరికలు మరియు వారికి దారిద్ర్యం తొలగి,అష్ట ఐశ్వర్యాలు సిరి సంపదలు సిద్ధస్తాయని,విశేషంగా పుణ్య ఫలితం భక్తులకు అందుతుందని రామాలయం ప్రధాన అర్చకులు కందాడై వరదరాజన్ అయ్యంగార్ అన్నారు. ఆలయంలో ప్రతి నెల పౌర్ణమి రోజు వ్రతాలు నిర్వహిస్తున్నారని, భగవంతుని అనుగ్రహం సూక్ష్మ మార్గంలో పొందుటకు,దోష నివారణ జరుగుటకు,తమకు తోచిన విధంగా తమ శక్త్యానుసారం, పూజలు,వ్రతాలు నిర్వహించడంతో భగవంతుని ప్రసన్నం చేసుకొని వారిఆపదలు తొలగి,కోరికలు నెరవేర్చే విధంగా స్వామి అనుగ్రహిస్తాడనీ ఆయన తెలిపారు. ఆలయ ఆవరణలోని శివాలయంలో పరమశివుని భక్తులు దర్శించుకున్నారు. రామాలయ అన్నప్రసాద కమిటీ వారికి సామూహికంగా అన్నప్రసాదాన్ని భక్తులకు అందజేశారు.నిత్య విష్ణుసహస్రనామ పారాయణ కమిటీ సభ్యులు,సాయి భక్తులు స్వామి వారిని కీర్తిస్తూ కీర్తనలు భజనలు చేశారు.భక్తులకు వేద ఆశీర్వచనం,తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. రామాలయ అన్నప్రసాద కమిటీ వారిచే ఏర్పాటు చేసిన సామూహిక భోజనాలలో 450మందిపైగా భక్తులు పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో అన్న ప్రసాద కమిటీ సభ్యులు అర్థం రవీందర్,గొల్ల రాములు,టి.మల్లేష్, యాదగిరి,రమాదేవి, శారద,నంద కిషోర్,సాయి భక్తులు,నిత్య విష్ణు సహస్ర పారాయణం కమిటీ సభ్యులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# జీళ్లచెరువు వెంకటేశ్వర సన్నిధిలో ప్రసాద్ రెడ్డి దంపతుల పూజలు

**-108 జంటల నడుమ వైభవంగా స్వామి వారి కళ్యాణ వేడుక.**

**ఖమ్మం జిల్లా /ఖమ్మం రూరల్ / ఫిబ్రవరి 24/ అక్షరం న్యూస్ :** శ్రీవారి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని కూసుమంచి మండలంలోని జీళ్ల చెరువు వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో శ్రీనివాసుని కళ్యాణ మహోత్సవానికి కాంగ్రెస్ జిల్లా నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి శ్రీ లక్ష్మీ దంపతులు శనివారం హాజరయ్యారు. చెరువు స్వర్ణ ఆధ్వర్యంలో 108 జంటల నడుమ ప్రసాద్ రెడ్డి దంపతులు విశేష పూజలు గావించారు. అనంతరం అన్నదానం నిర్వహించగా సందర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎం పీ పీ జూకూరి గోపాలరావు, బజ్జూరి వెంకటరెడ్డి నాయకులు జొన్నలగడ్డ రవి హాఫీజుద్దీన్ పెంద్ర అంజయ్య సుధాకర్ రెడ్డి లింగా రెడ్డి చాట్ల సత్యనారాయణ భీష్మాచారి దేవస్థానం చైర్మన్ వీరబాబు, నారాయణాచార్యులు పాల్గొన్నారు. సల్లంగా చూడండి..సమ్మక్క. సారక్క.. నేలకొండపల్లి మండలంలోని కోరట్ల గూడెంలో వనదేవతలు సమ్మక్క సారక్కల గద్దెల వద్ద పొంగులేటి ప్రసాద్ రెడ్డి శ్రీ లక్ష్మీ దంపతులు ప్రత్యేక పూజలు చేశారు.



## నీతి నిజాయితిని చాటుకున్న ఆర్టీసి డ్రైవర్

**-అభినందించిన బిఆర్ఎస్ విద్యార్థి విభాగం రాష్ట్ర నాయకులు కంచర్ల రవి గౌడ్**



**రాజన్న సిరిసిల్ల/ సిరిసిల్ల అర్బన్/ ఫిబ్రవరి 24 (అక్షరం న్యూస్):** ఒకరి నొకరు మోసం చేసుకుని అవినీతి అక్రమాలకు పాల్పడుతున్న ఈ రోజుల్లో నీతి నిజాయితీ ఇంకా బ్రతికే ఉన్నదని ఓ ఆర్టీసీ డ్రైవర్ నిరూపించాడు. వివరాల్లోకి వెళితే కామారెడ్డి నుండి కరీంనగర్ ఆర్టీసి బస్సు లో ప్రయాణం చేస్తున్న సిరిసిల్ల కు చెందిన కోడం రాజమణి ప్రయాణికురాలు బ్యాగు మరిచిపోయింది. అందులో డబ్బులు విలువైన బంగారం వస్తువులు కూడా వున్నాయి. విధులు నిర్వహిస్తున్న ఆ ఆర్టిసి బస్సు డ్రైవర్ గొల్లపెల్లి రాజు తన నిజాయితిని చాటుకున్నాడు. ఆ బ్యాగును విలువైన వస్తువులను ఎవరిది అని తెలుసుకొని వాటిని ప్రయాణికురాలు దగ్గరికి తీసుకెళ్లి అప్పజెప్పాడు. ఆర్టిసి డ్రైవర్ గొల్లపల్లి రాజు మానవతా దృక్పథం తో చూపించిన నీతి నిజాయితీ నీ చాటిన డ్రైవర్ ను బిఆర్ఎస్ విద్యార్థి విభాగం రాష్ట్ర నాయకులు కంచర్ల రవి గౌడ్ సిరిసిల్ల పాత బస్టాండ్ లో శాలువాతో సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసి సిబ్బంది తన తోటి డ్రైవర్లు కూడా అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బస్టాండ్ కంట్రోలర్ రాజయ్య, కార్గోలా జిస్టిక్స్ డిఎం ఈ శేఖర్, కండక్టర్ రమేష్, ఆర్టీసీ సిబ్బంది పరమేష్, అజయ్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## రఘునాథపల్లిలో ఆరు ఇళ్లల్లో చోరీ

**- రూ.1.74 లక్షల విలువైన నగలు చోరీ**

**జనగామ జిల్లా/రఘునాథపల్లి,/( అక్షరం న్యూస్) ఫిబ్రవరి 24:** మండల కేంద్రంలోని పలు ఇళ్లల్లో గుర్తు తెలియని వ్యక్తులు దొంగతనానికి పాల్పడి సుమారురూ.174 లక్షల విలువైన బంగారు, వెండి నగలను దోచుకెళ్లారు. ఈ మేరకు బాధితులు శనివారం పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు. చేశారు. మండల కేంద్రానికి చెందిన పర్వత యాదగిరితో పాటు వరదాటి భాస్కర్, అన్నపురెడ్డి శ్రావణ్ కుమార్, సతీష్, రేణుక, యాదమ్మ కుటుంబ సభ్యులతో కలిసి ఈ నెల 21న మేడారం సమ్మక్క-సారలమ్మ జాతరకు వెళ్లారు. జాతరలో ఒంటిపై నగలు ఉంటే దొంగతనాలు జరుగుతాయనే భయంతో బంగారు, వెండి నగలను తమ ఇళ్లలోని బీరువాలలో భద్రంగా దాచు కొని జాతరకు వెళ్లారు. జాతర నుండి శనివారం ఇళ్లకు వచ్చేసరికి ఇంటి తాళాలు పగులగొట్టి ఉన్నాయి. దీంతో అత్రుతతో ఇళ్ల లోపలికి వెళ్లి చూసే సరికి బీరువాల తాళాలను సైతం పగులగొట్టి అందులో ఉన్న బంగారు, వెండి నగలను దోచుకెళ్లా 25 గ్రాముల బంగారు నెక్లెస్, రెండు జతల వెండి పట్టగొలుసులు, ఒక జత వెండి కాళ్ల కడియాలు చోరీకి గురయ్యాయి. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన కడియం



**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ ) ఫిబ్రవరి 24:** మండలంలోని వెల్ది గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు సింగరేణి శ్రీనివాస్ కుమారుడైన రాకేష్ రెడ్డి -మౌనికల వివాహానికి స్టేషన్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి హాజరయ్యారు. జనగామ జిల్లా కేంద్రంలోని సాయిరాం కన్వెన్షన్ హాల్లో జరిగిన పెళ్లి వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో రైతుబంధు సమితి జిల్లా సభ్యులు మారుజోడు రాంబాబు, మాజీ సర్పంచ్ పెండ్లి మల్లారెడ్డి, నాయకులు చెంచు రమేష్, వివిధ గ్రామాల టిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.ద

## బీజేపీ మండల అధ్యక్షుడిగా వేణుకుమార్



**జనగామ జిల్లా/ రఘునాథపల్లి,/( అక్షరం న్యూస్) ఫిబ్రవరి 24:** బీజేపీ మండల అధ్యక్షుడిగా మండలంలోని మండేలగూడెం గ్రామానికి చెందిన మాజీ ఉప సర్పంచ్ పుప్పాల వేణుకుమార్ ను నియమిస్తు బీజేపీ జిల్లా అధ్యక్షుడు ఆరుట్ల దశమంత రెడ్డి శనివారం ఉత్తర్వులు జారీ చేసి ఆ మేరకు నియామక పత్రంను అందజేశారు. ఈ సందర్భంగా వేణుకుమార్ మాట్లాడుతూ తనపై వుంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండ బూత్ స్థాయి నుండి పార్టీని మరింత బలోపేతం చేయడానికి అంకిత భావంతో కృషి చేస్తానని అన్నారు నియామకానికి సహకరించిన వారందరికి కృతజ్ఞతలు తెలిపారు.

## రైతులపై మోడీ ప్రభుత్వ దమనకాండను ఖండించండి

**- కనీస మద్ధతు ధర (ఎం.ఎస్.పి.) కు చట్టబద్ధత కల్పించాలి.**
**- రైతులపై కాల్పులకు నిరసనగా సిపిఎం ఆధ్వర్యంలో మోడీ దిష్టిబొమ్మ దగ్ధం.**



**ఖమ్మం జిల్లా /ఖమ్మం రూరల్ / ఫిబ్రవరి24/ అక్షరం న్యూస్ :** ఢిల్లీలో కనీస మద్ధతు ధరకు చట్ట బద్ధత కల్పించాలని కోరుతూ రైతులు ఆందోళన చేస్తుంటే వారిపై కాల్పులు జరపటం సిగ్గుచేటు అని సిపిఎం రాష్ట్ర కమిటి సభ్యులు యర్రా శ్రీకాంత్ విమర్శించారు. దేశానికి అన్నం పెట్టే అన్నదాతలపైన మోడీ సర్కార్ దమనకాండకు వ్యతిరేకంగా శనివారం ఖమ్మం నగరంలోని నిర్మల్ హృదయ్ సెంటర్లో మోడీ దిష్టిబొమ్మ దగ్ధం చేయటం జరిగింది. అనంతరం సిపిఎం జిల్లా కమిటి సభ్యులు యర్రా శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన సభలో యర్రా శ్రీకాంత్ మాట్లాడుతూ ఢిల్లీలో రైతులు కనీస మద్ధతు ధర పంట మార్పిడి వ్యర్థాల దహనం అంశాలపై కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం చర్చలు జరిపి చట్టం తేవాలని కోరుతూ శాంతియుతంగా ఆందోళనలు చేస్తుంటే కవ్వింపు చర్యలకు పాల్పడి రైతులపైన కాల్పులు జరిపి ఒక యువ రైతును పొట్టన పెట్టుకున్నదని ఇదేనా రామ రాజ్యం అని విమర్శించారు. రైతులపై బుల్లెట్లు, టియర్ గ్యాస్ షెల్స్ ఉపయోగించడం సిగ్గుచేటు అని విమర్శించారు. మోడీ పాలనలో వ్యవసాయ రంగం తీవ్ర వివక్షతను ఎదుర్కొంటుందని కేంద్రం చూపు మాత్రం కార్పొరేట్ సంస్థలవైపు ఉన్నదని అన్నారు. దేశంలో కోట్లాది మంది భారతీయులకు ఆహార భద్రత జీవనోపాధిని కల్పిస్తున్న వ్యవసాయ రంగం చాలాకాలంగా నష్టపోతున్నదని అలాంటి వ్యవసాయ రంగానికి చేయూత అందించవలసిన మోడీ సర్కార్ నిర్లక్ష్యపూరితంగా వ్యవహరించటం రైతులకు శాపంగా మారిందని అన్నారు. ఇదే పరిస్థితి కొనసాగితే దేశంలో వ్యవసాయ సంక్షోభం తప్పదని ఆయన హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వై.విక్రం జిల్లా కమిటి సభ్యులు మెరుగు సత్యనారాయణ విష్ణువర్ధన్ రమ్య ప్రకాష్ టూటౌన్ కార్యదర్శి బోడపట్ల సుదర్శన్ జిల్లా నాయకులు నర్రా రమేష్ పగడాల నాగేశ్వరరావు చింతల రమేష్ సదానందం ప్రతాపనేని వెంకటేశ్వర్లు ప్రవీణ్ గాలి అంజయ్య బీబీ ఉపేందర్ నాయక్ కృష్ణ వీరభద్రం గుమ్మడి బిక్షం తదితరులు పాల్గొన్నారు

## పొంగులేటి ప్రసాద్ రెడ్డి కలిసిన సిపిఐ మండల నాయకులు రాజ గౌడ్



**ఖమ్మం జిల్లా /ఖమ్మం రూరల్ / ఫిబ్రవరి 24/ అక్షరం న్యూస్ :** శ్రీవారి బ్రహ్మోత్సవాలు పురస్కరించుకొని కుసుమంచి మండలం జీళ్ల చెరువు వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో శ్రీనివాసని కళ్యాణ మహోత్సవానికి విచ్చేసిన జిల్లా కాంగ్రెస్ నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి శనివారం సిపిఐ రూరల్ మండల సభ్యులు దొంతగాని రాజ గౌడ్ పుష్పగుచ్చమిచ్చి శాలువతో సత్కరించి మర్యాదపూర్వకంగా ఆహ్వానించారు. అనంతరం ప్రసాద్ రెడ్డి శ్రీలక్ష్మి దంపతులు చెరువు స్వర్ణ ఆధ్వర్యంలో 108 జంటల నడుమ ప్రసాద్ రెడ్డి విశేషాలు పూజలు గావించారు.